ఇంతవరకు తెలుగులోనేకాదు మరేయితర భాషలోను వెలువడలేదు
కళాప్రపూర్ణ వేదుల సూర్యనారాయణశర్మగారి
అంతర్వార్థ భాగవతం రు 30-00
అంతర్వార్థ మహాభారతం రు 50-00
అంతర్వార్థ దేవీభాగవతం-మహాపవిత్ర పురాణం రు 30-00
ముక్తికి సోపాన రు 25-00
పుస్తకాల ధరకు అదనంగా రు.10-00లు కలిపి పంపితే రిజిస్టర్ పోస్టులో పుస్తకాలు పంపగలము
క్వాలిటీ పబ్లిషర్స్
రామమందిరంవీధి, విజయవాడ-2.

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From VIJAYAWADA & HYDERABAD — Regd. H/VJ No. 49

సంపుటం: 78; సంచిక: 4 ఉదయం * * * — విజయవాడ గురువారం 4-4-91 — పుటలు: 8, వెల: రు. 1-30పైసలు

Thought for the day
I have no secret of success but hard work
- Turner
BAPALAL & CO. JEWELLERS
24/1, Cathedral Road Madras 600 086 Phone 473030
Hard work is the secret of our master craftsmen

కల్లోలరాష్ట్రాలలో ఎన్నికలు సాధ్యమే

రాంచి, ఏప్రిల్ 3 : దేశంలోని మిగతా ప్రాంతాలతో పాటు కాశ్మీర్, పంజాబ్, అస్సాంలలో సార్వత్రిక ఎన్నికలు జరుగగలవన్న ఆశాభావాన్ని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ వ్యక్తం చేశారు.

శ్రీ చంద్రశేఖర్ నేడిక్కడ విలేఖర్లుతో మాట్లాడుతూ, కేంద్రంలో జనతాదళ్ [ఎస్] పరిపాలించిన నాలుగు నెలల కాలంలో పై మూడు రాష్ట్రాల్లో పరిస్థితి బాగా మెరుగుపడిందని చెప్పారు.

రాష్ట్రపతి పాలన కింద గల రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహించాలన్న నిర్ణయం విధాన నిర్ణయం కాదని, మామూలు ప్రభుత్వ కార్యక్రమమని శ్రీ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

దేశాన్ని చీలతీయడానికి బి.జె.పి. ప్రయత్నిస్తోందన్న తన ఆరోపణపై విలేఖరులు అడిగిన ప్రశ్నకు ప్రధాని బదులు చెబుతూ మత ప్రాతిపదికపై విక్షణ చూపించే వారు దేశాన్ని చీలతీయడానికి చేసే ప్రయత్నాలకు బాధ్యులయినప్పటికి తాను బి.జె.పి.ని ఎన్నడూ ప్రస్తావించ లేదని అన్నారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ ఇటీవల చేసిన ప్రకటనలపై చెలరేగిన వివాదాన్ని గురించి శ్రీ చంద్రశేఖర్ ప్రస్తావిస్తూ, రాష్ట్రం పేర్పాటును గురించి తాను ఎన్నడూ ప్రకటన చేయలేదని ఒక లేఖలో శ్రీ పట్నాయక్ తనకు వ్రాసి ఇచ్చారని అన్నారు.

జార్ఖండ్ సమస్యపై ప్రశ్నలకు ప్రధాని సమాధానమిస్తూ జార్ఖండ్ వ్యవహారాలపై ఏర్పాటు అయిన కమిటీ నివేదికను కేంద్రం ఆమోదించిందని చెప్పారు. ఇప్పుడు ఆ నివేదికను అమలు జరిపే బాధ్యత బిహార్ ప్రభుత్వానిదని ఆయన అన్నారు.

అయోధ్య, పంజాబ్ సమస్యల పరిష్కారానికి చర్చలు జరుగుతున్నవని పరిస్థితి కొంత మెరుగుపడినా, సామరస్యపూర్వకమైన పరిష్కార సాధనకు కొన్ని రాజకీయ సంబంధమైన ఇబ్బందులు అడ్డువస్తున్నదని ప్రధాని అన్నారు.

జనతాదళ్ [ఎస్] ప్రముఖ నాయకుడైన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ములాయం సింగ్ యాదవ్ రాష్ట్ర శాసన సభను రద్దు చేస్తారా అని అడగగా, అది శ్రీ యాదవ్‌పై ఆధారపడి ఉందని, తాము ఈ విషయంలో జోక్యం చేసుకోబోమని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు.

బోఫోర్స్ సమస్యల గురించిన ప్రశ్నకు సమాధానమిస్తూ దర్యాప్తు జరుగుతుందని ఆయన అన్నారు.

బాంబు ప్రేలి ముగ్గురి మృతి

చండీఘర్, ఏప్రిల్ 3 : అమృతసర్‌లో నేడు శక్తివంతమయిన బాంబు ప్రేలి ముగ్గురు వ్యక్తులు మరణించారు. మరి 12 మంది గాయపడ్డారు. పుత్తినగర్ ప్రాంతంలో ఈ బాంబు ప్రేలుడు సంభవించింది. గాయపడినవారిని ఆసుపత్రిలో చేర్చారు.

ఎన్నికలబరినుంచి పి.వినిష్క్ విరమణ

బొంబాయి, ఏప్రిల్ 3 . మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) కమిటీ [ఎమ్.పి.సి.సి. (ఐ)] వారి పార్లమెంటరీ ఎలక్షన్ కమిటీ (పి ఇ.సి) మంగళవారం సాయంత్రం ఇక్కడ సమావేశమై రెండుగంటలసేపు చర్చోపచర్చలు సాగింది. రాలోతున్న లోక్‌సభ ఎన్నికలలో రాష్ట్రంలోని ప్రస్తుతంవున్న 28 పార్లమెంట్ సభ్యులస్థానాలలో 24 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది.

మాజీ కేంద్ర మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు, శ్రీ వై.ఎన్. మహాజన్, మాజీ ఎం.పి.సి.సి. నాయకులు శ్రీమతి ప్రేమలతాయ్ రావన్-ఈ ముగ్గురు పార్లమెంటు సభ్యులు ఎన్నికలలో పోటీ చేయరాదని నిర్ణయించుకున్నారు. అఖిల భారత కాంగ్రెస్ (ఐ) కమిటీ [ఏ.ఐ.సి.సి (ఐ)] కోశాధికారి మరియు మహారాష్ట్ర సెంట్రల్ పార్టీ పరిశీలకుడు శ్రీ సీతారామ్ కేసరి పై విషయాన్ని మంగళవారం రాత్రి విలేఖరులకు తెలిపారు.

'ప్రకాశం' దేశం అభ్యర్థుల ఖరారు

ఒంగోలుకు డేగా, బాపట్లకు గుత్తా, నర్సరావుపేటకు కాటూరి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 3 : లోక్‌సభకు అభ్యర్థులను ఎంపికచేసే విషయమై మంగళవారం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు నివాస గృహంలో ప్రకాశం జిల్లా దేశం నాయకుల అభిప్రాయాలు పార్టీ అధిష్టాన వర్గం సేకరించింది. నిజానికి అన్ని జిల్లాలతోపాటే ఈ జిల్లా సమావేశం కూడా అన్ని జిల్లాలతోపాటే జరగాల్సి ఉంది. అయితే పోయిన శనివారం ఒంగోలులో పొగాకు రైతుల సమస్యా ఎన్నికలు ఉన్న కారణంగా నాయకులు అందరూ జిల్లాలో ఎన్నికల కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నందున సమావేశం మంగళవారం నాటికి వాయిదా వేశారు. మంగళవారం జరిగిన ఈ సమావేశం, సంప్రదింపులు, అభిప్రాయాల సేకరణ అనంతరం అభ్యర్థులను ఖరారు చేసినట్లు భావిస్తున్నారు.

ఒంగోలు లోక్‌సభ స్థానానికి నెల్లూరు జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ శ్రీ డేగా నరసింహారెడ్డి, బాపట్ల లోక్‌సభ స్థానానికి ప్రకాశం జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ శ్రీ గుత్తా వెంకటసుబ్బయ్య, నర్సరావుపేట స్థానం జనతాదళ్‌కు కేటాయించారని, ప్రకాశం జిల్లాలో మాజీ పార్లమెంట్ సభ్యుడు శ్రీ కాటూరి నారాయణస్వామి పేర్లను ఖరారు చేశారని రూఢిగా తెలిసింది. ఒంగోలు స్థానంలో రద్దయిన లోక్‌సభ సభ్యుడు శ్రీ మేకపాటి రాజమోహన్‌రెడ్డిని ఎదుర్కొనే ధీటైన అభ్యర్థిగా శ్రీ డేగా పేరును ఖరారు చేశారని భావిస్తున్నారు. అంగబలం, అర్థబలంలో మేకపాటిని ఎదుర్కొనడంలో శ్రీ డేగా సమర్థుడుగా అధిష్టానవర్గం భావించినట్లు తెలుస్తోంది. వీరిరువురు కూడా నెల్లూరు జిల్లాకు చెందినవారు కావటం గమనార్హం.

ఒంగోలు లోక్‌సభ నియోజకవర్గంలో ఈ జిల్లాలోని ఒంగోలు, సంతనూతలపాడు, కొండేపి, కనిగిరి, కందుకూరు శాసనసభ స్థానాలతోపాటు నెల్లూరు జిల్లాలోని కావలి, ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గాలు కూడా కలిసి వున్నాయి. ఈ ఏడు నియోజకవర్గాలను పోయిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఈసారి ఏడుగురు శాసనసభ్యులూ ఆరుగురు. శ్రీ రాజమోహన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని గట్టిగా ప్రతిఘటిస్తున్నారు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి వర్గానికి చెందిన రాజమోహన్‌రెడ్డి తమను నిర్లక్ష్యం చేశాడని, కనుక ఆయనకు ఎంతమాత్రం తిరిగి సీటు ఇవ్వకూడదని వీరు పట్టుబడుతున్నారని తెలిసింది. ఈ విషయమై వీరు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీకి లేఖకూడా వ్రాశారు.

తెలుగుదేశం పార్టీ ఈ విషయాలను పరిగణనలోకి తీసుకుని, ఒకవేళ కాంగ్రెస్ రాజమోహన్‌రెడ్డికి సీటు ఇవ్వకుండా మరో అభ్యర్థికి ఇచ్చిన పక్షంలో, దేశం అభ్యర్థిగా, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీ ధామచర్ల ఆంజనేయులుకు ఈ సీటు ఇవ్వాలని నిర్ణయించింది. మొత్తానికి శ్రీ ఆంజనేయులు పేరు ద్వితీయ స్థానంలో మాత్రమే వినిపిస్తోంది. ఇక బాపట్ల స్థానానికి ప్రకాశం జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ శ్రీ గుత్తా వెంకటసుబ్బయ్య అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. బాపట్ల లోక్‌సభ స్థానంలో గుంటూరు జిల్లాకు చెందిన బాపట్ల, పొన్నూరు, కూచినపూడి అసెంబ్లీ నియోజకవర్గాలు, ప్రకాశం జిల్లాకు చెందిన చీరాల, పర్చూరు, మద్దూరు, అద్దంకి అసెంబ్లీ స్థానాలు వున్నాయి. బాపట్ల స్థానానికి మొదట్లో టి. డి. పి. మార్టూరు శాసన సభ్యుడు శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి, మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ చిమటా సాంబు, పర్చూరు ఎమ్మెల్యే శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు పేర్లను పరిశీలించారు. ఇటీవల తిమ్మనముదుం గ్రామంలో హరిజనుల మీద జరిగిన దాడిలో శ్రీ కరణం ప్రమేయం ఉందనే ఆరోపణ రావడం, ఆయనకు వ్యతిరేకంగా హరిజనులు పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరపడం తెలిసిందే. ఈ కారణంగా శ్రీ కరణం అభ్యర్థి అయితే హరిజనుల ఓట్లు చీలిపోతాయనే భయంతో ఆయన పేరును పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ చిమటా సాంబు పేరు ప్రతిపాదనలోకి వచ్చినా, గతంలో ఆయన ప్రాతినిధ్యం వహించిన సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఒక్కసారి కూడా మొహం చూపెట్టలేదని, ప్రజల్లో ఆయనమీద తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆయన అభ్యర్థి అయితే, ఎదురుగాలులు వీయడం తథ్యమని అధిష్టానవర్గం గుర్తించి, ఆయన పేరునుకూడా పక్కన పెట్టినట్లు తెలు

(మిగతా 2వ పేజీలో)

పార్టీ టికెట్లపై పైరవీలు

హైదరాబాద్, ఏప్రిల్ 3 : రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలు వచ్చేనెలలో జరుగుతున్న తరుణంలో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితా ఇంకా ఖరారు కాకపోవడంతో ఎవరెవరికి టికెట్లు వస్తాయనే విషయంలో పార్టీ నాయకులు ఆసక్తిని కనపరుచు తున్నారు. గత రద్దయిన లోక్‌సభతో కాంగ్రెస్ సభ్యులు కొత్తగా పార్టీ టికెట్‌లను ఆశిస్తున్నవారు టికెట్‌ల విషయంలో ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డితో చర్చలు జరపడానికి మంగళవారం సాయంత్రం సోమాజిగూడలోని ముఖ్యమంత్రి నివాసంలో తమ తమ మద్దతుదారులతో పైరవీలు ప్రారంభించారు. తమ పేర్లను రాష్ట్ర పార్టీ ఎన్నికల కమిషన్‌లో చేర్చడానికి చర్యలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిసింది.

ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ తమ జిల్లాలలోని తమ నియోజకవర్గంలో పర్యటనలు జరపవలసిందిగా వారంతా ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిసింది. ఈరోజు సాయంత్రం ముఖ్యమంత్రి కలిసిన వారిలో రద్దయిన లోక్‌సభ సభ్యులు శ్రీయుతులు పి. నర్సారెడ్డి, జె. చొక్కారావు, సిసినాయుడు డా. ఎమ్. ప్రభాకరరెడ్డి తదితరులున్నారు.

ఎన్నికల బదలీలపై కమీషన్ పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3: గడువుకు కొద్దిరోజులకు కొన్ని రాష్ట్రప్రభుత్వాలు చేసిన అధికారుల మూకుమ్మడి బదిలీలపై ఎన్నికలసంఘం ఈరోజు తీర్పు యిస్తుంది.

కొన్ని రాష్ట్రప్రభుత్వాలు మార్చి 25వరకువున్న గడువుకు కొద్దిరోజులకు ముందే చేసిన అధికారుల మూకుమ్మడి బదిలీలపై ఎన్నికలసంఘం బుధవారం తన తీర్పు యిస్తుంది. మూకుమ్మడి బదిలీలపై బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హర్యానా, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, త్రిపుర, గోవాల నుండి ఫిర్యాదులు కమిషన్‌కు అందాయి.

ఇదిలావుండగా, ఎన్నికలు స్వేచ్ఛగా, నిజాయితీగా జరిపేందుకు తీసుకునే చర్యలగురించి చర్చించేందుకు రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికల ప్రధానాధికారులు గురువారం సమావేశ మవుతున్నారు. కాగా ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది.

అయోధ్యలో రామాలయ నిర్మాణానికి డిమాండుచేస్తూ వి.హెచ్.పి. గురువారం బోట్‌క్లబ్ వద్ద జరిపే ర్యాలీలో పాల్గొనేందుకు బి.జె.పి.నాయకులు శ్రీ ఎల్. కె. అద్వాని, డాక్టర్ మురళీమనోహర్ జోషి తదితరులు రాజధానికి విచ్చేస్తున్నారు. కాంగ్రెస్‌పార్టీ ప్రచారంకూడా ఊపందుకుంది. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రాజీవ్ గాంధీ, ఆయన స్వంత నియోజకవర్గం అమేఠీలోను, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. గుజరాత్ జనతాదళ్ అనే ప్రాంతియపార్టీ ఏర్పాటుచేయాలని యోచిస్తున్న శ్రీ చిమన్‌భాయ్ పటేల్‌తో పార్టీ పొత్తుపెట్టుకోవచ్చును.

కేరళలోని ఇండియన్ యూనియన్ ముస్లిమ్‌లీగ్‌తో మళ్ళీ చేతులు కలిపేందుకు కాంగ్రెస్ చర్చలు జరుపుతోంది

ప్రస్తుతం కర్నాటకలో అయిదురోజులపాటు పర్యటిస్తున్న మాజీ ప్రధాని శ్రీ వి. పి. సింగ్ ఉత్తరప్రదేశ్‌లో అయిదురోజుల పర్యటనకుగాను ఈ నెల 6న అక్కడికి వెళుతున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్ పేరు కుంపటి పెట్టుకోవడానికి సిద్ధమవడంతో జనతాదళ్(ఎస్) పరిస్థితి అయోమయంలో పడింది. పార్టీకి వివిధ రాష్ట్రాల్లో మిత్రపక్షాలుకాని, తన స్వంత పార్టీ వ్యవస్థకాని లేవు. దీంతో ఎన్నికలపొత్తు పెట్టుకోవడానికి కాంగ్రెస్ విముఖత చూపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అలాగే జనతాదళ్‌కూడా దేశంలో ఎక్కడాకూడా దళ్(ఎస్)తో పొత్తుపెట్టుకునే అవకాశాలుకూడా లేవని ఖండితంగా చెప్పేసింది. ఇక బి.జె.పి.తో సయోధ్యకుకూడా ఎలాంటి అవకాశాలు కన్పించడంలేదు, గత కొద్దిరోజులుగా ఈ పార్టీని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ బహిరంగంగా విమర్శించడం ఒక కారణమయితే, దళ్ (ఎస్)లో శ్రీ ములాయం సింగ్ యాదవ్ ఉండడం మరొక ప్రధాన అవరోధం.

ఇరాక్‌లో ఘర్షణలు: డిక్యులర్ కలవరం

ఐక్యరాజ్యసమితి, ఏప్రిల్ 3 . ఉత్తర, దక్షిణ ఇరాక్‌లలో తీవ్రపోరాటం, రక్తపాతం సాగుతూ ఉండటం పట్ల సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ జెవియర్ పెరేజ్ డీక్యూలర్ తమ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ఇరాన్, టర్కీలలోకి, సిరియా, ఖర్డ్ శరణార్థులు రావటం కడచిన కొద్ది రోజులుగా బాగా ఎక్కువ కావటం గురించి ఆయన ముఖ్యంగా ఆందోళన వ్యక్తం చేశారు, అని ఆయన తరపు ప్రతినిది ఒకరు చెప్పారు.

అన్ని పార్టీలు గరిష్ఠ స్థాయిలో నిగ్రహం చూపిస్తారని, ఇంకా ఏ మాత్రం ప్రాణనష్టం జరగకుండా ప్రస్తుత విషమ పరిస్థితి శాంతియుతంగా పరిష్కారం అవుతుందనే ఆశాభావం ఆయన వ్యక్తపరిచారు.

దేశం, కాంగ్రెస్ బాహాబాహీ

హైదరాబాద్, ఏప్రిల్ 3 : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తన బలాన్ని తిరిగి సంపాదించుకోవాలన్న కృతనిశ్చయంతో ఉండగా, కేవలం ఎన్నికలలో మాత్రమే పాడావుడి చేసే రాజకీయవాదులు పోటీకి దిగుతారని ఆశించబడుతున్నది.

1989 ఎన్నికల్లో రాష్ట్రంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయాలు సాధించిన కాంగ్రెస్ (ఐ) ఈసారి సుస్థిరత నినాదాన్ని ప్రజల ముందు పెట్టాలని యోచిస్తున్నది. కాగా నేషనల్ ఫ్రంటు చైర్మన్ శ్రీ ఎన్.టి. రామారావు నాయకత్వంలోని తెలుగుదేశం రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలోని అవినీతి, అక్రమాల ఆరోపణపై ఎన్నికల ప్రచారంలో దృష్టి కేంద్రీకరిస్తున్నది.

1989 ఎన్నికల్లో కాంగ్రెస్ వ్యతిరేక శక్తులన్నీ ఐక్యంగా ప్రతిఘటించినప్పుడు 42 లోక్‌సభ స్థానాలకు గాను 39 స్థానాలను కాంగ్రెస్ (ఐ) గెలుచుకున్నది. ఈసారి పామష్టక్షాలు, జనతాదళ్‌లతో తెలుగుదేశం సీట్ల సర్దుబాటుకుదుర్చుకుంటున్నది. ఈ పార్టీల మధ్య సీట్ల సర్దుబాటుపై గురువారం నాడు చర్చలు ప్రారంభం కానున్నాయి.

ఒక సంవత్సరంలోనే ముఖ్యమంత్రిగా డాక్టర్ చెన్నారెడ్డిని తప్పించి జనార్దనరెడ్డిని గద్దె నెక్కించడం, గత ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు హయాంలో ప్రారంభించిన పేదలకు సబ్సిడీ బియ్యం వంటి కొన్ని సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడంలో విఫలమవటం వంటి అంశాలను తెలుగుదేశం పార్టీ ప్రజల ముందుకు చర్చకు పెట్టనున్నది.

రాష్ట్రంలో తమప్రభుత్వహయాంలో మతతత్వ పరిస్థితి అదుపులో ఉండగా కాంగ్రెస్ పాలనలో గత డిసెంబరులో హైదరాబాద్-సికింద్రాబాద్, తదితర ప్రాంతాల్లో అంతకుముందెన్నడూలేని విధంగా మత ఘర్షణలు జరిగిన విషయాన్ని కూడా తె.దే. ప్రముఖంగా చెప్పుకుంటున్నది.

దక్షిణాది రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ అత్యధిక ప్రాతినిధ్యం కలిగి ఉన్న రాష్ట్రం. అంతే కాకుండా మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి రద్దయిన ప్రస్తుత లోక్‌సభలో అత్యంత సీనియర్ సభ్యుడయిన ప్రొఫెసర్ ఎన్.జి. రంగా వంటి ప్రముఖులను ఎన్నుకున్న ఘనత కలిగి ఉన్నది.

మహాత్మాగాంధీకి సన్నిహితుడయిన ప్రొఫెసర్ రంగా తన స్వంత నియోజకవర్గమైన గుంటూరు నుంచి తిరిగి పార్లమెంటుకు పోటీ చేయవచ్చును. అత్యాజ్ఞ కాలంగా ఆయన తన నియోజకవర్గానికి సేవచేస్తున్నారు. రైతు ఉద్యమ నాయకుడయిన ప్రొ. రంగా 1989లో మాజీ మంత్రి తె.దే. అభ్యర్థి అయిన డాక్టర్ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావుపై, కాంగ్రెస్ (ఐ)లో అంతర్గత కుమ్ములాటలున్నప్పటికీ పెద్ద మెజారిటీతో గెలుపొందారు. ప్రొ. రంగా వయస్సు ఇప్పుడు 90 సంవత్సరాలు. కాంగ్రెస్ (ఐ) ప్రకటనల బట్టి చూస్తే ప్రస్తుతం రద్దయిన సభలో రాష్ట్రానికి చెందిన ఆ పార్టీ సభ్యులందరికీ తిరిగి టికెట్లు లభించనున్నాయి

వయస్సు రీత్యా ఎన్నికల్లో పోటీ చేయనని ఇంతవరకు మాజీ కేంద్ర మంత్రి శ్రీ జలగం వెంగళరావు ఒక్కరే ప్రకటించారు. అయితే మనను మార్చుకుని ఎన్నికలో పోటీ చేయవలసిందిగా ఆయన అభిమానులు, మద్దతుదారులు ఆయనపై ఒత్తిడి తెస్తున్నారు. శనివారంనాడు హైదరాబాద్ మీదుగా తమిళ

(మిగతా 2వ పేజీలో)

పొగాకు ఉత్పత్తిదార్లసంఘ అధ్యక్షుడుగా చెంచుశేషయ్య

ఒంగోలు, ఏప్రిల్ 3 (నవవార్త): రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సమస్యా అధ్యక్షుడుగా తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ చెంచు శేషయ్య అత్యధిక మెజారిటీతో ఎన్నికైనారు.

ఈ సమస్యా అధ్యక్ష పదవికి ఆదివారంనాడు రాష్ట్రమందు అనేక ప్రాంతాలో పోలింగ్ జరిగింది. ఈ సమస్యాలో మొత్తం 8,907 ఓట్లు ఉండగా 5,760 ఓట్లు పోలైనవని అందులో 145 ఓట్లు చెల్లలేదని ఎన్నికల అధికారి చెప్పారు.

గతంలో ఈ సమస్యా అధ్యక్షునిగా తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ బిజవాడ శరభయ్య పనిచేశారు.

ఆయన హత్యగావింపబడిన అనంతరం తెలుగుదేశం పార్టీ శ్రీ శేషయ్యను రంగంలో నిలిపింది.

ఇప్పటివరకు అందిన సమాచారాన్ని బట్టి శ్రీ చెంచు శేషయ్య ప్యానల్ నందుగల 17 మంది డైరెక్టర్లు అధిక్యతలో ఉన్నారని తెలిసింది.

శ్రీ శేషయ్యకు 5257 ఓట్లు రాగా అతని సమీప ప్రత్యర్థి శ్రీ జాగర్లమూడి పూర్ణచంద్రరావుకు 476 ఓట్లు వచ్చినవి.

ఇందులో చైర్మన్ పదవికి పోటీ చేసిన శ్రీ పోలవరపు రామయ్య, శ్రీ ఎన్.బి.టి. సుందరరావు, శ్రీ ఎన్. సురేంద్రమోహన్‌లకు ఒక్కొక్క ఓటు మాత్రమే లభించినది.

శ్రీ శేషయ్య ఎన్నికకావడంతో జిల్లాలో తెలుగుదేశం వర్గాలలో మాత నోత్సాహం వెల్లివిరిసింది.

లోక్‌సభతోపాటే బెంగాల్ ఎన్నికలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 : పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి లోక్‌సభతోపాటు మేలో ఎన్నికలు నిర్వహిస్తారు. బుధవారం విలేఖరుల సమావేశంలో ఎన్నికల సంఘం ప్రధానాధికారి శ్రీ టి. ఎన్. శేషన్ ఈ విషయం తెలిపారు.

'సహకార ఎన్నికలకు సంసిద్ధంకండి'

[ఆంధ్రపత్రిక ప్రతినిది]

హైదరాబాద్, ఏప్రిల్ 3 సహకార సంస్థల ఎన్నికలకు సంసిద్ధంగా ఉండవలసిందిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. హనుమంతరావు, జిల్లా మండల స్థాయి కాంగ్రెస్ వర్గాలకు ఇవాళ విజ్ఞప్తి చేశారు

ప్రస్తుత కార్యక్రమం ప్రకారం ఈ నెల 6వ తేదీకి నామినేషన్లు దాఖలు చేయడానికి చివరి రోజుకు కాంగ్రెస్ అభ్యర్థులు అంతరు నామినేషన్లు దాఖలు చేయాలని శ్రీ హనుమంతరావు బుధవారం ఇక్కడ విలేఖరులు ఇష్టాగోష్ఠిలో మాట్లాడుతూ చెప్పాడు.

సహకార సంస్థల ఎన్నికల నిర్వహణపై ఇంకా కోర్టు నిర్ణయం రాలేదని అయినప్పటికి ముందు జాగ్రత్త చర్యగా 6న నామినేషన్‌లు దాఖలు చేయాల్సిందిగా ఆయన కాంగ్రెస్‌వాదులకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘాల సమావేశం ఈనెల 5వ తేదిన కొత్త ఢిల్లీలో జరుగుతోందని శ్రీ హనుమంతరావు ప్రకటించారు.

ఎ ఐ.సి.సి ఆంధ్రవ్యవహారాల ప్రధాన కార్యదర్శి శ్రీమతి మీరా కుమారితో టెలిఫోన్‌లో మాట్లాడారు

అల్లావుద్దీన్ నియామకం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మైనారిటీస్ విభాగం చైర్మన్‌గా శ్రీ సయ్యద్ రహిమత్ అలీ స్థానంలో విజయవాడకు చెందిన శ్రీ షేక్ అల్లావుద్దీన్‌ను నియమించినట్లు శ్రీ హనుమంతరావు ప్రకటించారు.

ముగ్గురు శ్రీలంక సైనికులు వధ

కొలంబో, ఏప్రిల్ 3 . గడచిన 24 గంటల్లో శ్రీలంక ఈశాన్య ప్రాంతాల్లో ప్రభుత్వ దళాలకు, తమిళ ఉగ్రవాదులకు మధ్య జరిగిన సంఘర్షణల్లో ముగ్గురు శ్రీలంక సైనికులు, ముగ్గురు ఎల్.టి.టి.ఇ. ఉగ్రవాదులు మరణించారు.

ఉత్తర మన్నార్‌లోని ననాధనవద్ద జరిగిన సంఘటనలో ఇద్దరు సైనికులు మరణించారు. ఉత్తర వవునియావద్ద ముగ్గురు ఉగ్రవాదులను సైనికులు కాల్చి చంపారు.

ఘారం-వర్జ్యం
గురువారం
శ్రీ ప్రజాపతి నామ సం. చైత్రమాసం బ. పంచమి: సా. 5-54, అనూరాధ: ప. 10-13, వర్జ్యం: సా. 4-30 మొదలు 6-18 వరకు

తమిళం సీటుకు పోటాపోటీ ముగ్గురి పోటీదారుల వంతాలాటే

ఖమ్మం, ఏప్రిల్ 3 (నవవార్త) : ప్రతిష్టాకరమైన ఖమ్మం లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిత్వం పొందేందుకు జిల్లాలోని మూడు కాంగ్రెస్ వర్గాలకు చెందిన నాయకులు యధాశక్తి ఎవరి ప్రయత్నాలు వారు చేసుకొంటున్నారు. ఈ సేవద్యంలో పోటాపోటీ పరిస్థితి ఏర్పడింది. తాను పోటీచేసేది లేదని మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటన చేయడంతో ఆయన వర్గంలోని ప్రముఖులు తొలుత కొద్దిగా నిరాశ చెందినప్పటికీ ప్రస్తుతం తమ అభ్యర్థిగా మాజీ ఎం పి. శ్రీ వెంగళరావు సోదరుడు శ్రీ జలగం కొండలరావును పోటీ చేయించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మంత్రి జలగం ప్రసాదరావు, ఆయన అనుయాయులు ఇప్పటికే పి సి సి. అధ్యక్షుడు, ముఖ్యమంత్రివద్దే తమ తమ ప్రతిపాదనలు సమర్పించారు. రాజకీయ వ్యూహరచనలో నిష్ణాతుడైన శ్రీ కొండలరావు రెండుసార్లు ఖమ్మం సీటుకు గెలుపొందారు. అయితే ఆయన గత దశాబ్దకాలంగా ప్రజలతో సంబంధాలు పెద్దగా లేవు.

లక్ష్మీకాంతమ్మ రంగప్రవేశం

కాగా శ్రీ కొండలరావుకు పోటీగా మరో బలమైన ప్రత్యర్థిగా మరో మాజీ ఎం.పి. శ్రీమతి తేళ్ళ లక్ష్మీకాంతమ్మ రంగప్రవేశం చేయగా, ఎ.ఐ.సి.సి. రాజకీయ రథసారథి, మాజీ కేంద్ర మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అండ ఆమెకున్నట్లు చెబుతున్నారు. శ్రీమతి లక్ష్మీకాంతమ్మ గతంలో మూడుసార్లు ఎం.పి గా ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. శ్రీ జలగం రాజకీయ చిరకాల ప్రత్యర్థి శ్రీ శీలం సిద్దారెడ్డి కూడా అభ్యర్థిత్వానికి దాఖలు చేసుకొన్నారు. అయితే శ్రీమతి లక్ష్మీకాంతమ్మకు సీటు ఖరారైతే ఆయనకు అభ్యంతరం కాకపోవచ్చునని వారి వర్గీయులు కొందరు తెలిపారు. తాను కమ్యూనిస్టుల కంచుకోటలోని ఓటర్ల బలగాలను చీల్చి చెండాడగలనని శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ధీంటాపధంగా చెబుతున్నారు.

అఖిల భారత యువజన కాంగ్రెస్ (ఐ) సంయుక్త కార్యదర్శి శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి ఖమ్మం అభ్యర్థిత్వంపై పేరుగా తనకు శ్రీ రాజీవ్‌గాంధీ ఆశీస్సులున్నట్లు చెబుతున్నారు. వివాదాల కతీతుడై, స్థానిక అభ్యర్థిగా ప్రజలతో సత్సంబంధాలున్నందున ఆయనకు సీటు ఇవ్వాలని తృతీయవర్గం వారు వాదిస్తున్నారు.

ఇంకా కాంగ్రెస్ అభ్యర్థిత్వంకోసం రంగంలో ఉన్నవారిలో మాజీ శాసన సభ్యులు శ్రీ బొగ్గవరపు సీతారామయ్య,

గుర్తు కోసం దళ్(ఎస్) పిటిషన్‌పై తీర్పువాయిదా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 : తమదే అసలైన జనతాదళ్ అని పేర్కొంటూ, చక్రం గుర్తు కావాలని జనతాదళ్(ఎస్) పెట్టుకున్న పిటిషన్‌పై తమ తీర్పును బుధవారం ఎన్నికల సంఘం వాయిదా వేసింది.

మూడు గంటల పాటు సాగిన జనతాదళ్ (ఎస్) న్యాయవాది శ్రీ కె.పి. గోయల్, జనతాదళ్ న్యాయవాది శ్రీ శాంతిభూషణ్‌ల వాదప్రతివాదనల అనంతరం ఎన్నికల ప్రధానాధికారి శ్రీ టి.ఎన్. శేషన్ తమ తీర్పును వాయిదా వేశారు. దళ్ తరపున శ్రీ శాంతిభూషణ్ వాదిస్తూ, అదే చెప్పకున్నట్లు దళ్ (ఎస్) తన మాతృపార్టీ నుండి వేరుపడినందున చక్రం గుర్తు అడగరాదని అన్నారు. చివరిక అనంతరం దళ్(ఎస్) చేసిన తీర్మానాన్ని ప్రస్తావిస్తూ, "ఈ వర్గం జనతాదళ్ నుండి చీలిపోయింద"ని స్పష్టంగా పేర్కొందని ఆయన వాదించారు. దళ్ (ఎస్) కొత్త రాజకీయ పార్టీగా అది ఇప్పటికే నమోదు చేసుకుంది కనుక, ఎన్నికల గుర్తుల ఆర్డర్‌లోని పేరా 15 ప్రకారం అది చక్రాన్ని తనకు కేటాయించమని కోరజాలదని శ్రీ శాంతిభూషణ్ పేర్కొన్నారు. విడి పార్టీ ఇంకా తానే నిజమైన మాతృపార్టీ అయిన జనతాదళ్ గా గుర్తింపు కోరుతుంటే అనుమతించడానికి వీలులేని విషయమని ఆయన చెప్పారు. జనతాదళ్(ఎస్) అసలైన జనతాదళ్ అయి వున్నట్లయితే, దానిని కొత్త రాజకీయ పార్టీగా ఎన్నికల సంఘం నమోదు చేసి ఉండరాదని శ్రీ శాంతిభూషణ్ తమ వాదనలో పేర్కొన్నారు. దీనిని కొత్త పార్టీ నమోదు చేసి, ఇప్పుడు అది నిజమైన దళ్‌గా ఏర్పడితే కారణం చూపి, రిజిష్టర్ నుండి తొలగించకూడదని ఆయన అన్నారు.

బాహాబాహీ

(1వ పేజీ తరువాయి)

నాడు పెడుతు శ్రీ రాజీవ్‌గాంధీ కూడా తాను శ్రీ వెంగళరావుతో మాట్లాడనున్నట్లు చెప్పారు. కార్మికులు ఆధిపత్యంగా గల శమ్మం నియోజకవర్గంలో శ్రీ వెంగళరావు కాంగ్రెస్ పార్టికి గట్టి అభ్యర్థి అని ఆయన మద్దతుదారులు అభిప్రాయపడుతున్నారు. గత ఎన్నికలో సి.పి.ఐ. (ఎం) ప్రత్యర్థిపై శ్రీ వెంగళరావు 50 వేల ఓట్ల పైగా మెజారిటీతో గెలుపొందారు.

1989 లోక్‌సభ ఎన్నికల్లో ఇద్దరు సిపీతారలు. కృష్ణ, జమున కూడా కాంగ్రెస్ (ఐ) అభ్యర్థులుగా విజయం సాధించారు. వీరిరువురూ తె.దే. నేత, ఫ్రంటు వైర్మన్ శ్రీ ఎన్.టి. రామారావును ఘాటుగా విమర్శించినవారే. వీరిద్దరినీ కూడా మరోసారి పోటీకి నిలబడవలసిందిగా కోరినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రంలోని మెదక్ పార్లమెంటరీ స్థానం నుంచి కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ పోటీ చేయాలని యోచిస్తున్నట్లు ఊహాగానాలు వినపడుతున్నాయి. గతంలో ఆయన తల్లి, దివంగత ప్రధాని అయిన శ్రీమతి ఇందిరా గాంధీ మెదక్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఈ స్థానం నుంచి పోటీ చేయాల్సిందిగా రాష్ట్రానికి చెందిన కొందరు నాయకులు శ్రీ రాజీవ్‌కు విజ్ఞప్తి చేసినట్లు వార్తలు తెలుపుతున్నాయి.

నేషనల్ ఫ్రంటు వైర్మన్ శ్రీ ఎన్.టి. రామారావును కూడా లోక్‌సభకు పోటీ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలుస్తున్నది.

మరో ప్రముఖ నాయకుడు ఎం.ఐ.ఎం అధ్యక్షుడు శ్రీ సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ హైదరాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు.

తుఫాన్ వస్తే ఏంచేయాలి?

కాకినాడ, ఏప్రిల్ 3: తుఫాను సమయంలో రక్షణ చర్యలు గైకొనేందుకు నియమించబడే సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాలపట్ల పూర్తి అవగాహన కల్గి వుండాలని, ఆయా గ్రామాల ప్రజల వివరాలు వీధిలా వద్దలో వున్న గృహాలు, కట్టడాల వివరాలు తరచూ ముంపుకు గురయ్యే ప్రాంతాల సమగ్ర వివరాలు పంపిస్తం చేసుకుంటే అవసరం వెంటనే సమర్థవంతంగా సత్వర చర్యలు గైకొనగలరని, అందువల్ల ప్రాణానికీ ఆస్తికి సంభవించే నష్టాన్ని కొంతవరకు తగ్గించగలుగుతారనీ తూర్పు గోదావరి. జిల్లా కలెక్టరు శ్రీ రఘదీప్ సుధాన్ అన్నారు. ఆయన కాకినాడలో జిల్లాలోని మండల రెవెన్యూ అధికార్లు, ఇతర జిల్లా అధికారుల వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థుల అధికార అనధికార ప్రముఖుల సమావేశంలో మాట్లాడారు. సముద్రతీరం వెంబడివుండే గ్రామాలు మాత్రమే తుఫాను తాకిడికి గురవుతాయని అనుకోరాదని, గత అనుభవాన్ని బట్టి చూస్తే సముద్రానికి దూరంగా వున్న ప్రాంతాలుకూడా తుఫాను తాకిడికి గురయ్యే ప్రమాదం వుందని తెలుస్తోందన్నారు. తుఫాను సమయంలో టెలిఫోన్లు, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే ప్రమాదం వున్నందున అందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలనీ తగినన్ని వైర్‌లెస్ సెట్లు జనరేటర్లు ముందుగానే సిద్ధపరచుకోవాలని కలెక్టరు సూచించారు.

ఎల్లవు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైతే పోలీసు సహాయం కూడా తీసుకోవాలని ఆయన అన్నారు. నిత్యావసర వస్తువులు, మందులు, అంటు రోగాలు ప్రబలకుండా జాగ్రత్త పడేందుకు అవసరమైన బ్లీచింగ్ పౌడరు, వగైరా తగినన్ని నిలవలను సమకూర్చుకోవాలని కలెక్టరు అన్నారు. గాలి వేగానికి కూలటి వేళ్ళతో రోడ్లపై పడే చెట్లను, విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించేందుకు అవసరమైన సామగ్రిని, రంపాలను, జనాన్ని ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. తగినన్ని వాహనాలను సిద్ధం చేసుకోవేందుకు ముందుగానే రోడ్డు రవాణా సంస్థ అధికారులతో ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఇందుకు కావలసిన వాహనాలను సమకూర్చేందుకు, రవాణా శాఖకు చెందిన మోటారు వెహికిల్ ఇనస్పెక్టర్లను, ఒక్కొక్కరిని, ఒక్కొక్క రెవెన్యూ డివిజన్‌లో వుంచాలన్నారు. తగినన్ని రోడ్డు రవాణాశాఖ బస్సులను కూడా సిద్ధపరచుకోవాలని కలెక్టరు అన్నారు.

ఇంతకుముందు తాలూకా కేంద్రాలలో సిబ్బంది అంతా ముందటి వార్నింగు రాగానే సమకూడాలనీ, కలెక్టరు అన్నారు. కాకినాడ మండలంలో ఎక్కువ గ్రామాలు మామూలు రోజులలోనే చేరుకోవడం దుస్సాధ్యమని, తుఫాను సమయంలో ఆయా ప్రాంతాల ప్రజలకు రక్షణ సహాయ చర్యలు కల్పించేందుకు నియమించబడ్డ సిబ్బంది, ప్రత్యేక మెలకువలతో వ్యవహరించాలన్నారు. తుఫాను వచ్చిన అనంతరం సహాయ చర్యలు అంటురోగాలు ప్రబలకుండా వుండేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ప్రధానాంశమన్నారు. అవసరమైతే పారికాప్టరు సహాయాన్నికూడా వుపయోగించవలసి వస్తుందనీ, ఎక్కడ ఆహార పొట్లాలు తయారు చేయించాలి ఏయే గ్రామాలకు ఎన్ని చేరవేయించాలి అనే అవగాహనకల్గి వుండాలని, హెలికాప్టర్ల పైలెట్లకు అవసరమయ్యే సర్వే ఆఫ్ ఇండియావారి మేపులు సిద్ధం చేసుకోవాలనీ అన్నారు.

తుఫాను వచ్చేందుకు ముంగుగా రేడియో, టి. వి.లో వచ్చే హెచ్చరికలు, సూచనలను తప్పనిసరిగా ఆయా ప్రాంతాల ప్రజలు పాటించాలని కలెక్టరు అన్నారు. జిల్లాలోని తుఫాను షెల్టర్లు అన్నింటికి అవసరమైన మరమ్మత్తులు చేయించి సిద్ధంగా వుంచాలని కలెక్టరు సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు.

సమావేశంలో పాల్గొన్న జిల్లా జాయింటు కలెక్టరు శ్రీ సీ. ఉమామహేశ్వరరావు, విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గినప్పుడు సమీపంలోని సినిమా హాళ్లు, రైసు మిల్లులలో వున్న జనరేటర్లను వాడుకోవచ్చునని అందుకు అవసరమైన వుత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు.

ప్రాజెక్టు డైరెక్టరు డి. ఆర్. డి. ఏ, శ్రీ జి. ఎన్. రావు మాట్లాడుతూ బస్సులు వాహనాలు నడిపేందుకు తగినంతమంది అదనపు డ్రయివర్లను సిద్ధపరచుకోవాలనీ అందుకు రోడ్డు రవాణా సంస్థ అవసరమైన చర్యలు గైకొనాలనీ అన్నారు.

విశాఖపట్నం తుఫాను హెచ్చరిక కేంద్రం తరపున శ్రీ విశ్వేశ్వరరావు సమావేశ ప్రారంభంలో మాట్లాడుతూ జిల్లాలో ఆరు డివాస్టేషన్ వార్నింగ్ సిస్టమ్ స్టేషన్లు పనిచేస్తున్నాయనీ ఎప్పుడు ఎట్టి సమయాల్లో తుఫాను హెచ్చరికలు, ఏవిధంగా తెలియచేస్తారో ఆ సూచనల మేరకు గైకొనవలసిన ముందు జాగ్రత్త చర్యల గురించి సమగ్రంగా తెలియచేశారు.

సమాచార శాఖ ప్రచురించిన "తుఫాను వస్తే ఏం చేయాలి" అనే కరపత్రాలు హాజరైన వారందరికీ పంచారు.

జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ ఎ. సత్యనారాయణరావు కాకినాడ, అమలాపురం, పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికార్లు మున్సిపల్ కమీషనర్లు, ఆర్. అండ్ బి. ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ పంచాయతీరాజ్, విద్య, వ్యవసాయం, హౌసింగ్, మత్స్యశాఖ ఇతర శాఖల అధికార్లు పాల్గొన్నారు.

తూ. గో. జిల్లా కలెక్టర్ సూచనలు

ముఖ్యమంత్రి తూ.గో.జిల్లా పర్యటన

రాజమండ్రి, ఏప్రిల్ 3: (నవ వార్త). ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నేదురుమిల్లి జనార్దనరెడ్డి మూడవ తేదీన తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించనున్నట్లు సోమవారంనాడు అధికారికంగా వెల్లడించారు.

మూడవ తేదీ ఉదయం ఏడు గంటలకు హైదరాబాద్‌నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి ఎనిమిది నలభై నిమిషాలకు రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీలో దిగుతారు.

అక్కడినుండి 8-55 నిమిషాలకు ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్స్‌కు చేరుకుని అనంతరం 9-30 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో జరిగే సభలో బలహీన వర్గాలవారికి పట్టాలు పంపిణీ చేస్తారు. 9-45 నిమిషాలకు సుబ్రహ్మణ్య మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగిస్తారు. పద కొండు గంటలకు బొమ్మూలూరులోని జి.ఎం.ఆర్. పాలిటెక్నిక్ కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తారు.

తరువాత కోనసీమలోని మొండేపులంక మీదుగా గన్నవరం ఆక్వాడక్టు రక్షణ కార్యక్రమాల్ని లాంఛనప్రాయంగా ప్రారంభిస్తారు.

మధ్యాహ్నం ఒంటిగంటన్నరకు కాకినాడలోని గోదావరి ఎరువుల కర్మాగారంలోని పరిపాలనా భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు. 3గంటలకు జిల్లా ప్రజాపరిషత్ సమావేశంలో పాల్గొని సాయంత్రం నాల్గు గంటలకు కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన పౌర సరఫరాల భవనాని ప్రారంభిస్తారు

అయిదు గంటలకు సూర్య కళామందిర్‌లో జరిగే డి.సి.సి మీటింగ్‌లో పాల్గొని ఆరున్నరకు పెద్దాపురంలో సహదయ స్కూల్ భవనాన్ని ప్రారంభిస్తారు. రాత్రికి కాకినాడలో బసచేసి నాల్గవ తేదీ ఉదయం హెలికాప్టర్‌లో హైదరాబాద్ వెళతారు.

స్వీడన్ దేశీయుల విడుదలకోసంయత్నాలు

శ్రీనగర్ ఏప్రిల్ 3: ఆదివారం నాడు ఉగ్రవాదులచే అపహరణకు గురైన ఇద్దరు స్వీడిష్ జాతీయుల విడుదలకు తీవ్రంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ ఇద్దరినీ ఉగ్రవాదులు విడుదల చేసినట్లు ఒక విదేశీ పత్రికలో వచ్చిన వార్తల గురించి రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ శ్రీ జె.ఎన్. నక్సేనా ఈ విషయమై తనకు ఎటువంటి సమాచారం అందలేదని చెప్పారు.



ఉదయం:

7-00: ఉదయం ప్రసారాలు
9-00: టెలిస్కూల్

మధ్యాహ్నం:

1-00. యు జి.సి. కార్యక్రమాలు
2-00: హిందీవార్తలు
3-00: ఇంగ్లీషు వార్తలు
4-00: యు.జి.సి. కార్యక్రమాలు

సాయంత్రం:

5-30: నృత్యకార్యక్రమం
6-00: యువజనుల కార్యక్రమం
6-30: కుటుంబ సంక్షేమ కార్యక్రమం
7-00: ప్రాయోజిత కార్యక్రమం
7-30: తెలుగులో వార్తలు
7-45: సాక్షి
8-05: అంజామన్
8-40: సమాచార్
9-00: ఫ్లాప్ షో సీరియల్
9-30: ఇంగ్లీషులో వార్తలు
9-50: ఇన్‌కార్ సీరియల్
10-20: మెహిల్
11-50: రచనా సన్సార్

ప్రియురాలి డబ్బుకోసం హత్య

గణపవరం, ఏప్రిల్ 2 (నవవార్త) రాజుపాలెం మండలం బలిజేపల్లి గ్రామంలో ప్రియురాలి ఇంట్లో నిద్రిస్తున్న దూళ్ళ నాగేశ్వరరావు (30)పై ఇగిరెడ్డి నాగిరెడ్డి మరో 9 మందితో కలసి మారణాయుధాలతో దాడిచేసి హత్య చేశారని సత్తెనవల్లి సీ. ఐ. శ్రీ కె. భూపాల్ సింగ్ తెలిపారు. నిందితులు పారిపోతూ రెండు నాటుబాంబులు వేయగా ఓ బాలిక గాయపడిందని ఆయన చెప్పారు.

పోలీసుల కథనం ప్రకారం నాగేశ్వరరావుకు అదే గ్రామానికి చెందిన మహిళకు అక్రమ సంబంధం వుందని, ఆమె చెల్లెలుతో నాగిరెడ్డికికూడా అక్రమ సంబంధం పెట్టుకున్నాడని పోలీసులు తెలిపారు. ఇటీవల వీరి పొలం అమ్మగా వచ్చిన డబ్బులో ఎక్కువ వాటాకోసం నాగేశ్వరరావు తన ప్రియురాలిని ఒత్తిడి చేశాడని, ఇది సహించలేని నాగిరెడ్డి కక్ష కట్టాడని, ప్రియురాలి ఇంట్లో నిద్రిస్తున్న నాగేశ్వరరావుపై నాగిరెడ్డి మరో 9 మందితో కలసి కత్తులు గొడ్డళ్లతో దాడిచేసి హతమార్చారని తెలిపారు.

ఈ దాడిలో జోజమ్మ 11 అనే బాలిక కూడా గాయపడిందని, నిందితులు పారిపోతూ రెండు నాటుబాంబులు వేసారని పోలీసులు తెలిపారు.

హత్యాస్థలాన్ని సత్తెనవల్లి ఎ. యస్. పి. శ్రీ ఆర్. పి. రాకూర్, సి. ఐ. శ్రీ భూపాల్‌సింగ్, రాజుపాలెం యస్. ఐ. శ్రీ జి. ఆంజనేయులు సందర్శించారు. నిందితులు పరారీలో ఉన్నారు.

విద్యాబోధనలోజనాభా విద్య అంతర్భాగం

కాకినాడ, ఏప్రిల్ 2 : నేటి విద్యాబోధనలో జనాభా విద్యకూడా అంతర్భాగమేనని జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి చెందిన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు శ్రీ కె. ధర్మలింగశాస్త్రి అన్నారు. జనాభా విద్య గురించి ఉపాధ్యాయులకు స్థానిక మున్సిపల్ గరల్స్ హైస్కూలులో సోమ, మంగళవారాల్లో శిక్షణ శిబిరం జరిగింది. మంగళవారం సాయంత్రం ముగింపు సమావేశంలో ధర్మలింగశాస్త్రి ముఖ్య అతిథిగా పాల్గొంటూ విద్యార్థులకు జనాభా సమస్య గురించి చిన్న తనం నుంచి బోధించటంవల్ల పెద్దయ్యాక వారిలో తప్పక ప్రభావం చూపుతుందన్నారు. (వి)

ప్రధాని సభలో గలాభా

రాంచి, ఏప్రిల్ 3: ఇక్కడికి 15కి.మీ దూరంలోని పాతియాలో ప్రధాని బహిరంగసభలో గలాభా కారణంగా అంతరాయం ఏర్పడింది. హెలి ఎలక్ట్రికల్ కార్పొరేషన్ (హె.ఇ.సి)కి చెందిన అప్రెంటీస్ వర్కర్స్ యూనియన్ సభ్యులు శ్రీ చంద్రశేఖర్ ప్రసంగించడానికి వేదికపైకి రాగానే గందరగోళం చేసారని అధికార వర్గాలు తెలిపాయి.

అల్లరిమూకను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీ ఛార్జీ జరిపారని, 65 మంది గాయపడ్డారని ఆ వర్గాలు తెలిపాయి. సమావేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి అది కావాలని చేసిన ప్రయత్నమా కాదా తెలుసుకొనవలసిందిగా ప్రధాని పోలీసు అధికారులను కోరారు. సంస్థలో భద్రత ఉపాధి కల్పించవలసిందిగా అప్రెంటీస్ కార్మికులు డిమాండు చేస్తున్నారు.

రాష్ట్రంలోరెసిడెన్షియల్ కళాశాలల ఏర్పాటు

అమరావతి, ఏప్రిల్ 3 (నవ వార్త): రాష్ట్రమంతటా రెసిడెన్షియల్ కళాశాలలు విస్తృతంగా నెలకొల్పాలనే యోచన వుందని, విద్యాప్రమాణాలు ఉన్నత విలువలతో ఫలిస్తున్న ఈ రకమైన కళాశాలల తీరుతెన్నులను పరిశీలించి ఈ నిర్ణయం తీసికొంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి అన్నారు.

సత్తెనపల్లి నమీపంలోని రామకృష్ణపురంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలను ఆయన ప్రారంభించారు. అరకొర వసతులతో ఉపాధ్యాయులు పూర్తిగా లేకుండా కుక్కొగ్గుగుల్లా పాఠశాలలను నెలకొల్పినా ప్రయోజనం శూన్యమని శ్రీ జనార్దనరెడ్డి అన్నారు.

ఈ గురుకుల పాఠశాలల ఏర్పాటు గురించి సమగ్రమైన యోచన ప్రభుత్వం చేస్తున్నదని, విద్యార్థులలో దాగిన ప్రతిభను వెలుగులోకి తేవడమే గాక పెట్టిన ఖర్చుకు తగిన ఫలితం గురుకుల పాఠశాలలో కనిపిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు

సత్తెనపల్లి మంచినీటి పథకం గురించి మునిసిపల్ వైర్మన్ వెలుగూరి విజయ్‌కుమార్ ప్రస్తావించగా జిల్లా కలెక్టర్ నాగార్జునను వేదికమీదికి పిల్చి ఈ పథకాన్ని త్వరగా పూర్తయ్యేలా మాడవలసిందని ఆ బాధ్యత సత్తెనపల్లి శాసనసభ్యుడు దొడ్డా బాలకోటిరెడ్డిగారికి అప్పగిస్తున్నానని ముఖ్యమంత్రి సభాముఖంగా అన్నారు మునిసిపల్ వైర్మన్ ముఖ్యమంత్రికి నూతన వస్త్రాలు బహూకరించగా, మాజీ సర్పంచ్ మాడా పుల్లారావు సన్మానపత్రాన్ని అందజేశారు.

తంత్రవహి సుబ్బారావుకు భార్యా వియోగం

రామచంద్రపురం, ఏప్రిల్ 3: (నవ వార్త) : ప్రముఖ న్యాయవాది శ్రీ తంత్రవహి సుబ్బారావు భార్య సుబ్బలక్ష్మి (48) ఆదివారం మధ్యాహ్నం మద్రాస్ శ్రీ విజయ ఆసుపత్రిలో కన్నుమూసారు. ఈమె కొన్ని రోజులుగా అస్వస్థులుగా వున్నారు. ఈమెకు భర్త, తల్లి, ఇద్దరు కుమార్తెలు, ఒక సోదరి కలరు ఈమె మృతిపట్ల పట్టణ ప్రముఖులు, లా బార్ అసోసియేషన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.

పోలిశెట్టి విడుదల

రామచంద్రపురం, ఏప్రిల్ 3. (నవ వార్త) స్థానిక దినపత్రిక ఎడిటర్‌పై జరిగిన దాడి కేసులో ప్రధాన ముద్దాయి శ్రీ పోలిశెట్టి సత్యనారాయణను రాజమండ్రి సెషన్స్ జడ్జి ఇచ్చిన బెయిల్ మేరకు స్థానిక మెజిస్ట్రేట్ పూచీ కత్తులు తీసుకొని విడుదల ఉత్తర్వులు జారీ చేసారు.

అస్సాంఎన్నికలు అనిశ్చితం

గౌహతి, ఏప్రిల్ 3: అస్సాంలో ఎన్నికలు జరిపే విషయంపై తుది నిర్ణయం ఇంకా తీసుకోలేదని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు.

కేంద్రంతో చర్చలకు 'ఉల్ఫా' నుండి ప్రతిస్పందనరాలేదని ఆయన మంగళవారం నాడిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ తెలిపారు.

అస్సాంలో పరిస్థితిపై ఎన్నికలు జరిపేదీ, లేనిదీ ఆధారపడి వుందన్నారు.

శాంతిభద్రతల విషయంలో ఎంతో సాధించామనీ, రాజకీయ నాయకుల భద్రతకు ముప్పులేదని గ్యారంటీ లభిస్తేనే ఎన్నికల నిర్వహణపై తుది నిర్ణయం తీసుకుంటామని శ్రీ చంద్రశేఖర్ అన్నారు చర్చలకు తాము సిద్ధమేనని 'ఉల్ఫా' బహిరంగంగా ప్రకటిస్తే తప్ప చర్చలకు అవకాశంలేదని ఆయన అన్నారు శాంతిభద్రతల సమస్యపై కేంద్ర ప్రభుత్వం ఇక్కడి అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతోందన్నారు. పరిస్థితి అనుకూలంగా వుంటే వెంటనే ఎన్నికలు జరుపుతామన్నారు.

చంద్రశేఖర్

'ఉల్ఫా'తో చర్చలు జరగకపోయినా ఎన్నికలు జరపటం సాధ్యమేనన్నారు. సైన్యంగానీ, మరోకరుగానీ అత్యాచారాలు జరపడాన్ని ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని, సాధారణ పరిస్థితులు నెలకొనగానే భద్రతా దళాలను ఉపసంహరిస్తామని ఆయన చెప్పారు. తనను కలిసిన రాజకీయ పార్టీల ప్రతినిధులు అస్సాంలో ఎన్నికలకు సముఖంగా వున్నారనీ, అయితే తమకు భద్రత కావాలని వారు కోరారనీ, భద్రతకు హామీ వుంటే ఎన్నికలు జరపవచ్చునని శ్రీ చంద్రశేఖర్ తెలిపారు.

'ఆసు' వంటి సంస్థలు హింసను ఖండించడం ముదావహమని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ (ఐ)తో పొత్తు కోసం జనతాదళ్ (ఎస్) ప్రయత్నిస్తోందా అని ప్రశ్నించగా, ఇతరులు ఆడించినట్లు తాము ఆడే వ్యక్తిని కాదన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం బలప్రయోగానికి దిగితే ప్రజలు ప్రభుత్వానికి దూరమవుతారని ప్రధాని పేర్కొన్నారు.

కొన్ని కఠిన నిర్ణయాలు చేయక తప్పదు. అయితే ప్రజలు ప్రభుత్వానికి దూరం కాని గీతలో బలప్రయోగం తగదని కాంగ్రెస్ (ఐ) నాయకులు విమర్శిస్తున్నారు.

జార్ఖండ్ ఆర్డినెన్స్‌కు బ్రేక్

పాట్నా, ఏప్రిల్ 3 : రాష్ట్రంలో గిరిజన ప్రాంతాలలో జార్ఖండ్ ప్రాంతీయ అభివృద్ధి మండలి ఏర్పాటు చేసే ఆర్డినెన్స్‌పై సంతకం చేయడానికి బిహార్ గవర్నర్ శ్రీ ఎం. షఫి క్వీరేషి వ్యతిరేకించినట్లు తెలుస్తున్నది.

రానున్న లోక్‌సభ ఎన్నికలకు ముందు విధాన నిర్ణయాలు తీసుకోడాన్ని ఎన్నికల కమిషన్ నిషేధించినందు వల్ల ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్‌కు నివేదించాలని శ్రీ క్వీరేషి నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఇదే రకమైన ఆర్డినెన్స్ జారీచేయాలని ఆదేశిస్తున్న కేంద్రప్రభుత్వం కంటే ముందుగు చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్రంలోని జనతాదళ్ ప్రభుత్వం ఈ ఆర్డినెన్స్ జారీ చేయాలని భావించినట్లు కనిపిస్తున్నది.

ఈ చర్య వల్ల జనతాదళ్‌కు దాని మిత్ర పక్షమైన జార్ఖండ్ ముక్తి మోర్చాకు ఎన్నికల సమయంలో గిరిజన ప్రాంతాల్లో లాభించగలదని అధికార పార్టీ వర్గాల వారు భావిస్తున్నారు.

ఈ జార్ఖండ్ కౌన్సిల్‌కు సభ్యులను నామినేట్ చేయటానికి ఈ చర్య అవకాశం కల్పిస్తుందని కనక ఈ చర్య తగదని కాంగ్రెస్ (ఐ) నాయకులు విమర్శిస్తున్నారు.

కుర్దిష్ స్థావరాలు ధ్వంసం

అంకారా, ఏప్రిల్ 3 : ఇరాక్ సరిహద్దులను దాటి టర్కీ సైన్యం కుర్దిష్ వర్కర్స్ పార్టీ స్థావరాలను ధ్వంసం చేసినట్లు టర్కీ దినపత్రిక మిల్లియెట్ సోమవారం తెలిపింది. టర్కీ సరిహద్దున ఉన్న ఉత్తర ఇరాక్‌లోని కుర్దిష్ తీవ్రవాదులపై టర్కీ కమాండోలు, హెలికాప్టర్లు దాడి జరిపి వారి సాయుధ స్థావరాలను నాశనం చేసినట్లు అది తెలిపింది. ఈ పార్టీ 1984 నుండి స్వతంత్ర చర్యల ద్వారా వాయువ్య టర్కీలో స్వతంత్రం పొందాలని చూస్తోంది. ఇంతవరకు వీరి పోరాటంలో 3000కు పైగా మరణించారు.

ఇరాక్ ఎంబసీ ఆక్రమణ

కుర్దులు కొందరు బ్రస్సెల్స్‌లోని ఇరాక్ రాయబార కార్యాలయాన్ని బుధవారం ఆక్రమించుకుని, ఒక ఇరాక్ గార్డును బందీగా పట్టుకున్నట్లు బెల్జియం రేడియో తెలిపింది.

'దేశం' గూటిలో మద్దిరాల

గుంటూరు, ఏప్రిల్ 3 (నవ వార్త): గుంటూరు జిల్లాలో ప్రముఖ హరిజన క్రైస్తవ నాయకుడు డి.సి.సి. కాంగ్రెస్ సెక్రటరీ శ్రీ మద్దిరాల రాజేశ్వరరావు తన అనుచర వర్గంతో నేటి మధ్యాహ్నం తెలుగుదేశం కార్యాలయంలో తె.దే. జిల్లా కన్వీనర్, ఎమ్.ఎల్.ఎ. డి. మాకినేని పెదరత్తయ్య సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. 1984లో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో శ్రీ రాజేశ్వరరావు బాపట్ల కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తెలుగుదేశం అభ్యర్థిగా శ్రీ చిమటా సాంబు చేతిలో కొద్ది ఓట్ల తేడాతో ఓడిపోయారు. గుంటూరు, ప్రకాశం జిల్లాలలో శ్రీ రాజేశ్వరరావుకు గట్టి అనుచరవర్గం వుంది. శ్రీ రాజేశ్వరరావు దేశంలో ప్రవేశించటంతో కాంగ్రెస్ కోటకు గండి పడినట్లయింది. శ్రీ రాజేశ్వరరావుతో పాటు పెద్ద సంఖ్యలో యువకులు తెలుగుదేశంలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్.పి. వైర్మన్ శ్రీ సకుర్తి రామయ్య, తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు శ్రీ అలపాటి రాజేంద్రప్రసాద్, కొండముది జాన్సన్ తదితరులు పాల్గొన్నారు. శ్రీ మద్దిరాల రాజేశ్వరరావు, 1972లో ఎ.సి. కళాశాలలో ఉద్యోగిగా రాజీనామాచేసి ఇంతకాలం కాంగ్రెస్‌లో పలు పదవులు నిర్వహిస్తూ వచ్చారు.

తెలుగుదేశంలో తాను ఏ పదవి ఆశించి చేరలేదని రాజేశ్వరరావు అన్నారు.

గుంటూరు కాంగ్రెస్ కార్యాలయంలో జేబులు కొట్టేవారు, చెప్పులు కాజేసేవారు ఎక్కువగా వున్నారని ఆయన విమర్శించారు. గండిపేటలో అలాంటి దిలేదని తెలుగుదేశం క్రమశిక్షణ కలిగిన పార్టీ అని రాజేశ్వరరావు అన్నారు.

నాజర్ కుమారుడు నిర్దోషి

తెయిరో, ఏప్రిల్ 3 : 1980 దశకం ఉత్తరార్థంలో, పలువురు ఇజ్రేలీ దౌత్య వేత్తలను చంపటానికి బాధ్యత, జవాబుదారీగల ఒక విప్లవవర్గంలేదా (రివల్యూషనరీ గ్రూప్)నకు చెందిన వ్యక్తి అనేనేరారోపణకు గురి అయిన ఖలీద్ అబ్దుల్ నాసర్ (ఈయన ఈజిప్టు మాజీ అధ్యక్షుడు స్వర్గీయ గమాల్ అబ్దుల్ నాసర్ కుమారుడు) నిర్దోషి అని, మంగళవారంనాడు ఒక ఈజిప్టు న్యాయస్థానం సుప్రీం సెక్యూరిటీ ట్రిబ్యునల్ తీర్పు చెప్పింది. ఈ విషయం ప్రభుత్వ వార్తా సంస్థ 'మెనా' తెల్పింది.

ఖలీద్ నాసర్‌తో పాటు మరో నల్గురిని కూడా న్యాయస్థానం విడుదల చేసింది.

గురువుగారి అదృశ్యం శిష్యుల అయోమయం

కావలి, ఏప్రిల్ 3 (నవవార్త): ట్యూషన్ పేరుతో పెద్ద మొత్తంలో డబ్బులు గుంజటమేకాకుండా పరీక్ష ఫీజులను కూడా చేజిక్కించుకొని నలుగురు విద్యార్థులను మోసగించి పరారయిన ఒక

నకిలీ గురువు ఉదంతం కావలి పట్టణంలో ఆదివారం వెలుగులోకి వచ్చింది.

స్థానిక రామమూర్తి పేటలో నివాసముంటున్న వేమూలపాటి వెంకన్న అనే వ్యక్తి పిల్లలకు ట్యూషన్లు చెబుతుండేవాడు. కాగా ఇతనివద్ద 10వ తరగతి ప్రవేటుగా చదువుకునే విద్యార్థులు ఒక్కొక్కరు 15 వందలరూపాయలు ట్యూషన్ ఫీజులను చెల్లించి ప్రవేటులో కొనస

అవసరమయితే అంబేద్కర్ ఆశయసాధనకుపోరాటం

కావలి, ఏప్రిల్, 3 (నవవార్త) . స్థానిక జవహర్ భారతి కళాశాలలోని యం.యం హాలులో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ శతజయంతి సందర్భంగా సభా కార్యక్రమమును ఏర్పాటు చేశారు.

ముఖ్య -- అతిథులుగా విచ్చేసిన డిస్ట్రిక్ట్ కలెక్టర్ శ్రీ కె. రాజు స్పీకర్‌గా విచ్చేసి డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ నెహ్రూ యువకేంద్ర శ్రీ ఎ. సూర్యనారాయణమూర్తిలకు జె. వి. సుబ్బరాయుడు స్వాగతం పలికారు. అనంతరం టి.కమలకుమారి ప్రార్థనా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ కె. రాజు డాక్టర్ అంబేద్కర్ జ్యోతిని వెలిగించారు.

జిల్లా కో ఆర్డినేటర్ ఏ. సూర్యనారాయణ మాట్లాడుతూ మాటల్లో కాని, చేతల్లో గాని మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు.

జవహర్ భారతి పూర్వ విద్యార్థి అయిన కె. రాములు జాషువా గురించి సభలో పద్యములను గానించారు

జిల్లా కలెక్టర్ శ్రీ కె రాజు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ మహా మేధావి, మహామనిషి అన్నారు. ఆయన సిద్ధాంతాలను, రచనలను ఇప్పుడు ఉన్న మేధావులు భావిభారత పౌరులైన విద్యార్థులకు బోధించాలని కోరారు సమాజంలో వున్న ప్రతివ్యక్తి ఈ కుల వ్యవస్థను రూపుమాపాలని ఈ కుల వ్యవస్థను రూపుమాపాలంటే ప్రతి మనిషిలో శాస్త్రీయ అవగాహన ఎంతో అవసరం అన్నారు.

మేధావులు అంబేద్కర్ ఆశయాలను విద్యార్థి లోకానికి అందించాలని ఆయన కోరారు.

స్వాతంత్ర్యం వచ్చి యిన్ని సంవత్సరాలయిన ఈనాడు కొన్ని వేల గ్రామాలలో కనీస సదుపాయాలు కల్పించలేక పోతుందన్నారు.

అనంతరం సైనభా కార్యక్రమంలో జె. బి. కళాశాల రెక్టార్ శ్రీ దొడ్లా రామచంద్రారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రత్నశోవన్ అంబేద్కర్ ఆశయాల గురించి వివరించారు. వందన సమర్పణ శ్రీ కె. వి. కోటిలింగం చేయగా శ్రీమతి కమలకుమారి బృందం జాతీయ గీతంతో సభా - కార్యక్రమం ముగిసింది.

గూడూరుమున్సిపాలిటీ అభివృద్ధిపనులసమీక్ష

గూడూరు, ఏప్రిల్ 3 (నవవార్త) :గూడూరు మున్సిపాలిటీ పరిధిన తరువాత అభివృద్ధి పనుల గురించి మున్సిపల్ కమిషనర్ శ్రీ కె. వెంకట్రామిరెడ్డి స్థానిక వాలయానందపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ప్రస్తావిస్తూ 1986 సం.లో మాస్టర్ ప్లాను పథకమునకు 78 లక్షల వ్యయముతో ప్రభుత్వము మంజూరు చేసిందని, ఈ పథకం 1990నకు పూర్తి అయిందన్నారు. దీని వలన గూడూరు పట్టణ ప్రజలందరికి నీటి సౌకర్యం కలిగిందన్నారు. పట్టణంలో మంచి నీటి కొరతను నివారించుటకు వలయానందపురంలో ఒక జలాశయము, పడమర గూడూరునందు ఒక జలాశయము, తూర్పు గూడూరునందు ఒక జలాశయము నిర్మించి ఇప్పటివరకు 720 ప్రవేట్ కొళాయిలు, 60 పబ్లిక్ కొళాయిలు మంజూరు అయినట్లు ఆయన పేర్కొన్నారు. నీటి పథకా నక్రమంగా శేష ప్రాంతాలలో 13 వర్క్‌లోర్డ్లు వేయించారన్నారు.

ప్రస్తుతమున్న విద్యుత్ స్థంభములు కాక 54 క్రొత్తస్థంభాలు, వాటికి లైట్లు బిగించడము, 34 యం. వి. ల్యాంపులు వేయించినట్టు ఇంకా 58 యం. వి. ల్యాంపులు వేయుటకు సిద్ధముగా ఉన్నట్టు తెలిపారు.

ప్రభుత్వంవారు మంజూరు చేసిన గ్రాంటు ఇన్-ఎయిడ్‌తో అరుంధతి పాలెం, హరిజనపాలెం, బనిగీసాపాలెం, పారశాలలు, ఆపరేషన్ బ్లాక్ బోర్డు పథకం కింద శివాలయం వద్ద పి.యస్.యం. హైస్కూలు ఆవరణలో, వాలయావందపురంలో సాయి ఉపాధ్యాయవగర్‌లో, రావూరు రోడ్డులో పారశాలలకు భవనాలు మంజూరు అయినట్లు వీటిలో శివాలయం వద్దది, వాలయావందపురం పారశాల భవనాలు పూర్తి అయినట్టు తెలిపారు.

1988-89, 1990-91 సం.లకు పరిశాల అభివృద్ధికి నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేసారని ఆ నిధులతో బవిగీసాపాల్ పేట, భవానినగర్, శంకర్ రైసుమిల్లు, వరదానగర్ ఖర్చుచేసినట్లు దూడీలకాలువ, పరూజికట్ట, బి.సి. కాలనీలు మంజూరు అయినట్లు వీటికి నాలుగు లక్షలు రూపాయలు మంజూరు అగుటకు సిద్ధముగా ఉన్నట్లు వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు.

1989-90 సంవత్సరంలో సంభవించిన తుపానుకు గూడూరు మున్సిపాలిటీకి 5 లక్షల రూపాయలు రోడ్ల అభివృద్ధి పరుచుటకు ఖర్చుచేసినట్లు 1990లో సంభవించిన తుపానుకు 63 లక్షలుకు ప్రభుత్వానికి అంచనాలు సమర్పించగా ప్రభుత్వం వారు 32 లక్షలు ప్రపంచ బ్యాంకు నుండి రుణము మంజూరు కాబడినదని, పనులు చేయుటకు ప్రజారోగ్యశాఖాధికార్కి కేటాయించారన్నారు.

లోకాస్టు శానిటేషను స్కీము క్రింద పురపాలక సంఘమునకు 2 వేల లెట్రిన్లు మంజూరు అయినట్టు, 12.45 లక్షలు ప్రభుత్వం గ్రాంటు కిందను, 7 లక్షలు సబ్సిడీ క్రిందను గూడూరు పురపాలక సంఘంనకు వచ్చినట్టు గూడూరు మున్సిపల్ కమిషనర్ శ్రీ కె. వెంకట్రామిరెడ్డి తన నివేదికలో పేర్కొన్నారు.

కావలి మున్సిపాలిటీ రద్దుపై పిటిషన్?

నెల్లూరు, ఏప్రిల్ 3 (నవవార్త) రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ఎన్నో అవినీతి ఆరోపణలు మరెన్నో కుంభకోణాలు భారీఎత్తున నిధులు ఒక శాఖ నుండి మరొక శాఖకు బదలాయింపు జరిపిన నెల్లూరు జిల్లాలోని కావలి మున్సిపాలిటీ పాలకవర్గాన్ని రద్దుపరుస్తూ జి.ఓ నెంబరు ఎమ్.ఎస్. 17 ఎన్.ఎ. గత నెల నెల 27వ తేదీ ఉత్తర్వులకు జారీ చేసింది. ప్రభుత్వ పాలకవర్గాన్ని తొలగించడం అక్రమమంటూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులన్నీ సవాలు చేస్తూ కొందరు కౌన్సిలర్లు హైకోర్టుకు వెళ్ళనున్నట్లు తెలిసింది.

గత ఫిబ్రవరి 12న విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రీజినల్ జాయింట్ డైరెక్టర్ కొన్ని ఆరోపణలపై దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి ఒక నివేదిక పంపడం జరిగింది. ఆ రుజువు కాబడిన ఆరోపణలని పురస్కరించుకొని ప్రభుత్వం కావలి మున్సిపాలిటీ అవినీతి ఆరోపణలను ఉదహరిస్తూ యిచ్చిన షోకాజ్ నోటీస్ మీద చైర్మన్ శ్రీ యన్. ప్రభాకరనాయుడు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం జరిగింది ఆ పిటిషన్ పరిశీలించిన హైకోర్టు తుది నిర్ణయం ప్రభుత్వానికి వదిలి పెడుతూ తీర్పు యిచ్చింది. హైకోర్టు తీర్పు వెలువడగానే ప్రభుత్వం అవినీతి, ఆరోపణలపై గతనెల 27వ కావలి మున్సిపాలిటీని రద్దుపరిచింది.

ఈ విధంగా ప్రభుత్వం చైర్మన్ తప్పు చేస్తే పాలకవర్గం మొత్తాన్ని తొలగించడం సరియైన చర్యకాదని ప్రభుత్వం యిచ్చిన రద్దు ఉత్తర్వులను సవాలు చేస్తూ హైకోర్టులో తిరిగి కొందరు కౌన్సిలర్లు పిటిషన్లు దాఖలు చేసారు. చైర్మను తొలగించాలేగాని పాలకవర్గాన్ని రద్దుపరచడం అన్యాయమని వారు తమ పిటిషన్‌లో అభ్యర్థించినట్లు తెలిసింది.

ఈ కౌన్సిలరు పిటిషన్ ఈనెల 5న విచారణకు హైకోర్టు స్వీకరించనున్నట్లు తెలిసింది.

సహకార సంఘాలు ఎన్నికలు

నెల్లూరు, ఏప్రిల్ 3 · ప్రభుత్వమువారి ఆదేశాల మేరకు జిల్లాలోని 198 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘముల పాలకవర్గములకు ఏప్రిల్ 22, 24వ తేదీలలో ఎన్నికలు జరుగుతాయి. ప్రసిడెంటు ఎన్నిక పరోక్షపద్ధతిన జరుగును, సంఘములోని వ్యవహారిక ఎస్టిర్లమును నియోజకవర్గములుగా విభజించి ప్రతి నియోజకవర్గము నుండి ఒక డైరెక్టర్ ఎన్నుకొనబడును.

మొత్తము 11 డైరెక్టర్లకు ఎన్నిక జరుగును. అందులో షెడ్యూలు కులములకు, షెడ్యూలు తెగలకు, వెనుకబడిన తరగతులకు 2:1:2 నిష్పత్తిలోని రిజర్వేషన్లు తగవు. వీరు కాక ఇద్దరు మహిళలు పాలకవర్గ సభ్యులుగా రిజిస్టారువారిచే నామినేటు చేయబడుదురు.

నామినేషన్లు ఏప్రిల్ 5వ తేదీన స్వీకరించబడును, సభ్యులు ఫోటో గుర్తింపు కార్డులు సంఘముముండి పొందనియెడల ఓటింగులో పాల్గొనుటకు అనర్హులగుదురు. గుర్తింపు కార్డులమీద సంబంధిత సహకార సంఘముల సబ్ రిజిస్ట్రారుగాని, డిప్యూటీ తహశీల్‌దారుగాని, మండల రెవెన్యూ అధికారిగాని, మేజరు గ్రామ పంచాయతీ కార్యనిర్వహణ అధికారిగాని, మునిసిపల్ కమిషనరు, గ్రేడు 1 లేక 2గాని లేక ఏ గెజిటెడ్ అధికారిగాని సంతకము చేయవచ్చును. పై మేరకు నెల్లూరుజిల్లా కలెక్టర్, మరియు జిల్లా ఎన్నికల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

'రోజ్'విధుల విడుదల

చీరాల, ఏప్రిల్ 3 (నవవార్త) : వేటపాలెం మండలానికి నాల్గవ విడత రోజ్‌గార్ విధులు విడుదల అయినట్లు మండల అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీ డి. పుల్లారావు తెలిపారు.

నాల్గవ విడత విడుదలయిన నిధులలో కొత్తపేటకు రు. 52,217, పాపాయిపాలెంకు రు. 13,970లు, అక్కాయపాలెంకు రు. 14,638లు, చల్లారెడ్డిపాలెంకు రు. 10,197లు, పందిళ్లపల్లికు రు. 37,037లు, పుల్లరిపాలెంకు రు. 13,950లు విడుదల చేసినట్లు ఆయన వివరించారు.

శిస్తులు కట్టండి

చీరాల, ఏప్రిల్ 3 (నవవార్త) : రైతులు చెల్లించవలసిన శిస్తులు వెంటనే చెల్లించవలసిందిగా వేటపాలెం ఎం.ఆర్.ఓ. శ్రీ కె. వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

భూమిశిస్తుక్రింద రు. 5.5 లక్షలు వసూలు కావలసిఉండగా రు. 1.22 లక్షలు మాత్రమే వసూళ్లయ్యాయని, అలాగే నీటితీరువాక్రింద లక్ష రూపాయలకుగాను రు. 23 వేలు మాత్రమే జమ అయ్యాయని మిగతారైతులు వెంటనే బకాయిలు చెల్లించాలని ఎం.ఆర్.ఓ. విజ్ఞప్తి చేశారు.

ఒంగోలులో అంబేద్కర్ భవనంకు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం.

విద్యుత్ సరఫరా నిలిపివేత

చీరాల, ఏప్రిల్ 3 (నవవార్త) : వేటపాలెం మునిసిపాలిటీ విద్యుత్ బోర్డుకు రు. 80 వేలు బకాయిలున్న దృష్ట్యా వీధిదీపాలకు, మునిసిపల్ ఆఫీసుకు గురువారంనుండి విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ కె. శ్రీనివాసరావు తెలిపారు.

సహకార సంఘ ఎన్నికల హడావుడి

చీమకుర్తి, ఏప్రిల్ 3 (నవవార్త) : సహకారసంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్ త్వరలో వెలువడనున్న నేపథ్యంలో మండలంలోని అయిదు సహకారసంఘాలకు పోటీ అభ్యర్థుల విషయంలో చర్చలుజరుగుతున్నట్లు తెలిసింది. వీటిలో గతంలో చీమకుర్తి, పల్లమల్లి కాంగ్రెస్ అధీనంలో ఉండగా కూనంనేనివారిపాలెం, మర్రిపాలెం, గాడిపత్రోరిపాలెం దేశం అధీనంలో ఉండేవి. వీటిలో చీమకుర్తి విశాలపరపతి సహకారసంఘం పెద్దది. మొత్తం 18 గ్రామాలుకూడ ఉన్నటువంటిది. ఈసహకారసంఘం మొత్తం ఓట్లు 9,800 ఉన్నవి. ఇప్పుడు ప్రభుత్వం గతంలోలాగా పరోక్ష ఎన్నికలను, జరిపించతలపెట్టడంలో డైరెక్టర్ల పదవులకు ప్రాధాన్యత ఏర్పడింది. చీమకుర్తి సంఘానికి శ్రీ కె. వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షులుగా పనిచేశారు. ఈదఫా ఆయన కాంగ్రెస్ తరుపున రంగంలో ఉండవచ్చునంటున్నారు.

కోనంనేనివారిపాలెం సహకారసంఘానికి కాంగ్రెస్ అభ్యర్థిగా, గతంలో డైరెక్టరుగా పనిచేసిన శ్రీ రాయిని వెంకటేశ్వర్లు అభ్యర్థిత్వం ఖాయమైనట్లు తెలుస్తున్నది. మర్రిపాలెం సంఘానికి గతంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నత్య నారాయణ అభ్యర్థిత్వం ఖాయమైనట్లు, దేశంతరపున శ్రీ గోరింట్ల శ్రీరాములే అభ్యర్థిత్వం ఖాయమైనట్లు, పల్లమల్లి సంఘానికి కాంగ్రెస్ అభ్యర్థిగా గతంలో అధ్యక్షునిగా పనిచేసిన శ్రీ రామసాని శేతురామయ్య అభ్యర్థిత్వం ఖాయమని భావిస్తున్నారు. సహకారసంఘ ఎన్నికలకు కాంగ్రెస్‌వారే ముందుకువస్తూ ఉత్సాహం చూపుతున్నారు.

నెల్లూరుమున్సిపాలిటీ మిగులుబడ్జెట్

నెల్లూరు, ఏప్రిల్ 3 (నవవార్త): 1991-92 ఆర్థిక సంవత్సరంకు 19 లక్షల 73 వేల రూపాయల అంచనాలతో రూపొందించిన మిగులుబడ్జెట్ నెల్లూరు పురపాలక సంఘ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదముద్ర వేసింది.

నెల్లూరు మున్సిపల్ చైర్మన్ శ్రీ తాళ్ళపాక రమేష్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో 1990-91 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ సవరింపుతో 27 లక్షల 77వేల 463 రూపాయలు ప్రారంభనిల్వగా చూపించగా 1991-92 సంవత్సరానికి రాబడిగా 9 కోట్ల 25 లక్షల 45 వేల 563 రూపాయలు వివిధ రకాల రాబడిగాను, 9 కోట్ల 43 లక్షల 49 వేల 643 రూపాయలు వ్యయంగా చూపడం జరిగింది. అలాగే ప్రభుత్వం నుండి వివిధ రకాలైన గ్రాంట్లుగా 3 కోట్ల పైచిలుకు రాబడి మున్సిపాలిటీకి వుండగలదన్న అంచనాలు బడ్జెట్‌లో పేర్కొన్నారు.

శనివారం సాయంత్రం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టిన ఈ కొత్త బడ్జెట్‌లో 1 కోటి 11 లక్షల రూపాయలు రోడ్లు, వంతెనల నిర్మాణానికి కేటాయించి రోడ్లకు అత్యధిక ప్రాధాన్యత కల్పించారు. ప్రాథమిక విద్యకు 81 లక్షల 62 వేల రూపాయలు, ఉన్నత విద్యకు 75 లక్షలు, పారిశుద్ధ్యానికి 33 లక్షలు, మంచినీటి సరఫరాకు 32 లక్షల 24 వేలు, ఉన్నత పాఠశాలల భవన నిర్మాణాలకు, వర్క్‌షెడ్ ఏర్పాటుకు 13 లక్షల 50 వేలు, ప్రాథమిక పాఠశాలల్లో తగు వసతుల ఏర్పాటుకు 8 లక్షలు, వీధిదీపాలు, కొత్తగా విద్యుత్ లైన్లు వేయడానికి 24 లక్షలు, వైద్యారోగ్య పనులలో భాగాలైన మరుగుదొడ్ల నిర్మాణం, దోబీఖానాల నిర్మాణం, లోకాస్ట్ శానిటేషన్ లాంటి వివిధ పనులకు 33 లక్షలు, శ్రీ డేగా నరసింహారెడ్డి, పుష్పవేణమ్మల పేరుతో నిర్మించే కళ్యాణమండపానికి 15 లక్షలు కేటాయిస్తూ ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఏకగ్రీవంగా సభ్యుల ఆమోదాన్ని పొందింది

బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు

1991-92 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా అంకెల గారడీతోను, తప్పుల తడకగాను రూపొందించారని మార్క్సిస్టు పార్టీ కౌన్సిలర్ శ్రీ ఉన్నం బనవయ్య మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో విమర్శించారు. బడ్జెట్‌లో చెప్పించగలమని కొన్ని అంకెలు చూపడమే కాని, ఆ పనులు కొన్ని చేపట్టడం లేదని ఆయన అన్నారు. గత ఏడాది ఇదే విధంగా బడ్జెట్‌లో కొన్ని నిధులు అభివృద్ధి కార్యక్రమాలకు చెప్పిన్నూ ప్రకటించగా, కొన్ని పనులకు ఆ నిధులు వినియోగించడం జరగలేదన్నారు. అభివృద్ధికి నోచుకోని కొన్ని పనుల్ని ఆయన సమావేశంలో వివరించారు.

తెలుగుదేశం పార్టీకి చెందిన కౌన్సిలర్ శ్రీ ఉదయగిరి నరశింహులు గౌడ్ కొత్తగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను అభినందించారు. మురికివాడల అభివృద్ధికి 20 లక్షలు కేటాయించడాన్ని ఆయన హర్షించారు. ఈ మురికివాడల అభివృద్ధికి ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంలో మరో 10 లక్షలు కేటాయిస్తే మంచిదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేసారు.

సభ్యుల సూచనలు - విమర్శలు

మున్సిపల్ ఆధీనంలో వున్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లు బినామీ పేర్లతో వున్నాయని, ఈ షాపురూంలు బహిరంగంగా వేలం చేయడం వలన మున్సిపాలిటీకి అధిక లాభాలు రాగలవని కౌన్సిలర్ శ్రీ ఉన్నం బనవయ్య సూచించారు.

కౌన్సిలర్ శ్రీ నందాని భాష మాట్లాడుతూ పట్టణంలోని డైకాస్ రోడ్లులో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించే ప్రతిపాదనల్ని కౌన్సిల్ ఆమోదించి సంవత్సరాలు గడుస్తున్నా ఇంత వరకు ఫలితం లేదని, మున్సిపాలిటీ నిర్లక్ష్యం చేసిన కారణంగా షాపింగ్ కాంప్లెక్స్‌కు కేటాయించి వున్న స్థలం దురాక్రమణలకు గురికాగలదని అన్నారు.

కౌన్సిలర్ శ్రీ రాఘవరెడ్డి మున్సిపల్ పాఠశాలలకు, పార్కులకు భద్రత లోపించిందన్నారు.

కౌన్సిలర్ శ్రీ ఊటుకూరు ఆక్కయ్య మాట్లాడుతూ 30 శాతం నిధులు హరిజన, గిరిజనవాడల్ని మెరుగుపరచాడని కేటాయించాలని సూచించారు. ఈ విధంగా కౌన్సిలర్లు పట్టణంలో అమలు జరగాల్సిన కొన్ని కార్యక్రమాల్ని, సూచనల్ని సమావేశం దృష్టికి తెచ్చారు.

చైర్మన్ హామీ

సమావేశంలో సభ్యులు సూచించిన సూచనలు అమలు చెయ్యడానికి ప్రయత్నించగలమని సమావేశానికి అధ్యక్షత వహించిన చైర్మన్ శ్రీ తాళ్ళపాక రమేష్‌రెడ్డి హామీ ఇచ్చారు. పట్టణంలో నీటి ఎద్దడిని నివారించడానికి తగు చర్యలు గైకొనగలమని కూడా చైర్మన్ శ్రీ రమేష్ రెడ్డి తెలియజేశారు.

ముఖ్యమంత్రి నిధులు అందాయి

నెల్లూరు పట్టణంలో రోడ్ల అభివృద్ధికి పాటుపడతానని ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి ఇటీవల చేసిన ప్రకటనలో భాగంగా 35 లక్షల రూపాయల నిధులు ప్రభుత్వం విడుదల చేసిందని కమీషనర్ శ్రీ రామనారాయణ రెడ్డి సమావేశంలో తెలిపారు. గత బడ్జెట్ కన్నా ఈ కొత్త బడ్జెట్‌లో మొత్తం తక్కువ చూపించడం జరిగిందని, అయితే సవరించుకొనే అవకాశం ఆదాయాన్ని బట్టి వుందన్నారు.

తెనాలి యూనియన్ బ్యాంకు రుణాలు

తెనాలి, ఏప్రిల్ 3 (నవవార్త) : బ్యాంకులో రుణం తీసుకున్న వారు సకాలంలో వాయిదాలు చెల్లించవలసిందిగా జిల్లా పరిషత్తు కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీ కె వి. సుబ్బయ్య అన్నారు.

స్థానిక వీనస్ పిక్చర్ ప్యాలెస్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యాన జరిగిన రుణాల వసూళీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి, పై విధంగా అన్నారు.

విద్యావంతులైన నిరక్షరాస్యులకు గ్రామోదయ ద్వారా రుణాలు ఇస్తున్నట్లు, అది రికవరి సరిగ్గా జరగటంలేదని విచారం వ్యక్తం చేశారు.

సభకు అధ్యక్షతవహించిన గుంటూరు జిల్లా స్వశక్తి ఎడ్యుక్యాటివ్ ఆఫీసర్ శ్రీ కె. వీరాజు మాట్లాడుతూ, తమ సంస్థ ద్వారా నిరుద్యోగులకు 20 మందికి శిక్షణ ఇచ్చి, రుణ సౌకర్యం కలిగించినట్టు తెలిపారు.

స్థానిక సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ శ్రీ హెచ్.ఆర్.లక్కరాజు, తెనాలి, తేనె పరిశ్రమ కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ కావూరి వెంకటేశ్వరరావు, స్థానిక యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీ శివశంకర్ ప్రభృతులు మాట్లాడారు.

తొలుత శ్రీ పి. రాజేంద్రప్రసాద్ స్వాగతం పలుకగా, శ్రీ ఎన్.ఎస్.ఆర్. మూర్తి వందనసమర్పణ చేశారు.

ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

ఒంగోలు, ఏప్రిల్ 3 (నవవార్త): ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి, ప్రకాశం జిల్లాలో తొలిసారిగా రెండురోజుల అధికార, అనధికార పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం 6-30 గంటలకు హెలికాప్టర్‌లో ఒంగోలు విచ్చేశారు.

ముఖ్యమంత్రి హెలికాప్టర్ నుంచి దిగగానే రాష్ట్ర విద్యుత్, మైనర్ ఇరిగేషన్‌శాఖ మంత్రి శ్రీ డి.ఎల్. రవీంద్రరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ పి. అబ్బన్న, గుంటూరు రేంజి డి. ఐ.జి. శ్రీ అరవిందరావు, శాసనసభ్యులు శ్రీ కొణిజేటి రోశయ్య, శ్రీ ఇరిగినేని తిరుపతినాయుడు, శ్రీ కె.పి. కొండారెడ్డి, శ్రీ యం. మహీధరరెడ్డి, శ్రీ జి. అచ్యుతకుమార్, శ్రీ వై. వెంకటరెడ్డి, శ్రీ జె. రాఘవరావు శ్రీ కె. బలరామకృష్ణమూర్తి, శ్రీ బి. బాలయ్య, డా. పిచ్చిరెడ్డి, శ్రీ జి.వి. శేషు, పార్లమెంట్ మాజీ సభ్యుడు శ్రీ యం.రాజమోహనరెడ్డి, శ్రీ కాసు కృష్ణారెడ్డి, శ్రీ పులి వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు అంగలకుర్తి జాలయ్య, తాటిపర్తి సుబ్బారెడ్డి, యం ఎస్ గౌస్, మంత్రి శ్రీ శ్రీనివాసరావు, అయినాబత్తిన ఘనశ్యాం, అనేక మంది మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు జిల్లా అధికారులు, అశేష సంఖ్యలో ప్రజలు ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పటం జరిగింది.

పర్యటనలో ప్రత్యేకతలు

* ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డికి స్వాగతం చెప్పటానికి పలువురు పూలదండలు వేయటానికి ప్రయత్నించటం, ఆయన వాటిని చేతికి తీసుకోవటం జరిగింది.
* జిల్లా ప్రజాపరిషత్ సమావేశంలో పాల్గొనడానికి వచ్చి చైర్మన్ ఛాంబర్‌లోకి వెళ్ళగా, ఆ గది కరెంటు లేకపోవటం జరిగింది
* ముఖ్యమంత్రితోపాటు అధికార, అనధికార, ప్రజాసభలలో పాల్గొనటానికి విచ్చేసిన రాష్ట్రమంత్రి శ్రీ రవీంద్రరెడ్డి ఎక్కడా ఒక్క మాట కూడా మాట్లాడలేదు.
* బహిరంగసభలో కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి నన్నపనేని రాజకుమారి, ఏ విధంగా ప్రసంగించకుండా అలంకారప్రాయంగా కూర్చున్నారు.
* ప్రభుత్వ సహాయ పథకాలు జిల్లాలోగల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి ద్వారా అందచేయించాలని ప్రభుత్వాధికారులు పలుప్రాంతాలకు వాహనాల ఏర్పాట్లు చేయటం జరిగింది.
* ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఒంగోలు పట్టణమందు విద్యుత్ ఆటంకం లేకుండా చేయాలని కాబోలు, పట్టపగలే పట్టణమందు వీధి దీపాలు వెలగటం జరిగింది.

రోడ్లకు పెద్దపీట

'కోనేరు' కాలేజి మూత

తాడేపల్లి, ఏప్రిల్ 3 (నవవార్త) గుంటూరుజిల్లా తాడేపల్లి మండలం పడమటిశ్వరం గ్రామంలోని కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగ్ కాలేజి సిబ్బంది చేస్తున్న సమ్మె కారణంగా కాలేజిని మూసివేస్తున్నట్లు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ రావు చెప్పారు కాలేజి నాన్-టీచింగ్ సిబ్బంది సమ్మె నెల దాటిన పట్టికి యాజమాన్యం చర్చలలో పాల్గొనకుండా, కుటుంబసభ్యులు చర్చలలో పాల్గొనటంపట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన సమస్యలను తీర్చుకునేందుకు సమ్మె ప్రారంభించామని జాయింట్ యాక్షన్‌కమిటి ప్రెసిడెంట్ శ్రీ కృష్ణ చెప్పారు. సమస్యలు పరిష్కారంకోరకు విద్యార్థినాయకులు హైదరాబాదు వెళ్ళారని వారు తెలిపారు.

అమర వీరుల స్మారక సభ

పెదకూరపాడు, ఏప్రిల్ 3 (నవవార్త) : కామ్రేడ్ దర్శి లక్ష్మయ్య, దర్శి పానకాలరావు, అంబటి పానుమంతరావుల స్మారక సభ సి పి ఐ. కార్యదర్శి శ్రీ చెరుకూరి వెంకట అప్పారావు అధ్యక్షతన స్థానిక పంచాయితీ కార్యాలయం వద్ద జరిగింది.

సభకు ముందు మృత వీరుల స్మారక స్తూపాలవద్ద కామ్రేడ్‌ను దురుపాటి వెంకటేశ్వర్లు, కామ్రేడ్ అప్పారావు వెంకటనర్సయ్య, కామ్రేడ్ షేక్ నాగులు మీరా సాహెబ్‌లు ఎర్ర జెండాలను ఎగురవేసి జోహార్లు అర్పించారు.

సభకు ముందు నాయకులను ప్రజా నాట్యమండలి సభ్యులు కామ్రేడ్ అంబటి రవీంద్రనాథ్ పరిచయం చేసి వేదికమీదకు ఆహ్వానించారు. జిల్లా సమితి సభ్యులు శ్రీ పి. సాంబశివరావు మృత వీరులకు జోహార్లు చెపుతూ గేయాలు వినిపించారు. తర్వాత ప్రముఖ పాత్రికేయులు శ్రీ కె శరత్ ఉపన్యసిస్తూ గత 25 సంవత్సరాల క్రితము మృత వీరుల స్మారక, సభకు, యీనాటి స్మారక సభకు గల వ్యత్యాసాన్ని వివులీకరించారు.

ఏడోరోజుకు చేరిన కొల్లి ఆమరణదీక్ష

తెనాలి, ఏప్రిల్ 2 : జనతాదళ్ నాయకుడు శ్రీ కొల్లి శివరామిరెడ్డి గుంటూరుజిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ముందు చేస్తున్న ఆమరణ నిరాహారదీక్ష 7వ రోజుకు చేరుకుంది. వ్యవసాయ మాఫీ రుణ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిమితంచేసినందుకు నిరసనగా ఆయన దీక్షకు పూనుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన డిమాండ్‌ను ఒప్పుకునేంతవరకు దీక్ష కొనసాగుతుందని ఆయన విలేకర్లతో చెప్పారు. కాగా తెలుగుదేశం రాజ్యసభ సభ్యుడు డాక్టర్ యలమంచిలి శివాజి ఆమరణ నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి తన మద్దతును ప్రకటించారు.

ఆక్షరాస్యతకు కృషి

నగరం, ఏప్రిల్ 3 (నవవార్త): రాబోయే నాలుగు సంవత్సరాలలో జిల్లాలోని నిరక్షరాస్యులందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి తగిన కృషి జరుగుతుందని, ఇందుకు ప్రతి ఒక్క విద్యావంతుడూ సహకరించాలని వయోజన విద్యా డివ్యూటీ డైరెక్టరు శ్రీ జి. సత్యనారాయణ అన్నారు.

గుంటూరు జిల్లా, చెరుకుపల్లి మండలం గూడవల్లి గ్రామంలో ఇటీవల జరిగిన అకాడమీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ రిసెర్చివారి వయోజన విద్యా కార్యకర్తల శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ సభకు ఆయన అధ్యక్షత వహించారు.

చెరుకుపల్లి మండలం విద్యాధికారి శ్రీ గురవయ్య, వయోజన విద్యా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ చావా బోసు (మంగళగిరి) ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో శ్రీయుతులు గోగినేని నాగేశ్వరరావు, శ్రీ వెల్లంకి, శ్రీ హనుమంతరావు, శ్రీ మల్లెల భాస్కరశర్మ, శ్రీ జి. నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి కామ్రేడ్ పి. సాంబశివరావు, సి పి.ఐ. మండల కార్యదర్శి శ్రీ ఎం. రమేష్‌బాబు, సి పి.ఐ జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ వి శివప్రసాద్ ప్రభృతులు ప్రసంగించారు.

తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి వినుకొండవారిచే "ప

డైలీసీరియల్ (27)



(గత సంచిక తరువాయి)

స్టీరింగ్ ముందు జయంత్ కూర్చున్నాడు. అతని ప్రక్కనే కూర్చుంది మంజూష. జయంత్ ఆమెను ప్రశ్నించదలచుకున్నాడన్న విషయం గ్రహించి పోలీసులు ఆటో ఎక్కారు. తన మోటారు సైకిల్ వైపు నడిచాడు జయరాజ్.

సిటిలోకి ప్రవేశించింది వారి జీపు. నెమ్మదిగా నడుపుతున్నాడు జయంత్.

"మంజూషా"

"ఆ" అంది ఆలోచనల నుంచి తేరుకుంటూ.

"ఇప్పుడు చెప్పు ఎందుకు చేస్తున్నావీ పని" నిర్దాక్షిణ్యంగా అడిగాడు.

"ఇందాకే చెప్పాను గదండీ బ్రతకటానికి అంతే" నెమ్మదిగా చెప్పింది.

"నీ మాటలను బట్టి చదువుకున్న దానిలా, సంస్కారం వున్నదానిలా కనిపిస్తున్నావు. ఏదైనా వుద్యోగం వెతుక్కోవచ్చుగా"

"చదువు సగంలో ఆపివేసిన దానికి ఉద్యోగం ఎవరిస్తారండీ, అయినా ఆటో అద్దెకు దొరికినంత తేలిగ్గా ఉద్యోగం దొరుకుతుందా" అతనివైపు తల తిప్పి నవ్వుతూ అడిగింది.

"అసలు ఆటో నడపాలన్న కోరిక నీకెలా కలిగింది"

"అవసరం సార్, ఆకలి మనిషి చేత ఏ పనైనా చేయిస్తుంది"

ఆమె మాటల్లోని నిజాయితీ, వేదన, మాటిగా తగిలింది అతని హృదయానికి. మనస్సు కకుక్కుమంది.

"మీ నాన్నగారేం చేస్తారు" అడిగాడు బాధగా.

"ఆయన పోయారు. అందువల్లే నాకీ పరిస్థితి ఏర్పడింది."

"ఎంతమంది ఉన్నారు మీ కుటుంబంలో"

"ఇద్దరమే నేను నాతల్లి" నిట్టూరుస్తూ చెప్పింది.

రచయిత చిరునామా :-
సి. శైలకుమార్
ఇంటినెంబర్:18-1-280
భవానీనగర్, తిరుపతి-517501

"మీ నాన్నగారేం చేసేవారు మంజూషా" ప్రేమగా అడిగాడు.

అతను అంత ఆత్మీయంగా అడుగుతూ వుండటం ఆమెను కదిలించింది. హృదయం లోని బాధ ఎదుటి మనిషికి చెప్పుకుంటే ఎంతో కొంత తగ్గుతుంది. అందుకే అన్నీ చెప్పేసింది మంజూష. తండ్రి చనిపోవడం, తండ్రి తాలూకు డబ్బుకోసం ఆఫీసు చుట్టూ తిరగడం. శర్మ పైలును తొక్కిపట్టడం లంచంగా తన శరీరాన్ని కోరడం అన్ని వివరంగా చెప్పింది మంజూష.

బాధగా నిట్టూర్చాడు జయంత్. ఆధారం లేని ఆడదాని బ్రతుకు ఏ విధంగా ఉంటుందో అతనికి తెలియంది కాదు. అలా ఎందరున్నారో ఈ దేశంలో. ఎందరు నిత్యం ఆవేదనకు గురిఅవుతున్నారో ఈ దేశంలో. ఎందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారో.

వేదాలు వల్లిస్తారు, ఈ మనుషులు, స్త్రీని పూజించాలంటూ వేదికలెక్కి గొంతు పగిలేలా అరుస్తారు కాని నిజంగా సహాయాన్ని అర్థించి ఓ స్త్రీ తమ దగ్గరికి వస్తే ఆమె నుంచి ఏమీ కోరకుండా సహాయం చేసేవారిని వేళ్లమీద లెక్కపెట్టవచ్చు.

ఎంతో గౌరవం కలిగింది జయంత్‌కు మంజూష మీద. ఆమె స్థానంలో మరెవరైనా వుంటే శర్మకు లొంగిపోయి వుండేవారు. లేదా ఆత్మహత్య చేసుకుని వుండేవారు.

ఆకలి ముందు శీలం విలువ అతిస్వల్పం.

అన్ని విలువల్నీ నాశనం చేసేది ఆకలే.

కాని ఆ రెండు కాదని ఎదురు తిరిగింది ఆమె. జీవితంతో పోరాడుతోంది. అదే నచ్చింది అతనికి మంజూష మీద జాలి ప్రేమ కలిగాయి.

"ఏ ఆఫీసు శర్మది" అడిగాడు జయంత్.

చెప్పింది మంజూష..

"అలాగా" ఆలోచనగా తల ఊపాడు జయంత్.

"మంజూషా మీ ఇల్లెక్కడ"

తన ఇంటి గుర్తులు చెప్పింది మంజూష. నేరుగా ఆమె ఇంటి దగ్గరికి నడిపాడు జీపును.

"రేపు నీ వీలును బట్టి ఒకసారి కలుపు" చెప్పాడు జయంత్ జీపు ఆపి.

"మీరు మరోలా అనుకోకపోతే ఒకసారి ఇంట్లోకి రండి కాఫీ తాగి వెళ్లచ్చు" ఆత్మీయంగా ఆహ్వానించింది మంజూష.

"ఓ.కె." అంటూ దిగాడు జీపు.

"అవును నువ్వు ఆటో అద్దెకు తీసుకుంది ఎక్కడ" అడిగాడు ఆమె వెంట నడుస్తూ.

"అభినేత్రి ఆటో మొబైల్స్‌లో"

ఒక్కక్షణం ఆశ్చర్యం తాండవించింది అతని ముఖంలో. అంతలో గుర్తుపచ్చింది తాను అభినేత్రి దగ్గరకు వస్తానన్న విషయం. ఆమెకు దీనికి ఏమైనా సంబంధం వుందా అనుకున్నాడు.

"కూర్చోండి" కుర్చీ ముందుకు జరుపుతూ చెప్పింది మంజూష.

ఆ వేషంలో వచ్చిన కూతురిని, ఆమె వెనక యూనిఫారంలో వున్న జయంత్‌ను చూసి గాభరాగా పడింది లీలావతి.

లేచి గబగబా వంటగదిలోకి నడిచింది.

"మంజూ" లోపల నుంచి పిలిచింది లీలావతి.

వంటగదిలోకి నడిచింది మంజూష.

"ఏమిటీ ఈ వేషం, ఆయనెవరు" గాభరాగా అడిగింది లీలావతి.

"అమ్మా అన్నీ తర్వాత చెబుతాను ముందు కాఫీ కలుపు"

"అలాగే" తల ఊపింది లీలావతి, కూతుర్ని పరిశీలనగా చూస్తూ.

ముందు గదిలోకి వచ్చింది మంజూష. అప్పటికే ఆ ఇంటిని పరిశీలించాడు జయంత్. వారి పరిస్థితి అర్థమైంది అతనికి.

"మీ ఆటోమొబైల్స్ ఓనరెవరు?" అడిగాడు సందేహంగా.

"అభినేత్రి అని" మెల్లగా చెప్పింది మంజూష.

"ఆమె ఎలాంటిది?" అడిగాడు తన ఊహ నిజమైనందుకు ఆనందిస్తూ.

"అందంగానే వుంటుంది" అర్థంగాక అంది మంజూష.

"నేను అడిగింది అందం గురించికాదు స్వభావం గురించి."

"మంచిదే. డబ్బుదగ్గరమాత్రం చాలా ఖచ్చితంగా వుంటుంది."

"ఆమెకు తెలుసా నువ్వు అమ్మాయివని?"

"తెలీదు."

"ఐ.సీ."

అంతలో కాఫీలు తీసుకువచ్చింది లీలావతి. తల్లిని పరిచయంచేసింది జయంత్‌కు.

"నమస్కారమమ్మా" వినయంగా అన్నాడు జయంత్.

"నమస్కారం బాబు."

"ఆయనెవరో తెలుసా అమ్మా. ఈ నగరంలోనే పెద్ద ఆఫీసరు" నవ్వుతూ తల్లికి చెప్పింది మంజూష.

"అలాగా"

"ఆయన బ్రతికుండగా పెద్దపెద్దవాళ్ళంతా మా ఇంటికివచ్చేవారు బాబూ రకరకాల పనుల కోసం. యిప్పుడు ఎవ్వరూ రావటంలేదు" నిరాశగా చెప్పింది ఆమె.

"అమ్మా!" వారించింది మంజూష.

"అపటం ఎందుకు వారిని. చెప్పనివ్వు."

"ఆత్మీయంగా మాట్లాడితే మా అమ్మ ఏమీ దాచుకోలేదు సార్" నవ్వుతూ చెప్పింది.

"నీలాగా" అంటూ పోయిగా నవ్వాడు జయంత్.

"బాబూ మీరు పెద్ద ఆఫీసరు కదా. మా వారి తాలూకు డబ్బు రాకుండా ఆగిపోయింది. కాస్త మీరైనా సహాయంచెయ్యకూడదు" దీనంగా అడిగింది లీలావతి.

"తప్పకుండా చేస్తానమ్మా" నిజాయితీగా అన్నాడు జయంత్.

"చాలా సంతోషంబాబూ. ఆ డబ్బు చేతికందితే దీనికి పెళ్ళిచేస్తాను."

"తప్పకుండా వస్తుందండీ. మీరేం దిగులు పడవద్దు."

"అలాగే నాయనా" ఆశగా అంది.

"మరి వెళ్ళయితే ఆటో నడపటం మానేస్తావా?" కొంటెగా అడిగాడు మంజూషవైపు చూస్తూ.

కళ్ళతో వారించింది మంజూష ఆ విషయం మాట్లాడవద్దు అన్నట్లు. ఆ క్షణమే తెలిసింది జయంత్‌కు కళ్ళతో ఎలా మాట్లాడవచ్చో.

అతని హృదయం జల్లుమంది ఆమె చూపుల తాకిడికి.

"ఆటో నడపటం ఏమిటి?" అర్థంకాక అడిగింది లీలావతి.

"అయితే మీకీ విషయం తెలీదా!" అడిగాడు జయంత్.

"ఏ విషయం?" గాభరాగా అంది ఆమె.

"మీ అమ్మాయి ఆటో నడుపుతోంది మగ వేషంలో."

"ఆ!" ఒక్కసారిగా నోరు తెరచింది ఆమె బాధగా. మరుక్షణం ఆమె కళ్ళు వర్షించాయి. ఆపుకోలేకపోయింది ఆవేదన ఆమె.

వివర్ణమైంది జయంత్ ముఖం. ఆ దృశ్యం చూసి అనవసరంగా చెప్పానా అనుకున్నాడు. బాధగా చూశాడు ఆమెవైపు.

"ఏమ్మా ఆయన చెప్పింది నిజమేనా?" అడిగింది లీలావతి కూతుర్ని.

తల వూపింది మంజూష మౌనంగా అవును అన్నట్లు.

"ఎందుకమ్మా ఎందుకింత కష్టపడుతున్నావు? నాకోసమే కదా" అడిగింది లీలావతి కన్నీళ్ళు జలజలా రాలుతుండగా.

(ఇంకా వుంది)

కాంగ్రెస్ వైఫల్యం

భూపతిరాజు విమర్శ

ఏలూరు, ఏప్రిల్ 3 : గత పదహారు నెలలుగా రాష్ట్రంలో సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రద్దు అయిన లోక్‌సభకు నర్సాపురంనుండి ప్రాతినిధ్యం వహించిన తెలుగుదేశం ఎం.పి. శ్రీ భూపతిరాజు విజయకుమార్‌రాజు తీవ్రంగా విమర్శించారు.

శ్రీ రాజు ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులు అనేక కష్టనష్టాలకు గురైయ్యారన్నారు. సహకార సంఘాలకు సకాలంలో చెల్లించిన ఋణాలపై రైతులకు ఇచ్చే ఐదు శాతం వడ్డీ రాయితీని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది.

ఏడు వందల కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకు సహాయంతో తలపెట్టిన వరద పనులు పనుల సీజన్ ప్రారంభమై సగంకాలం గడచిపోయినా ఇంతవరకు చేపట్టడం జరుగలేదు. మెట్ట రైతులకు నామమాత్రమ్ ధరకు విద్యుత్‌కు తెలుగుదేశం ప్రభుత్వం సరఫరా చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు.

నర్సాపురం పార్లమెంటరీ స్థానానికి తెలుగుదేశం అభ్యర్థిగా తిరిగి పోటీ చేస్తున్న శ్రీ భూపతిరాజు విజయకుమార్‌రాజు, తనపై కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ దానరి నారాయణరావు పోటీ చేస్తే ఎలా వుంటుంది అన్న ప్రశ్నకు బదులు చెబుతూ వ్యక్తులకంటె, పార్టీ విధానాలే రేపటి ఎన్నికల్లో ప్రాధాన్యత వహిస్తాయన్నారు.

అన్ని రంగాలలోను తిరోగమనం లోవున్న కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా, సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేస్తున్నదన్నారు.

కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ.లు, నియోజకవర్గాలను వదిలివేసి ఎక్కువ కాలం రాజధానిలోనే పదవులకోసం కాలం గడుపుతున్నారని వ్యాఖ్యానించారు.

ఈ పదహారు నెలల కాలంలో కాంగ్రెస్‌పార్టీ ఏ పని చేయకపోవడంతో, ఎం. ఎల్. ఏ లు ఏముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు.

పదవేలలోపు సహకార ఋణాలు రద్దు, మండల కమిషన్ నివేదిక అమలు వగైరా ఎన్నికల వాగ్దానాలను నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం అమలు పర్చిందన్నారు. (వి)

ఖమ్మంసీటు 'దేశం'కు కేటాయించాలి: కోనేరు

పాల్వంచ, ఏప్రిల్ 3:: (నవవార్త) : మే నెలలో జరుగనున్న పార్లమెంటు మధ్యంతర ఎన్నికలలో ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని తెలుగుదేశం పార్టీకి కేటాయించాలని మాజీ మంత్రి శ్రీ కోనేరు నాగేశ్వరరావు కోరారు.

స్థానిక టి ఎన్.టి.యు.సి. కార్యాలయంలో జరిగిన తెలుగుదేశం పార్టీ విస్తృత సమావేశంలో శ్రీ కోనేరు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల కన్నా ముందుగా రాష్ట్రంలో సింగిల్ విండో ఎన్నికలు జరుగుతున్నందువల్ల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి గత సంవత్సర కాలం నుండి కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో వివిధ బలహీన వర్గాల ప్రజలపై జరుగుతున్న దాడులను, ప్రజా సంక్షేమం కోసం అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షలతో రద్దుచేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న విధానాలను ప్రజలకు తెలియజెప్పి తద్వారా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, విజయానికి కృషిచేయవలసిందిగా శ్రీ కోనేరు నాగేశ్వరరావు కార్యకర్తలను కోరారు.

అదే విధంగా పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా కార్యకర్తలు అప్రమత్తతతో వ్యవహరించి కాంగ్రెస్ నాయకుల కుయుక్తులను త్రిప్పికొట్టాలనిందిగా శ్రీ కోనేరు ప్రజలను కోరారు

ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని తెలుగుదేశం పార్టీకి కేటాయించాలని కోరుతూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశంలో తెలుగునాడు విద్యుత్ కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పోటు కృష్ణమూర్తి, జిల్లా తెలుగు మహిళా కన్వీనర్ శ్రీమతి కె. జయలక్ష్మి, తెలుగుదేశం పట్టణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ కిలారు నాగేశ్వరరావు, శ్రీ ఆలేటి రామనర్సయ్య, కార్యవర్గ సభ్యుడు శ్రీ ఎం.డి. అతహర్ పాష తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణులకు ఉచిత వైద్య సేవలు

ఏలూరు, : ఏప్రిల్ 3: ఇండియన్ మెడికల్ అసోసియేషన్, కైకలూరు శాఖ ఆధ్వర్యములో ఆదివారం కైకలూరులో కొల్లేరు బేసిన్ గ్రామీణ ప్రజలకు నిర్దేశించిన ఉచిత నేత్ర వైద్య శిబిరమును ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కైకలూరు సి. ఐ. ఆఫ్ పోలీసు శ్రీ యం. కృష్ణమూర్తి ప్రారంభించారు. ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టరు కె. వెంకటేశ్వరరావు, డా. మధుసూదనరావు, డా. అరుణ, డా. కె. వెంకట్రావు, డా. పి. విజయభాస్కర రెడ్డి, డాక్టరు వి. హేమచంద్రలు ఈ శిబిరంలో కొల్లేరు పరిసర గ్రామీణులను సుమారు 500 మందిని పరీక్షలు చేసి సుమారు 200 మందికి మందులు పంపిణీ చేసారు. వీరిలో 20 మందిని శుక్లముల ఆపరేషన్‌లకు ఎంపిక చేసారు.

పరీక్షల అనంతరము జరిగిన సభకు కైకలూరు మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ యం. జగన్‌మోహన్ విచ్చేసి ఈ క్యాంపు విజయానికి తోడ్పడిన డాక్టర్లకు పంచాయతీ ప్రసిడెంటు శ్రీ గొట్టాపు దక్షిణామూర్తి, శ్రీ యన్. రామకృష్ణారావులను కైకలూరులో మరిన్ని వైద్య సేవలు అందచేయాలని కోరారు. చివరగా ఐ. యం ఏ. అధ్యక్షులు డాక్టరు మాగంటి పూర్ణచంద్రరావు వందన సమర్పణ చేసారు. (వి)

విద్యాభవన్ స్టాఫ్ క్వార్టర్సుకు శంకుస్థాపన

భీమవరం, ఏప్రిల్ 3: (నవవార్త) : భారతీయ విద్యాభవన్ స్టాఫ్ క్వార్టర్సుకు రాజ్యసభ సభ్యుడు మెంటే పద్మనాభం శంకుస్థాపన చేశారు.

భారతీయ విద్యాభవన్ వైస్ చైర్మన్ కురుశేటి సత్యనారాయణ మూర్తి మెంటే పద్మనాభంను నూతన వస్త్రాలతో సత్కరించారు. విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను నేర్చుకోవాలని భారతీయ విద్యాభవన్ పబ్లిక్ స్కూలుకు మంచి పేరు సంపాదించాలని కోరారు.

భారతీయ విద్యా భవన్ ప్రిన్సిపాల్ జి. యస్. యన్ వేగి మాట్లాడుతూ మెంటే పద్మనాభం పదవియున్నా లేకపోయినా ఈ విద్యాసంస్థ పురోభివృద్ధికి చేస్తున్న సేవలను కొనియాడారు

భారతీయ విద్యాభవన్ ట్రెజరర్ ఉద్దరాజు విశ్వనాథరాజు మాట్లాడుతూ స్టాఫ్ క్వార్టర్సు శంకుస్థాపన ప్రారంభోత్సవానికి విచ్చేసిన మెంటే పద్మనాభంకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు.

గుంటూరు ఆంధ్రా ముస్లిం కళాశాల భవన సముదాయంకు శంకుస్థాపనచేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి.

పశ్చిమగోదావరిలోఎఫ్.సి.ఐ. ధాన్యంకొనుగోలు కేంద్రాలు

భీమవరం, ఏప్రిల్ 3: (నవవార్త) : ప. గో. జిల్లాలో ఎఫ్. సి. ఐ. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లుగా డిస్ట్రిక్టు మేనేజర్ సయ్యద్ ఓస్మాన్ తెలియజేశారు.

జిల్లాలో 16 కేంద్రాలు ఏలూరు, ఆకివీడు, భీమవరం, తాడేపల్లిగూడెం, ఇరగవరం, కాగుపాడు, పెనుమంట్ర, పెనుగొండ, అత్తిలి, పెన్నాడ అగ్రహారం, పచ్చపురి, మొగల్తూరు, పాలకొల్లు, నిడదవోలు, గణపవరం-గతంలో రైతులు ఎఫ్. సి. ఐ.కి ధాన్యం తీసుకొని వెళ్ళి అమ్మేవారు. ఇప్పుడు ఎఫ్. సి. ఐ. అధికారులు రైతుల కళ్ళాలవద్దకు నేరుగా వెళ్ళి ధాన్యం శాంపిల్సు తీసుకొని, అచ్చటనే పరీక్షచేసి, ఖరీదు చేస్తారని సయ్యద్ ఓస్మాన్ తెలియజేశారు.

ఎఫ్. సి. ఐ. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సంచులు నష్టయ్ చేస్తారు. ప్రభుత్వం నిర్ణయించిన రేట్లు కంటే తక్కువకు అమ్ముకోరాదని, ఎఫ్. సి. ఐ కేంద్రానికి రైతులు తమ ధాన్యం అమ్మి లాభం పొందాలని కోరారు.

ఇప్పటికే జిల్లాలో కరపత్రాలద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలుగూర్చి ప్రజల్లో, రైతుల్లో ప్రచారం చేయడం జరిగిందన్నారు.

భీమవరం డిపోకు చెందిన అసిస్టెంటు మేనేజర్, క్వాలిటీ కంట్రోలర్ ఎన్. సత్యనారాయణరావు, పెన్నాడకు చెందిన ఇస్మాయేలు మరియు భాస్కరన్, భీమవరం ఏరియాలో ప్రచారం చేస్తున్నారు జిల్లా కలెక్టర్ భారత ఆహార సంస్థను మరిన్ని కేంద్రాలు తెరవాలని కోరితే అదనంగా సెట్టుటకు తాము సిద్ధంగా యున్నాం అని డిస్ట్రిక్టు మేనేజర్ ఎఫ్. సి. ఐ. సయ్యద్ ఓస్మాన్ తెలియజేశారు.

అనకాపల్లి శ్రీ నూకాంబికకు నిత్యపూజలు

అనకాపల్లి, ఏప్రిల్ 3: (నవవార్త): స్థానిక శ్రీ నూకాంబికా దేవస్థానానికి స్వంత స్థలం లేనందున అమ్మవారి పేరున స్థలం కొంటామని కొత్తగా ఎన్నికైన చైర్మన్ శ్రీ పీలా వెంకట జగ్గారావు తెలిపారు. అమ్మవారి గుడి చుట్టూ ఉన్న స్థలాన్ని కొని అందులో కొంత భాగాన్ని పూలతోటకు వినియోగిస్తామని, మిగిలిన భాగాన్ని యాత్రికులు వంట చేసుకునేందుకు షెల్టర్ ఏర్పాటు చేస్తామని శ్రీ జగ్గారావు అన్నారు. ఇంతవరకూ అమ్మవారికి నిత్యపూజలు జరగటంలేదని ఆయన అంటూ ఇటువైపు నుండి నిత్యపూజల కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు చెబుతూ ఆలయ అభివృద్ధే తన ధ్యేయమని చైర్మన్ తెలిపారు.

ఇటీవల జరిగిన అమ్మవారి జాతర సందర్భంగా. 50 వేల రూపాయల ఆదాయం వచ్చిందని కార్యనిర్వహణాధికారి శ్రీ కడలి బాబూరావు తెలిపారు. శ్రీ పీలా జగ్గారావు చైర్మన్‌గా, శ్రీయుతులు విల్లూరి కోగినాయుడు, గ్రంధి రామారావు, ఎర్రా జాన్ బాబు, విల్లూరి జగ్గప్పారావు, పొలమర శెట్టి విశ్వనాథం, శ్రీమతి భమిడిపాటి సూర్యకాంతం ట్రస్టీలుగా వ్యవహరిస్తారని శ్రీ బాబూరావు తెలిపారు.

బాల్‌బ్యాడ్‌మెంటన్ టోర్నమెంట్సు

కొవ్వూరు, ఏప్రిల్ 3: (నవవార్త) : శ్రీ కుంటముక్కల కృష్ణారావు మెమోరియల్ ఇన్విటేషను బాల్ బ్యాడ్‌మెంటన్ టోర్నమెంట్సు గతనెల 29వ తేదీ నుంచి 31వ తేదీవరకు కొవ్వూరు తాలూకాఫీసు ఆవరణలో కొవ్వూరు పట్టణ బాల్ బ్యాడ్‌మెంటెన్ కమిటీ అధ్యక్షులు శ్రీ బాలదారి బాబాజీ ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

నేటి యువత క్రీడలవల్ల ఆనక్తిని పెంపొందించుకోవాలని కొవ్వూరు మున్సిపల్ చైర్మన్ శ్రీ కె. శివరామకృష్ణ ప్రసాద్ కొవ్వూరులో జరుగుతున్న బాల్ బ్యాడ్‌మెంటన్ పోటీలు ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అన్నారు.

కమిటీ అధ్యక్షులు శ్రీ బాలదారి బాబాజీ అధ్యక్షతవహిస్తూ కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాలనుంచి 8 టీములు ఈ పోటీలలో పాల్గొన్నాయని చెప్పారు.

ఈ పోటీలో రెడ్డి పైర్సు మొదటి బహుమతిని గెలుపొందగా, రెండవ బహుమతి రాజా పైర్స్, మూడవ బహుమతి నాయుడు పైర్స్ గెలుపొందారు.

శ్రీ పాశం విశ్వేశ్వరరావుకు ప్రత్యేక బహుమతిని గోల్డ్ స్పాట్ మెడలును బహుకరించారు. శ్రీ యం. డి. రాజుకు కూడా ప్రత్యేక బహుమతిని బహూకరించారు. ఈ బహుమతులను సీనియర్ ఆటగాడు శ్రీ బాలదారి రాఘవులు బహూకరించారు.

జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ మహమ్మద్ రఫీయుల్లాబేగ్, కొవ్వూరు ప్రభుత్వ ఆస్పత్రి డాక్టరు డా. ఆర్. శ్రీనివాస్, కొవ్వూరు మున్సిపల్ చైర్మన్ శ్రీ కె. శివరామకృష్ణప్రసాద్ విజేతలకు బహుమతులను అందజేసారు.

కొవ్వూరు ప్రభుత్వ ఆస్పత్రి డివ్యూటీ సివిల్ సర్జన్ డా. పి. నరసింహమూర్తి క్రీడలను మొదటిరోజున ప్రారంభించారు.

శ్రీ పి. సుధాకర్ స్వాగతం పల్కారు.

కొవ్వూరు పట్టణ బాల్ బ్యాట్ మెంటన్ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు శ్రీ బాలదారి బాబాజీ నేతృత్వంలో పోటీలకు విచ్చేసిన క్రీడాకారులకు చక్కని ఏర్పాట్లు గావించారు.

పోడూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. హెచ్. వి. నరసింహరాజు పదవీ విరమణ సందర్భంగా ఆయనను నూతన వస్త్రాలతో సత్కరిస్తున్న కవిటం గ్రామ మాజీ సర్పంచ్ మరియు పోడూరు మండలం తెలుగుదేశం నాయకులు శ్రీ కర్రి వెంకటరెడ్డిలను చిత్రంలో చూడవచ్చు.

ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయుడు

పాలకొల్లు, ఏప్రిల్ 3: (నవవార్త) : జిల్లా స్థాయిలో ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్ది విద్యార్థులలో ఉన్నత ప్రమాణాలకోసం నిరంతరం పాటుపడిన కల్నల్ డి. యస్. రాజు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. హెచ్. వి. నరసింహరాజు ఉపాధ్యాయులోకానికి ఆదర్శప్రాయులని పోడూరు సమితి మాజీ అధ్యక్షులు శ్రీ ఆర్. సూర్యనారాయణరాజు (తాతరాజు) ఉద్బోధించారు. శ్రీ బి. హెచ్. వి. నరశింహరాజు పదవీ విరమణ సందర్భంగా శనివారంనాడు జరిగిన సన్మాన సభలో శ్రీ తాతరాజు ముఖ్య అతిథిగా పాల్గొంటూ ప్రసంగించారు.

పోడూరు గ్రామ సర్పంచ్ శ్రీ ఆర్. సుబ్బరాజు, శ్రీ జి. సత్యనారాయణ, తల్లితండ్రుల సంఘాధ్యక్షులు శ్రీ కె. బాపిరాజు ప్రసంగించారు.

పదవీ విరమణ చేసిన శ్రీ నరశింహరాజును శ్రీ తాతరాజు దుశ్శాలువతో సన్మానించగా, కవిటం గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ కర్రి వెంకటరెడ్డి నూతన వస్త్రాలతో సత్కరించారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు మరియు ప్యాప్టో శకటరీ జనరల్ శ్రీ డి. సత్యనారాయణరాజు, హైస్కూలు ఉపాధ్యాయ కార్యదర్శి శ్రీ సూర్యనారాయణరాజు, మినిమించిలిపాడు గ్రామ సర్పంచ్ శ్రీ బోళ్ళ సుబ్బారావు, పేడంగి సర్పంచ్ శ్రీ కొట్టు మూలయ్య, కొమ్ముచిక్కాల సర్పంచ్ శ్రీ జి. సూర్యనారాయణరాజు, కవిటం, సహకార బ్యాంకు మాజీ అధ్యక్షులు శ్రీ యం. కాశీ విశ్వేశ్వరరెడ్డి, పోడూరు పాలిటెక్నిక్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. రఘురామరాజు ప్రభృతులు, ఈ కార్యక్రమంలో పాల్గొని సన్మాన కర్త కృషిని వివరించారు.

ఎన్. వి. యూనివర్శిటీ ప్రాంగణంలోని శ్రీనివాసా అడిటోరియంలో శనివారం జరిగిన పాశ్చాత్య పరిశోధనాసంస్థ స్వర్ణోత్సవాల సందర్భంగా ప్రచురించిన గ్రంథంను ఆవిష్కరిస్తున్న ఉపరాష్ట్రపతి శ్రీ శంకర్‌దయాళ్ శర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి కుతూహలమ్మ తదితరులు.

ఆంధ్రపత్రిక
కవులంతా ఒకటై కలిసి పనిచేస్తే కలదు సుఖం
స్థాపకులు : కీ॥శే॥ కొండా వెంకటప్పయ్య

హింసా కంసవిహారం

హింతక మురాల ఉక్కు పిడికిట్లో విలవిల లాడుతున్న విజయవాడ నగరం నాగరిక ప్రపంచానికే నగుబాటు కలిగిస్తున్నది. మానవ సంస్కారానికి మాయని మచ్చగా రూపిస్తున్నది. హత్యలు నిత్యకృత్యమై వారానికి మూడు బంద్‌లు ఆరు హర్తాళ్‌లతో పురవీధులు ప్రేతకళల నీనుతున్నాయి.

రౌడీలు, రౌడీలు చంపుకొని రక్తహోళి జరుపుకోవడం వేరు-అల్లరి గుంపులు, హింతక మూకలు ప్రశాంత జనజీవనం మీద పడి బీభత్స నాట్యం చేయడం వేరు. ఒక హింసాకాండుడు మరొక హింత కాగ్గేసరుడి తలనరకడం వేరు. బరి మీది హింతకులు ఊరు మీదపడి అమాయక ప్రజల ఉసురు తీయడం వేరు. విజయవాడలో పరిస్థితి ప్రత్యక్ష శిబిరాలకు చెందిన దౌర్జన్యకారుల మధ్య ఘర్షణలు, హత్యలు, ప్రతిహత్యల స్థాయినిదాటి చట్టబద్ధ జీవనం గడిపే సాధారణ ప్రజానీకం తలలు బరికోరే స్థితికి చేరుకున్నది. ఎప్పుడు ఏ ముష్కరుడు ఏ చిన్న సాకుచూపి ఎవరి ప్రాణం మీదికి వస్తాడో, ఎప్పుడు ఏ అల్లరి గుంపు ఏ వీధిలో ఏ క్రూరవిధికి పాల్పడి ఎంత రక్తం కొలుచుకుపోతుందో తెలియని ప్రళయ భయానక వాతావరణం విజయవాడను ఆవరించింది.

హింతకులు ఏ పాపమూ ఎరుగని ఓ బాలుడిని బలి తీసుకున్న దురాగత దుర్ఘటన విజయవాడలో ఎరాకాష్ఠకు చేరిన నెత్తుటి కూడు రాజకీయాలకు, వృత్తిగత హింతక క్రీడకు ప్రజల నిదర్శనం. ఆ బాలుడెవరు, ఏ మతస్థుడు, ఏ కులస్థుడు అనే అనాగరిక ప్రవక్తికి చోటివ్వకుండా మానవత్వమున్న ప్రతి పౌరుడూ గుండె కోతకు గురైనాడు. స్త్రీ, బాల, వృద్ధులకు కూడా రక్షణలేని కసాయికాండ వట్ల నగరవాసులు భయాందోళనలు చెందుతున్నారు. గొడవ జరుగుతున్నదని పోలీసులకు ఫోన్ చేయడానికి ఉరికిన నేరానికి నవ నవలాడుతూ మూరేళ్లు బతకవలసిన ఒక నిండు జీవితాన్ని నిర్దాక్షిణ్యంగా నరికి పారేసిన అమానుషత్వం పురప్రజలను భయకంపితులను చేసింది.

గూండా గుంపులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడమే గాక, చట్టం రక్షణ కోసం నరుగెత్తేవారి కుత్తుకలను కూడా బలి తీసుకుంటున్నారు. నడివీధిలో ముక్కువచ్చులారని బాలుని వధ ఒక వంక ప్రజలను భయోత్పాతులను చేయగా అనంతరం జరిగిన పోలీసు కాల్పులు మరొక వంక పౌరులకు వణుకు పుట్టించాయి. ఎకాఎకీ కాల్పులు జరపకుండా లాఠీచార్జి, బాష్పావాయువు ప్రయోగం వంటి చర్యల ద్వారా పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చి ఉండవలసింది. నేర్పుగా వ్యవహరించడం చేతకాకనో, లేక విధిలేకనో ఎందువల్ల జనంపై కాల్పులు జరపవలసి వచ్చిందో సమాధానం చెప్పకోవలసిన బాధ్యత పోలీసులపై ఉన్నది. దాని నిజానిజాలు విగ్గు తేలించడానికి తగిన దర్యాప్తు జరిపించవలసిన అవసరమూ ఉన్నది. ఎన్‌కౌంటర్లలో విని యోగించినంత విచ్చలవిడిగా నిరాయుధ జనంపై తుపాకులు ప్రయోగించ రాదనే పరిజ్ఞానాన్ని పోలీసులకు కలిగించవలసి ఉన్నది.

విజయవాడలో కొన్ని ప్రాంతాలు కొన్ని పార్టీలకు లేదా మురాలకు చెందిన గూండా సమాట్టుల ఏలుబడిలో ఉన్నాయనేది కాదనరాని చేదు వాస్తవం. రాజకీయాలలో రాణిస్తున్నవారు, రాణించాలని ఉవ్విళ్ళూరే వారూ సొంతంగా గూండా దళాలను పోషిస్తుండడం కొత్తకాదు. ఇది ఈ మధ్య విపరీత స్థాయికి చేరుకున్నట్లు కనిపిస్తున్నది. అయా మురాల సొంత కందకావర సైన్యాలతో బాటు కిరాయి గూండా గుంపులు కూడా తయారైనట్లు భావించవలసి వస్తున్నది. ఎవరు ఏ స్థాయిలో ఏ హత్య, మరే అల్లరి జరిపించాలనుకున్నా తమను ఆశ్రయించి తాము కోరినంత అర్పించుకుంటారనే అమ్ముకవు అహంకారంతో ఈ గుంపులు విర్రవీగుతున్నాయనిపిస్తున్నది. ఈ నానారకాల ముష్కర మురాల అడ్డనులు, అచూకీ పోలీసులకు తెలియనికావు. వారిని ఎట్టి బంధించి వారి పీచమణచడం పోలీసులకు అలవికాని పనికాదు. అయితే ప్రాబల్యం గల రాజకీయ పార్టీల, వాటి నాయకుల తోడ్పాటు పోలీసుల విధినిర్వహణకు ప్రతిబంధకంగా పరిణమించడం సహజం.

పాతబస్తీ దుర్ఘటన సందర్భంగా దాదాపు నగరంలోని అన్ని రాజకీయ పక్షాలవారూ కదిలి శాంతి విన్నపాలు చేయడం హర్షించదగిన అంశమే. నగర పోలీసు కమీషనర్ సమక్షంలో అఖిలపక్ష శాంతి సంఘం ఏర్పాటు కూడా సంతోషదాయకమే. అయితే ఇవన్నీ కంటి తుడుపు చర్యలే అంటే వారికి కంటగింపు కావచ్చు. కాని అది మూమ్మాటికీ వాస్తవం. రాజకీయ పక్షాలు స్వయంగా తామే గూండాలకు గూడారాలు వేసి గొడుగు పడుతున్నంత కాలం ఈ హింసా సంస్కృతి అంతం కాదు. సరికదా మరింతగా ప్రబలిపోతుంది. ఉద్యోగం సద్యోగం లేని యువకులు అసంతృప్తికి అశాంతికి గురై ఏదో ఒక రాజకీయ గూండా ముఠాలో చేరి మీసాలు మెలివేస్తున్నారు. సరదాగా జేబులో చురకత్తులు పెట్టుకొని తిరుగుతున్నారు. నిషాలో నిగ్రహం కోల్పోయి వీధుల్లో వీరంగం వేస్తున్నారు. సామాజిక స్పృహ, చైతన్యం లేని ఇటువంటి యువశక్తిని రాజకీయ వర్గాలు స్వీయ ప్రయోజనాలకు వినియోగించుకుంటున్నారు. రాజకీయ పక్షాలు గూండాలను చేరదీసి, పెంచి పోషించే పాపిష్ఠి విధిని విడనాడితే గాని విజయవాడ జనజీవనానికి హింసా కబందుల కౌగిలి నుంచి విముక్తి లభించదు.

హత్యలకు నిరసనగా బలవంతపు బంద్‌లు జరిపించి పనికి పేరు మోసిన రాజకీయ పక్షాలు, వాటి అనుగణాలు పాల్పడుతున్నారు. దీనివల్ల వ్యాపారాలకు వ్యవహారాలకు అంతరాయం కలిగి నగర జీవనం తరచూ స్తంభించిపోతున్నది. బలవంతంగా దుకాణాలు మూయించి బంద్‌లు జరిపించే పనికి గూండాలు అవసరమౌతారు. ఆ విధంగా పార్టీలు దౌర్జన్యవాదాన్ని ఆశ్రయించవలసి వస్తున్నది. అలా రంగప్రవేశం చేసే గూండాలు వ్యాపారుల మీద బడి దొరికినంత దోచుకుంటున్నారు. అదే గూండాలు కొన్నాళ్లకు చోటా రాజకీయ నాయకులై మీసాలకు సంపెంగ నూనె రాస్తున్నారు. అసెంబ్లీకి టిక్కెట్లు అడుగుతున్నారు. రాజకీయం, గూండాయిజం పడుగు పేకల్లా వెలసి వర్ధిల్లుతున్నాయి. ఇలాంటి విపత్తు వచ్చినప్పుడల్లా శాంతి విన్నపాలు చేసి ధర్మపన్నాసాలు పలకడం వల్ల ఫలితం లేదు. రాజకీయ పార్టీలు, వాటి నాయకులు చిత్తశుద్ధితో ఆత్మపరిశోధన చేసుకొని కసాయిముఠాలను వెలివేయాలి. అప్పుడే నిజమైన శాంతి లభిస్తుంది. లేనిపక్షంలో సామాజిక శాంతిని తరచూ భగ్నం చేస్తున్న పాపాన్ని రాజకీయ నాయకులు, పోలీసులే మూటగట్టుకోవలసి వుంటుంది. సామాన్య ప్రజానీకం ఆత్మరక్షణ కోసం సాయుధులు కాక తప్పని దుస్థితి దాపురిస్తుంది. వసిబాలలు కూడా ఒక చెత్తో వలక, బలవం ఇంకో చెత్తో వదునైన కత్తి పట్టుకొని పాఠశాలకు వెళ్లవలసిన అగత్యం కలుగుతుంది.

సోవియట్ ప్రజల తీర్పు

సోవియట్ యూనియన్ నుంచీ విడిపోయి స్వతంత్రంగా ఉంటామని 15 రిపబ్లిక్కుల్లో 6 రిపబ్లిక్కుల - లాత్వియా, లిథువేనియా, ఎస్తోనియా, జార్జియా, అజర్‌బైజాన్, మల్దావియా - నాయకులు యిటీవలి కాలంలో భీష్మించుకుని కూచున్నారు రాజ్యాంగ చట్టప్రకారం యూనియన్ నుంచీ విడిపోయే హక్కు, అందులో చేరే హక్కు ఉన్నమాట నిజమే. కానీ, సోవియట్ యూనియన్ సమగ్రతను కాపాడడానికి అధ్యక్షుడు గొర్బచేవ్ శత విధాలా ప్రయత్నించారు. విడిపోతామని ప్రకటించిన రిపబ్లిక్కుల నాయకులతో చర్చలు, సంప్రతింపులు జరిపారు కానీ, వారు తాము పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు అన్నారు. రిపబ్లిక్కుల నాయకుల అభిప్రాయం యెలా వున్నా, అయా రిపబ్లిక్కుల ప్రజలు నిజంగా విడిపోవాలని కోరుకుంటున్నారా అనే విషయం తెలుసుకొని, తదనుగుణంగా చర్యలు తీసుకోడానికి మార్చి 17వ తేదీన జాతీయ ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఎందుకంటే, ప్రజల అభీష్టాన్ని మన్నించడం తన కర్తవ్యమని అధ్యక్షుడు గొర్బచేవ్ లోగడ చాలాసార్లు నొక్కివక్కాణించారు.

సోవియట్ యూనియన్ యథాస్థితిలో ఉంటుందా లేక చీలిపోతుందా అని ప్రపంచ ప్రజలంతా యీ ప్రజాభిప్రాయ సేకరణ ఫలితాల కోసం వెయ్య కళ్ళతో ఎదురుచూశారు. మార్చి 17 రానే వచ్చింది. ప్రజాభిప్రాయసేకరణ జరిగింది. సోవియట్ ప్రజల్లో అత్యధికశాతం కలిసిఉండడానికే సుముఖంగా ఓటుచేశారు.

సోవియట్ యూనియన్‌లో పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉన్నా, జాతీయ ఘర్షణలు చెలరేగుతున్నా, ఆర్థిక యిబ్బందులు ఎదురౌతున్నా - విడిపోకుండా కలిసి ఉండడానికే ప్రజలు ఎందుకు ఓటుచేశారు? సోవియట్ యూనియన్‌లో, విదేశాల్లో రాజకీయ నిపుణులు అనేక విధాలుగా వ్యాఖ్యానాలు చేశారు. విశ్లేషణలు జరిపారు. కొందరి అభిప్రాయాలు అనుకూలంగా, మరికొందరి అభిప్రాయాలు ప్రతికూలంగా ఉన్నాయి.

"అక్టోబర్ విప్లవానంతరం రూపుగొన్న జాతుల సమైక్యత మూలంగా ప్రజలకు ఒరిగిందేమిటి అనే విషయంపై యీనాడు తీవ్రంగా వాదోపవాదాలు జరుగుతున్నాయి. నిజంగా విమర్శించాల్సిన వాటిని విమర్శిస్తూ, ఖండించాల్సిన వాటిని ఖండిస్తూ, కొన్నేళ్లు తరబడి పేరుకుపోయిన నిజమైన సమస్యలను యెత్తి చూపుతూ ఘాటుగా చర్చ సాగుతున్నప్పుడు మన ప్రజా జీవితంలో సంభవించిన సానుకూలమైన మార్పులు బొత్తిగా శూన్యమని తరచుగా అనేక మంది అంటారు. కానీ, యీ కాలంలో ఒక గొప్ప కర్తవ్యాన్ని సాధించాం" అని ప్రజాభిప్రాయసేకరణ జరగబోయే ముందు ఫిబ్రవరి 6న అధ్యక్షుడు గొర్బచేవ్ తన టి.వి. ప్రసంగంలో పేర్కొన్నారు.

ప్రజాభిప్రాయసేకరణ ఫలితాలు ఒక విషయాన్ని రుజువు చేస్తున్నాయి - రాజకీయ చైతన్యం గల ప్రజలు తమ గత చరిత్రను యెన్నటికీ మరిచిపోరు. ఇలాంటి క్లిష్టసమస్య యెదురైనప్పుడు చరిత్ర నేర్పిన గుణపాఠాలను నెమరువేసుకుంటారు. అందువల్లే ప్రజాభిప్రాయ సేకరణలో సానుకూలఫలితాలు లభించాయి. యివి సందేహవాదుల భ్రమలను పటాపంచలు చేశాయి.

సోవియట్ యూనియన్ సాధించిన విజయాలను ఆకాశానికెత్తుతూ ప్రశంసలు కురిపించడం అసంబద్ధంగా ఉంటుందనే మాట వాస్తవం. కానీ వాటిని కించపర్చడం విజ్ఞతాయుతం కాదు యీ దేశంలోని, విదేశాల్లోని నిరాపేక్షపరులైన విశ్లేషకులు యీ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు 'సోవియట్ సమాజంలోని లోటుపాట్లు ఎంత తీవ్రమైనవి అయినప్పటికీ [యిక్కడ - పాశ్చాత్య దేశాల్లో యిలాగే భావిస్తున్నారు] లది సాధించిన అద్భుత విజయాల ప్రాముఖ్యాన్ని నొక్కి చెప్పాల్సి ఉంది' అని బ్రిటిష్ లేబర్ పార్టీలో ప్రముఖుడు బ్రెయిన్ మే యిటీవల మాస్కో న్యూస్ పత్రిక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. 1930ల నాటికి రష్యా శిథిలావస్థ నుంచీ అతిపెద్ద పారిశ్రామిక దేశాల్లో రెండో స్థానానికి చేరుకుంది. ప్రపంచంలో అరింట ఒక వంతుకుపైగా విస్తీర్ణం గల యీ సువిశాల దేశంలో ఇంత బ్రహ్మాండమైన కర్తవ్యాన్ని నిర్వర్తించడం ఒక సాంకేతిక విజయం, ఒక అనూహ్య విజయం.

బ్రెయిన్ మే చెప్పింది మొత్తంగా సోవియట్ యూనియన్ నిర్బంధ పారిశ్రామికీకరణ గురించి అని భావించవచ్చు సోవియట్ యూనియన్‌లో రష్యన్ సమాఖ్య ఒక భాగం మాత్రమే. ఆర్థిక, సాంస్కృతిక, శాస్త్ర, సాంకేతిక సంబంధమైన వివిధ రంగాల్లో యితర రిపబ్లిక్కులు తనకు దీటుగా నిలిచేందుకు అత్యంత పెద్దది. అత్యంత సాంద్ర జనాభాగలది, అత్యంత అభివృద్ధి చెందినది, అత్యంత సంపన్నవంతమైన సహజవనరులు గలది రష్యన్ సమాఖ్య శాయశక్తులా కృషి చేసింది.

9141 జూన్ 22న జరిగిన జర్మన్ దురాక్రమణ సోవియట్ యూనియన్ శాంతియుతంగా అభివృద్ధిచెందే అవకాశానికి అవరోధం కలిగించింది యీ 'మట్టిదొమ్మ' కొన్ని నెలల్లోనే నేలకూలిపోతుందని అప్పుడు అనేకమంది పాశ్చాత్య విశ్లేషకులు జోస్యంచెప్పారు. కానీ, సోవియట్ యూనియన్ కఠిన పరీక్షలన్నింటికీ తట్టుకొని నిల్చి, తన మిత్రదేశాలతో కలిసి దురాక్రమణసంకెళ్లను తుత్తునియలు చేసింది. బానిసత్వంలో మగ్గిపోబోతున్న, పూర్తిగా అంతరించిపోబోతున్న అనేక దేశాలు తాము విముక్తి పొందినందుకు, అస్తిత్వంలో ఉన్నందుకు సోవియట్ యూనియన్‌కు రుణపడి ఉన్నారు.

యుద్ధకాలంలో (1941-45) సోవియట్ యూనియన్ పదింట ఒక వంతుకుపైగా జనాభాను, మౌలికంగా ఒకవంతు జాతీయ సంపదను కోల్పోయింది. సోవియట్ ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి 50-100 యేళ్ళు పట్టొచ్చునని పాశ్చాత్య దేశాల్లో అనేక మంది భావించారు. కానీ, సోవియట్ సమాజ జీవశక్తిని అంచనా కట్టడంలో యిలాంటి సందేహవాదులు పప్పులో కాలేశారు. అది కేవలం పదేళ్లలోనే తన శక్తిని పుంజుకుంది. అంతేకాదు, యుద్ధపూర్వపు అభివృద్ధి స్థాయిని మించిపోయింది.

యుద్ధ దుష్పరిణామాలన్నిట్నీ శీఘ్రంగా తొలగించలేకపోయిన మాట వాస్తవం వీటిలో కొన్ని ఈనాటికీ కనిపిస్తున్నాయి. ఈలోగా, వీటికి తోడుగా మరికొన్ని సమస్యలు పేరుకుపోతూ వచ్చాయి. వాటిని నిర్లక్ష్యం చేయడం, గుట్టుచప్పుడుగాకుండా ఉంచడం జరిగింది. అవి మరింత తీవ్రతరమయ్యాయి. 1980 ల ప్రారంభంలో ఆర్థిక, పరావరణ, సామాజిక, రాజకీయ రుగ్మతలు దేశానికి ప్రమాదాన్ని సూచించాయి.

1985 ఏప్రిల్‌లో జరిగిన సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ ప్లీనరీ సమావేశంలో పెరిస్ట్రోయికా క్రమం ప్రారంభమైంది ఎంతో కాలంగా పేరుకుపోయిన సమస్యల గురించి ఆత్మ విమర్శనాపూర్వకంగా జరిగిన ప్రగాఢమైన విశ్లేషణ వాటి పరిష్కార మార్గాలను రూపొందించేందుకు తోడ్పడింది. యీనాడు యీ సమస్యల సంఖ్య యింకా - పెరిగింది కాగా, వీటిలో కొన్ని పెరిస్ట్రోయికా కాలంలో తలెత్తాయి అయినా యీ దేశానికి ఎన్నోసార్లు, మరింత అధ్వాన్న పరిస్థితుల్లో ఎదురైన వాటికన్నా యివి తీవ్రతరమైనవని చెప్పలేం.

1917 నాటి విప్లవానంతరం ప్రారంభమైన సాంస్కృతిక విప్లవాన్ని ఒక వ్యూహాస్వర్గ భావనగా విదేశీయులు కొట్టిపారేశారు 1920లో అంతర్యుద్ధం ముగిసేనాటికి, యేడాది పొడుగునా 10-20 మంది విద్యార్థులు ఒకే కులాన్ని, ఒకే పెన్సిల్‌ను, ఒకే నోట్ బుక్‌ను వాడుకోవాల్సిన పరిస్థితి నెలకొని ఉండేది. ఆహారపదార్థాలు, ఇంధనం కొరత, అగ్గిపెట్టెలు, మేకులు, దుస్తులలో సహా పారిశ్రామిక సరకుల కొరత ఉండేది. ఇక, స్టేషనరీ వస్తువుల కొరత సంగతి చెప్పనక్కరలేదు. కానీ, నిరక్షరాస్యతను నిర్మూలించడం అసాధ్యమనీ, ఒకవేళ సాధ్యమైనా, అందుకు దశాబ్దాలుపడుతుందనీ అనేక మంది భావించిన కొన్ని ప్రాంతాలలోబాటు దాదాపు సర్వత్రా అక్షరాస్యతను సాధించడం జరిగింది.

బాల్టిక్ ప్రాంతాలు మొదలుకొని కాకసస్, మధ్యాసియాల వరకూ అన్ని రిపబ్లిక్కుల్లో సోవియట్ ప్రజల బౌద్ధిక, సృజనాత్మక శక్తిసామర్థ్యాలు పెరుగుతూ ఉండడాన్ని హర్షించడం జరిగింది.

"సోవియట్ యూనియన్‌కు అపారమైన వైజ్ఞానిక, సాంస్కృతిక స్రోతలున్నాయి. శక్తివంతమైన యీ సాంస్కృతిక సంపదతో తెగతెంపులు చేసుకోవాలనుకునే వాళ్ళు ఎంతగా నష్టపోతారో మీరు ఊహించుకోగలరు" అని మిఖాయిల్ గొర్బచేవ్ ఫిబ్రవరి 6న సోవియట్ ప్రజలకు గుర్తుచేశారు.

తన ప్రజల కోసం, వారి సమానత సౌభాగ్యాల కోసం ఇంత కృషి జరిపిన దేశం చరిత్రలో మరొకటి కనిపించదు. జాతుల విధానంలో లోటుపాట్లు లేకపోలేదు. ఈ విధానం ఇప్పుడు గత కాలపు అవశేషాలతో పోరాడుతోంది. ప్రస్తుతం యీ విధానంలో మౌలిక ప్రజాతంత్ర పునరుద్ధరణ జరుగుతోంది. త్వరలోనే జాతులు ఘర్షణ పేర్పాటువాదాలు అంతరించక తప్పదనే ఆశాభావం కలుగుతోంది.

పునరుజ్జీవం పొందిన సర్వసత్తాక రిపబ్లిక్కుల సమాఖ్య ఒకటి రూపుదిద్దుకుంటోంది. వాటి ఐక్యతను పరిరక్షించడమనేది ఒక సన్నిహిత బాంధవ్యంగా ప్రగతిని పెంపొందిస్తుంది యీ అనుబంధం వాటిని మరింత పటిష్టం చేస్తుంది. యీ దేశంలో నివసిస్తున్న జాతులన్నిటి ప్రయోజనాలను కాపాడడమే దీని లక్ష్యం. ఈ లక్ష్యంతోనే సోవియట్ ప్రజలు చేయిచేయీ కలిపి సోవియట్ సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారు.

-కేశవ్ గోపాల్

జనఘోష

యుద్ధం ముగిసినా సర్‌ఛార్జి తప్పదా?

గల్ఫ్ సంక్షోభం దృష్ట్యా ఇటీవల బస్సు ఛార్జీలు పెంచిన విషయం విదితమే. విపరీతంగా పెరిగిన బస్సు ఛార్జీలవలన సామాన్యులకు ఎంతో దుర్భరంగా వుంది. సరకుల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. మూడు ధరలు ఆకాశాన్నంటాయి. ఇలాంటి పరిస్థితులలో సామాన్యుడు కనీసం ఒక్కపూటైనా కడుపునిండా తినే అవకాశం కలగటం లేదు. గతంలో బస్సు ఛార్జీలకు ఇప్పటి పెరుగుదల ఛార్జీలకు విపరీతమైన వ్యత్యాసం కనబడుతుంది. సిటీ బస్సుల విషయానికొస్తే వాటి ఛార్జీలు కూడా గతంలో కంటే విపరీతంగా పెరిగాయి. యుద్ధం ఆగిపోయిన దృష్ట్యా గల్ఫ్ సంక్షోభం పేరుతో పెంచిన బస్సు ఛార్జీలను ఇప్పటికైనా తగ్గించే ఆలోచన చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

-ఎల్.ఆర్.ప్రసాద్.
విజయవాడ

లైబ్రేరియన్‌ని వెంటనేనియమించాలి

మంగళగిరి శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్‌ని నియమించడంలో అధికారులు చేస్తున్న జాప్యం వలన అనేక ఇబ్బందులకు గురికావలసి వస్తుంది గత లైబ్రేరియన్ బదిలీకావటంవలన దాదాపు 6 నెలల నుంచి రిఫరెన్సు విభాగాన్ని మూసివేశారు. తత్ఫలితంగా అత్యంత విలువైన పుస్తకాలు నిరుపయోగం కావడమే గాకుండా వివిధ కాంపిటిటివ్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు తీవ్ర నష్టం కలుగుతుంది. కావున అనేక మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని లైబ్రేరియన్‌ని వెంటనే నియమించవలసిందిగా సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

-డి. మహేష్, జె.బుజ్జి,
కొత్త మంగళగిరి

"అస్థిరతకుమారు పేరు -కాంగ్రెస్"

సుస్థిరత కోసం కాంగ్రెస్ పార్టికి ఓటు వేయాలని కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ పిలుపు నివ్వటం హాస్యాస్పదంగా వుంది. నిజానికి కాంగ్రెస్(ఐ)కి పార్లమెంట్‌లో మెజారిటీ ఉన్న సమయంలో కూడా రాష్ట్రాలలో తన పార్టి ప్రభుత్వాలను అస్థిరంగా మార్చింది కాంగ్రెస్ (ఐ) ముఖ్యమంత్రుల పదవీకాలం సగటున కేవలం పదిహేను నెలలు మాత్రమే. రాజీవ్ గాంధి హయాంలో ఏ ఎంత్ర ఒకశాఖను ఎనిమిది నెలలకంటే ఎక్కువ కాలం నిర్వహించలేదు. యిక మన రాష్ట్రం విషయానికొస్తే సంవత్సరమైనా తిరక్కుండానే చెన్నారెడ్డిగారిని అనుమతివాదులు యింటికి సాగనంపారు. యిప్పుడు జనార్దనరెడ్డిగారు ఏ పని చేయాలన్నా, అనుమతి బెడద ఎదుర్కోవలసి వస్తుందన్న భయంతో 'కొయ్యగుర్రం' పాలన చేస్తున్నారు. మరి వారిచ్చే సుస్థిరత నినాదం బూటకం అని ప్రజలకు తెలియని విషయం అనుకుంటే భ్రమపడుతున్నట్లే.

జి. ఆర్కె, హైదరాబాద్.

వాహ్‌వా-ప్రభుత్వమా!

పీపుల్స్‌వార్ వారి 48 గంటల బంద్‌ను విఫలం చేయడానికి ప్రయత్నించినట్లుగా....ప్రయత్నిస్తే జన చైతన్య వేదిక కన్వీనర్‌పై దాడి జరిగేదా?... ఇది ప్రభుత్వ-పోలీస్ యంత్రాంగ వైఫల్యాలను ముమ్మాటికీ... దాడులని-హత్యా ప్రయత్నాలను ఆపలేని-అరికట్టలేని ప్రభుత్వానికిగాని- పోలీస్ యంత్రాంగానికికాని బంద్‌ను విఫలం చేసే నైతిక హక్కు లేదు. చిన్న చిన్న నేరస్థులమీద బండబూతులతో, లారీ ఝుళిపింపులతో విరుచుకు పడతారే... బడా-బడా నేరాలను అదుపు చేయరేమి?- నేరస్థులను పట్టుకోరేమి?... ఏమన్నా జన చైతన్య వేదిక కన్వీనర్ మీద జరిగిన దాడి ఖండించదగినవి. అసలే ఎన్నికల వాతావరణం వాడి వేడిగా ఉంటున్నది. ఇలాంటి తరుణంలో పోలీస్ వ్యవస్థ అప్రమత్తం కాకుంటే అరాజకం ప్రబలే ప్రమాదమున్నది.... అనార్కిజమే ప్రజల సహనానికి ఆఖరి నరిపాద్దు... అందరూ ఆలోచిద్దాం. . శాంతిగా బ్రతకలేమా?...

- మరో ఛార్లెస్,
విజయవాడ-520 002.

'తెలుగు'కు దూరమవుతున్న దూరదర్శన్

హైదరాబాద్ దూరదర్శన్ రోజుకి ఒకసారి తెలుగు వార్తలను ప్రసారం చేస్తున్నారు. ఈ వార్తా ప్రసారం ఏవిధంగాను సరిపోదు. తెలుగు వార్తలను ఉదయం, మధ్యాహ్న సమయాలలో కూడ ప్రసారం చెయ్యాలి. అదివారం ప్రసారం చేస్తున్న తెలుగు సినిమాలను టి.వి. కేంద్రం వారు ప్రతి సినిమాను ఎక్కువగా కట్ చేసి ప్రసారం చేస్తున్నారు ఆ విధంగా కాకుండా (సెన్‌వర్కు కార్యక్రమాల వరకు) 8-30 నిమిషముల వరకు ప్రసారం చేయవలసిందిగా కోరుచున్నాను.

-బి.. చిదంబరరావు,
గుడివాడ.

చిన్న రాష్ట్రాలతో చింతలకు స్వస్తి

భారతీయ జనతాపార్టీ తాను అధికారంలోకి వస్తే చిన్నరాష్ట్రాలను ఏర్పాటుచేస్తానని మళ్ళీ వాగ్దానం చేసింది. బి.జె.పి. ఎన్నికల వాగ్దానాలలో చిన్నరాష్ట్రాల ఏర్పాటే మొదటిది. ఈ వాగ్దానం అసంతృప్తితో రగిలిపోతున్న లక్షలాది ప్రత్యేక రాష్ట్రాల ఉద్యమకారుల్ని ఆకర్షిస్తోంది. దేశం యొక్క అఖండతను సమైక్యతను కోరేపార్టి చిన్నరాష్ట్రాల ఏర్పాటుకు మొగ్గు చూపటం, మిగతా జాతీయపార్టీలన్నిటినీ ఆశ్చర్యంలో ముంచెత్తుతున్నది. భిన్నత్వంలో ఏకత్వాన్ని సునాయాసంగా సాధించే సాధనం చిన్నరాష్ట్రాల ఏర్పాటు అని బి.జె.పి. బాగా గ్రహించింది. చిన్నరాష్ట్రాల వాదాన్ని విపరీతంగా ప్రచారంచేసిన వనంతసాధేను పట్టించుకోలేదుగానీ, వాస్తవానికి ఈ వాగ్దానాన్ని అన్ని పార్టీలకంటే ముందు కాంగ్రెసే చేసివుండాల్సింది. ఎందుకంటే జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబ్దుల్‌కలామ్ ఆజాద్ లాంటివాళ్ళు చిన్నరాష్ట్రాల ఏర్పాటును కాంక్షించారు. అయోధ్య మందిరం-రామాలయం లాంటి మత విషయాలతో నిమిత్తంలేకుండా, ఈనాడు కొత్త రాష్ట్రాలు కోరుకుంటున్నవాళ్ళంతా బి.జె.పి. వాగ్దానంపట్ల సంతోషాన్ని వ్యక్తంచేస్తున్నారు.

12కోట్ల జనాభాతోవున్న ఉత్తరప్రదేశ్ ఒక దేశంగా వున్నట్లయితే ప్రపంచంలో ఆరవ అతి పెద్ద దేశంగా వుండేదని అద్వాని గారన్నారు. దేశమంటే మనుషులే అన్నారు. జనసంఖ్య పెరుగుతున్నది. పెరిగే జనాభాకు తగినట్లుగా పాలనా సదుపాయాలు పెరగాలి. చిన్నరాష్ట్రాల ఏర్పాటువల్ల ఎక్కువమంది గవర్నర్లు, మంత్రులు అయా ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలు దగ్గరలోవుండి మరుకుగా అమలయ్యేలా చూస్తారు. అసెంబ్లీలు, కౌన్సిళ్ళ సంఖ్య పెరుగుతుంది. ఎక్కడి సమస్యలు అక్కడే చర్చకొస్తాయి. రాజ్యాంగంలోని 165, 214, 216 ఆర్టికల్స్ ప్రకారం కొత్తరాష్ట్రాలకు హైకోర్టు, అడ్వొకేట్ జనరల్ కార్యాలయాలు వస్తాయి. రాజధాని నగరాలు చేరువై ప్రజలకు దూరం భారం తగ్గుతాయి. స్థానిక స్వపరిపాలన సిద్ధిస్తుంది. ఉన్నతస్థాయి పరిపాలన చేరువలో దొరుకుతుంది. చిన్నరాష్ట్రాల ఏర్పాటువల్ల దేశం విచ్ఛిన్నమౌతుందనీ, అర్థికంగా అయా రాష్ట్రాలు చితికిపోతాయని కొంతమంది చేసే వాదంలో నిజంలేదు. మండలాల ఏర్పాటువల్ల మన రాష్ట్రం ఏమీ విచ్ఛిన్నం కాలేదు. పరిపాలనలో వేగం, పెరిగింది. ప్రజలకు దూరం భారం తగ్గాయి. మండలాలు రద్దుచేస్తామంటే జనం ఎదురుతిరుగుతున్నారు. అలాగే చిన్నరాష్ట్రాల ఏర్పాటువల్ల అన్ని ప్రాంతాల అవసరాలు తీరి వేర్పాటు ఉద్యమాలు నశిస్తాయి. 1965 నుండి నేటివరకూ ఏర్పడిన 10 రాష్ట్రాలు ఆందోళనలకు తలబగ్గి ఏర్పాటు చేసినవే.

జాతులు, భాష, ప్రాంతీయ అసమానతల ప్రాతిపదికమీద అనేక ఉద్యమాలు యింకా నడుస్తూనేవున్నాయి. జార్ఖండ్, విదర్భ, బోడోలాండ్, సౌరాష్ట్ర, గూర్ఖాలాండ్, బ్యారక్‌లాండ్, ఉత్తరఖండ్, తెలంగాణా, జై ఆంధ్ర, జమ్ము, లడక్, కూర్గు, కొంకణ్ మొదలైన ఉద్యమాలు మనకందరికీ సువిదితమే. చిన్నరాష్ట్రాల అవశ్యకతను ఈ ఉద్యమాలు తెలియజేస్తున్నాయి. పెద్దరాష్ట్రాల్లో అసంతృప్తి పేరుకుపోతోంది. ప్రత్యేకరాష్ట్రాలను ఆయా ప్రాంతాల ప్రజానీకానికి ప్రదానం చెయ్యకుండా దేశ సమగ్రత గురించి భయపడటం, భయపెట్టడం పెర్రితనమే అవుతుంది. కొత్తరాష్ట్రాలు ఏర్పాటుచేయటమంటే దేశాన్ని విభజించటంకాదు. దేశ ప్రజలు తమను తాము మరింత సమర్థంగా, చౌకగా, నాణ్యంగా పరిపాలించుకునే సదుపాయాన్ని కలిగించటం. పరిపాలనా యంత్రాంగాన్ని ఆయా ప్రాంతాల చేరువకు తీసుకెళ్ళటం, తమ ప్రాంతాన్ని అభివృద్ధిచేసుకునే అవకాశం స్థానికులకే కలుగజేయటం, కొత్తరాష్ట్రాలు ప్రజల్లో దేశాభిమానాన్ని పెచ్చిస్తాయి

ఇందువల్ల దేశం విచ్ఛిన్నం కాదు. పైగా కేంద్రం బలపడుతుంది. విపరీతమైన జనబలంతో, వైశాల్య బలంతో కేంద్రాన్ని సవాలుచేసే శక్తి ఏ రాష్ట్రానికీ వుండదు. ఇంకా ఏ రాష్ట్రంలోనైనా రాష్ట్రపతి పాలనవిధిస్తే విశాల ప్రజానీకం యాత నపడటం ఆగిపోతుంది. చిన్నరాష్ట్రాల అసెంబ్లీలు రద్దుఅయినపుడు, త

పూర్ణానంద విలాస్ ధర్మసత్రం

గాంధీనగరం, విజయవాడ-3

తేది: 29-3-1991

టెండరు నోటీసు

పూర్ణానంద ధర్మసత్రమునకు చెందిన ఆస్తులకు ఈ దిగువ నుదహరించిన మరమ్మత్తు పనులు చేపట్టి పూర్తి చేయుటకు సీలువేసిన టెండర్లు పిలువబడుచున్నవి.

వ. నెం.	పని వివరము	అంచనా విలువ రు.	టెండరు షెడ్యూలు ఖరీదు రు.	ధరావత్తు సొమ్ము [ఇ.ఎం.డి.] రు.
1.	బీసెంటు రోడ్డు, యందలి షాపుల మరమ్మత్తులు	12,300/-	54/-	185/-
2.	సత్రము వెనుక భాగమందలి పాడయిపోయిన స్లోరింగ్‌ను తిరిగి బాగుచేయుట.	20,000/-	54/-	300/-
3.	బీసెంటు రోడ్డు యందలి సత్రం మొదటి అంతస్తు [మోడరన్ కేఫ్ లాడ్జి] పై కప్పు తూర్పుభాగమునకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట	20,000/-	54/-	300/-
4.	బీసెంటు రోడ్డు యందలి సత్రం మొదటి అంతస్తు [మోడరన్ కేఫ్ లాడ్జి]పై కప్పు పడమర భాగమునకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	19,500/-	54/-	293/-
5.	బీసెంటు రోడ్డు యందలి సత్రం మొదటి అంతస్తు [మోడరన్ కేఫ్ లాడ్జి] వరండా మరియు ఆర్చీలకు మరమ్మత్తులు చేయుట.	15,400/-	54/-	231/-

టెండరు షెడ్యూళ్ళు ది. 15-4-91 సాయంకాలము 5 గంటల వరకు వంశపారంపర్య ధర్మకర్త పూర్ణానందనివాస్ కార్యాలయము, పూర్ణానందం పేట, విజయవాడ-16 వారి వద్ద నుండి పొందవచ్చును. సీలు వేసిన టెండర్లు 19-4-91వ తేదిన మధ్యాహ్నం 3 గంటలకు స్వీకరించి అదే రోజున టెండరు దారుల సమక్షములో గం. 3-30 ని.లకు తెరువబడును. ధరావత్తు పూర్ణానంద విలాస్ చారిటీస్ పేరున డి.డి. ద్వారా చెల్లించి టెండరుతో సమర్పించవలయును. మరియు తదుపరి ధరావత్తు 1 శాతం అగ్రిమెంటు సమయమున చెల్లించవలయును. ధరావత్తులేని టెండర్లు స్వీకరించబడవు.

ఏ కారణము తెలుపకయే ఏ ఒక్క టెండరును లేదా టెండర్లను తిరస్కరించుటకు వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు వంశపారంపర్య ధర్మకర్తగారికి సర్వహక్కులు ఉన్నవి. పై తెలిపిన వంశపారంపర్య ధర్మకర్తగారి కార్యాలయములో [Telephone No: 73440] వివరములకు సంప్రదించవచ్చును.

[సం.] కౌతా పూర్ణానందము,
వంశపారంపర్య ధర్మకర్త,
పూర్ణానంద విలాస్ ధర్మసత్రం,
విజయవాడ-3

దక్షిణమధ్యరైల్వే

వర్క్స్‌బ్రాంచి, విజయవాడ డివిజన్

బహిరంగ టెండరు నోటీసు

No. SR/DEN/C/BZA/9/91 of 1-4-1991

ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు తేది 9-5-1991 సా. 15-45 గంటల వరకు వేర్వేరు సీల్డు టెండర్లను యీ దిగువ సంతకపుదారునిచే కోరబడుచున్నవి.

వ. నెం.	పని వివరము	సుమారు విలువ	ధరావత్తు సొమ్ము	పూర్తి చేయు కాలము నెలలలో
1.	32/సి/91 గూడూరు - విజయవాడ సెక్షన్ (బ్రాడ్ గేజ్)-బాపట్ల మరియు మూచ వరం స్టేషన్ల మధ్య డవున్ లైనుపై కి.మీ. 361/22 నుండి 370/0 వరకు పారించిపోయిన/ఫర్రేరేడ్ పెట్టె జాయింట్లకు మరామ్మత్తులు.	రు. 158900	రు. 4000	3 నెలలు
2.	33/సి/91 మచ్చిలీపట్నం మరియు చీరాల స్టేషన్ల మధ్య డవున్ లైనుపై కి.మీ. 512.07 నుండి 524.80 వరకు మరియు అప్ లైనుపై కి.మీ. 480.27 నుండి 486, 488.67 నుండి 494 వరకు సిక్యుఆర్ఎస్. సిస్టమ్ ద్వారా పి.ఎన్.సి. స్లీపర్లు వేయు సందర్భములో వివిధ పనులు నిర్వహించుట.	163215	20000	4 నెలలు

సవరణ

బహిరంగ టెండరు నోటీసు No. S. R/DEN/C/BZA/6/91/dt. 13.3.91లోని టెండరు నెం. 24/C/91 ఇటంకు సంబంధించి సుమారు అంచనా విలువను రు. 1348 578/-లకు బదులు రు. 1344600/-లుగా సవరించి చదువుకొనగలరు.

(రెండు అయిటంలు మాత్రమే)

నిర్ణీత టెండరు ఫారములను సెట్టు 1కి రు. 100/-+రు. 6-05 అమ్మకపు పన్ను చెల్లించి నగదు రశీదును దాఖలు చేసుకొని డివిజనల్ రైల్వే మేనేజరు (వర్క్స్), దక్షిణమధ్యరైల్వే, విజయవాడ వారి కార్యాలయము నుండి స్వయముగా గాని లేదా సెట్టు 1కి రు. 125+రు.6-05 అమ్మకపు పన్ను చెల్లించి పోస్టు ద్వారానూ పొందవచ్చును. టెండరు ఫారము ఖరీదును డివిజనల్ క్యాషియర్ (పే) దక్షిణమధ్యరైల్వే, విజయవాడ వారికిగాని లేదా దక్షిణ మధ్య రైల్వేలోని ఏ స్టేషన్ మాస్టరుకైనమా చెల్లించి, నకరు రశీదును టెండరు ఫారములు పరపరా కోసం దాఖలు పరచవలెను. టెండరు ఫారములు యితరులకు మార్చుకొనరాదు మరియు టెండరు ఫారముల ఖరీదు తిరిగి యివ్వబడదు ఈ కార్యాలయములో సరాసరి చెల్లింపులు అంగీకరించబడవు.

పోస్టు ద్వారా టెండరు ఫారములు జారీకి ఆఖరు తేది: 3-5-91
ఖుద్దున టెండరు ఫారములు జారీకి ఆఖరుతేది: 6-5-91
ధరావత్తు సొమ్ము చెల్లించుటకు ఆఖరుతేది: 8-5-91
టెండర్లు దాఖలు చేయు ఆఖరుతేది, సమయం: 9-5-91 సా.15-45 గం.
టెండర్లు తెరచుతేది, సమయం: 9-5-91 సా 16-00 గం.

గమనిక:-

1) తేది 9-5-1991న సెలవు దినముగా ప్రకటించినప్పుడు, టెండర్లు ఆ తదుపరి పనిదినమున తెరువబడును.

2) టెండరర్లు తమ యోగ్యతలు అనగా చెల్లుబాటులో గల శాశ్వత ధరావత్తు సొమ్ము డిపాజిట్, ప్రస్తుత ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేట్, సాల్వెన్సీ సర్టిఫికేట్, అనుభవం సర్టిఫికేట్ అటెస్టెడ్ ఫోటోస్టాట్ కాపీలను టెండరు షెడ్యూలునకు తప్పనిసరిగా జతపరచవలెను. లేని పక్షంలో టెండర్లు ఖచ్చితంగా తిరస్కరించబడును.

3) ఏ కారణం చూపకుండా ఏ టెండరు(ర్లు)నైనమా రద్దు చేయు అధికారం రైల్వేచే రిజర్వు చేసుకొనబడినది.

డివిజనల్ రైల్వే మేనేజరు,
విజయవాడ.

No. B/W.496/I/4/TN/T3/dt. 1-4-1991

విజయకుమార్‌ను, బుల్లి రామయ్యను ఎంపిక చేయాలి

పాలకొల్లు, ఏప్రిల్ 3 (నవవార్త) : పశ్చిమగోదావరి జిల్లాలోని నరసాపురం, ఏలూరు పార్లమెంటు నియోజకవర్గాలలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికలలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎవరు అభ్యర్థులయినా అపజయం పొందుతామని భయపడి కనీసం సంవత్సరానికి రెండు రోజులు అయినా ఈ నియోజకవర్గంలో నివాసం ఉండని వారిని అభ్యర్థులుగా రంగంలో దింపాలనే ప్రయత్నం చేస్తున్నారని పాలకొల్లు పట్టణ కమిటీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి శ్రీ టి. సత్యనారాయణ ఒక పత్రికా ప్రకటనలో వ్యాఖ్యానించారు.

జిల్లాలో నరసాపురం నియోజకవర్గంలో శ్రీ భూపతిరాజు విజయకుమార్‌రాజును, ఏలూరు నియోజకవర్గంలో శ్రీ బోళ్ళ బులిరామయ్యను రాబోయే ఎన్నికలలో అభ్యర్థులుగా నిర్ణయించవలసిందిగా ఆ పార్టీ అధినేత శ్రీ యన్. టి. రామారావును కోరారు.

రాజ్‌పురా 'దండ'ధారి దండావతె

తాను ఏ పార్టీలో ఉండినా, అది లోక్‌సభలో రాజ్‌పురా నియోజకవర్గం గడ్డే తనదే అని చెప్పుకోగలిగిన ధీమంతమూ, సామంతమూ మధుదండావతెకి ఉంది.

1989లో ఆ స్థానం నుండి శ్రీ దండావతె ఐదవసారిగా లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఇప్పుడీ మధ్యంతర ఎన్నికల్లో ఆరోసారి కూడా అక్కడి నుండి ఆయన ఎన్నిక అందరి అంకెల్లోనూ జరిగిపోయినట్లే లెక్క!

1957లో ఏర్పాటు జరిగిన నాటి నుండి ఈ నియోజకవర్గం 'సోషలిస్టు' నియోజకవర్గంగా ఒక ప్రత్యేకతనూ నిలుపుకుంటూ వస్తున్నది. లోక్‌సభలో తన ప్రతినిధులను వీటికీమాటికి మార్చుకునే ఫిరాయింపు కల్చరు దానికిలేదు. అది నమ్మి ఓటిచ్చి పంపేదే. ఒకరిని-తగు మనిషిని! ఆ మనిషీ, ఆ నియోజకవర్గమూ కూడా పరస్పర విశ్వాసం నిలుపుకుంటూనే ఆ ప్రత్యేకతను కాపాడుకుంటుంటారు.

1957-67ల మధ్య మూడు ఎన్నికలలోను ఆ నియోజకవర్గం తన ప్రతినిధిగా సోషలిస్టు-ప్రజాసోషలిస్టు పార్టీ అభ్యర్థి అయిన నాథ్ బావుపాయ్‌ని లోక్‌సభకు ఎన్నుకున్నది. ఆయన తరువాత 1971 నుండి నేటివరకు మధు దండావతేనే గెలిపించి పంపిస్తూ ఉంది. ఆయన పి.యస్.పి లో ఉన్నా, లోక్‌దళ్‌లో ఉన్నా, జనతా పార్టీలో ఉన్నా లేక జనతాదళ్‌లో ఉన్నా కూడా ఆయనమీద ఆ నియోజకవర్గ ప్రజల విశ్వాసం అంతటి అచంచలం!

దండావతే విజయసీధానికీ, ఆ నియోజకవర్గ జన విశ్వాసానికీ కారణం ఏమిటి?

"నా ఓటర్లను రాజకీయంగా చైతన్యవంతులుగా ఉంచడానికి ప్రయత్నిస్తుంటాను. పార్లమెంటులో నేను ఏమి చేస్తున్నామో, అది ఎందుకు అవసరమో ఎప్పటికప్పుడు వాళ్లకు వివరిస్తుంటాను" అంటారు శ్రీ దండావతె.

అందుకే లోక్‌సభలో రాజ్‌పురా దండధారిగా దండావతెకి అంతటి జనాదరణ!

[ఫొటో: ఇలస్ట్రేటెడ్ వీక్లీ, పేజి-8.]

'ఫిల్బిట్'లో రగిలేఅగ్గిబరాటామనేకా

మూడు దశాబ్దాల క్రితం ముస్లిం జనాభా ఉన్న ఫిల్బిట్ నియోజకవర్గానికి మకుటం లేని మహారాణి మనేకా. ఆ నియోజకవర్గానికి, అదలించినా-విదిలించినా, ముద్దు చేసినా అమే 'కన్న'తల్లి. ఆ తల్లి చలవన-చల్లని నీడన-ఫిల్బిట్ ప్రశాంత జీవితం నెలకొన్నది.

ఇది అత్యుక్తి కాదు... రామజన్మభూమినాటి రక్తజ్వాలలో ఉత్తరప్రదేశ్‌లో ఏ నియోజకవర్గమూ నెత్తుటి జలకాలాడక తీరలేదు. కాని లక్షలాది ముస్లిం జనాభా ఉన్న ఫిల్బిట్‌లో హిందువులు ముస్లింలూ ప్రశాంత జీవనం సాగించారు. ఆ నియోజకవర్గంలో కడకు ఒక చిన్న ఉద్రిక్త ఘటన అయినా ఆ రోజుల్లో మతాలమధ్య జరగలేదు.

మనేకా గురించి వారికి బాగా తెలుసు. ఆమె మాట నూటిగా నంగ్నిస్తుంగానే వుంటుందని, ఆమె తీరు కరుకుగా-కటువుగా వుంటుందని, చాదస్తాలుపోతే ఆ తల్లి అగ్గిబరాటా అయిపోతుందని- ఆ అందరికీ తెలుసు.

'మనేకా గల్ఫ్ యుద్ధాన్ని ఆపాలి-ఆపి తీరాలి' అని ఫిల్బిట్ నియోజకవర్గంలో ముస్లిం ప్రజలు పెద్ద ప్రదర్శన జరిపారు. ఆ సంగతి తెలుసుకున్న ఆమె ఆ ముస్లింలను పిలిచి చెడామడా చీవాట్లు వేసింది. "మీరు ప్రధానిని పిలవండి. యుద్ధం ఆపమని ఆయనకు చెప్పండి. అంతేకాని, ఆ యుద్ధాన్ని ఆపడం మనే కావల్ల అవుతుందనే మీరు అనుకుంటున్నారా? నేను ఇక్కడ ఈ కుర్చీలో కూచున్నది మీకు సేవ చేయడానికి. కాని ప్రపంచంలో యుద్ధాలు ఆపడం నావనా? నావల్లనవుతుందా?"

ఈ తీరులో వాళ్ల ప్రియమైన 'అగ్గిబరాటా' పేలేసరికి అందరూ సిగ్గుపడి తలలు వంచుకువెళ్లారు. ఆ నియోజకవర్గ ప్రజల అభిమానం అంతటిది మనేకా మీద!

"నేను ముస్లిం అభిమానిని కానని, హిందూ పక్షపాతిని కాదని వాళ్లకు తెలుసు. ఇద్దరు నాకు సమానమే. ఈ నమ్మకం నామీద వాళ్లకుంది అంటారామె"

తాను ఎన్నిక అయిన నాటినుండీ, ఎంత పనిలో ఉన్నా, ఏ పూడావుడి లోవున్నా నెలకు రెండుసార్లు ఆమె తన నియోజకవర్గానికి వెళ్ళితీరవలసిందే. ఒకోసారి రెండేసి రోజులు కూడా ఆమె అక్కడ ప్రజలమధ్య గడపడం ఉంది.

గత ఎన్నికల్లో తాను నెగ్గిన తరువాత చెప్పుకోవాలంటే ఆ నియోజకవర్గానికి తాను చేసిన సేవలు (పనులు) ఎన్నో ఉన్నాయి. ఆ నియోజకవర్గ ప్రజలమీద నిజంగానే ఆమె 'మత్తుమందు జల్లిందా' అనిపిస్తుంది.

అత్త ఇందిరా గాంధికి ధీటయిన అపర దుర్గాదేవిగా, కాళీమాయిగా, జన హృదయాలమీద పీఠంవేసి ప్రగల్భించే అగ్గిబరాటా మనేకా.

[ఫొటో: ఇలస్ట్రేటెడ్ వీక్లీ, పేజి-8.]

విశాఖలో వేడెక్కిన ఎన్నికల వాతావరణం

విశాఖపట్నం, ఏప్రిల్ 3: (నవవార్త) : పార్లమెంటు రద్దుతో విశాఖపట్నంలో ఏర్పడిన ఎన్నికల వాతావరణం నేటికి బాగా వేడి ఎక్కింది. వివిధ పార్టీల మంచి చెడుల గురించి కొన్ని వర్గాలలో చర్చలు సాగుతూ వుంటే, విశాఖ నుంచి పోటీచేసే అభ్యర్థులు ఎవరు? వారికివున్న విజయావకాశాలు ఎటువంటివి అనే విషయంపై మరి కొన్ని వర్గాలు చర్చిస్తున్నాయి. ఆయా రాజకీయవర్గాల వారు ఎవరికి వారే తమ గెలుపు ఖాయం అవడం సహజం కనుక వారి అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవలసిన అవసరంలేదు. రాజకీయపక్షాలకే చెందని స్వతంత్రవర్గాలు, విద్యాధికులు, రాజకీయ పరిశీలకులు సాగిస్తున్న చర్చలు మాత్రం ఆసక్తిదాయకంగా వున్నాయి.

విశాఖ ప్రాంతంలో కాంగ్రెస్, తెలుగుదేశం, బి.జె.పి.లకి మాత్రమే చెప్పుకోదగిన పార్టీ విభాగాలు, కార్యకర్తలు, ప్రజాభిమానం వున్నాయి. జనతాదళ్‌కి కాని, జనతాదళ్ (ఎస్)కి కాని పార్టీ విభాగాలు కాని, పార్టీ కార్యకర్తలు కాని శేరసే చెప్పవచ్చు. కమ్యూనిస్టు పార్టీలు, దేశమంతటా వున్నా అవి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే స్థాయికి పెరగలేదు. కనుక వాటిని పరిగణనలోకి తీసుకోవలసిన అవసరంలేదు.

ఇదివరకు ఎన్నడూ వినవడని కొత్త భావాలు శంనాడు కొందరు విద్యాధికులలో వినపడుతున్నాయి. చాలా కాలం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పని చూచాం, కొంతకాలం జనతా ప్రభుత్వాన్ని చవిచూశాం, ఇటీవల జనతాదళ్ ప్రభుత్వాన్ని చవిచూశాం, ప్రస్తుతం జనతాదళ్ (ఎస్) కూడా చూచాం, ఈ ప్రభుత్వాలన్ని కూడా దేశాభివృద్ధికీ, ప్రజా సంక్షేమానికి పని చేస్తున్నాయా లేక పదవులకోసం, అధికారంకోసం పని చేస్తున్నాయా? అనే అనుమానం ప్రజలలో కలిగించాయి. ఈ అనుమానం రోజురోజుకీ పెరుగుతూనే వుంది కాని, తరగడంలేదు. ఇక ప్రజలు చవిచూడని పార్టీ ఒక్క బి.జె.పి. మాత్రమే మిగిలింది. బి.జె.పి.కి ఒక "ఛాన్సు" ఇస్తే ఏం? అనే భావం చాలామంది వ్యక్తంచేస్తున్నారు.

గత కొద్దికాలంగా "బూటకపు సెక్యులరిజం" గురించి బి.జె.పి. వారు చేస్తున్న ప్రచారం విద్యాధికులలో చాలా ఆలోచనలు రేకెత్తిస్తున్నట్లు వ్యక్తం అవుతోంది. ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు వారి వారి మతాల్ని వారు గొప్పగా ప్రచారం చేసుకుంటే తప్పులేదు. హిందువులు మాత్రం తమ మతం గొప్పదని చెప్పకుంటే "మతగురుహుంకారం"గా వామపక్షాలు (కాంగ్రెస్‌తో సహ) ప్రచారం చేయడం చాలామంది విరిసిస్తున్నారు. "సెక్యులరిజం" అంటే ఒక నాగరికాభావంగా పరిగణిస్తూ వచ్చిన అనే కమంది నేడు "సెక్యులరిజం" అనేది కేవలం "బూటకం" అని బహిరంగంగా అనేస్తున్నారు. "ఢిల్లీలో మళ్లీ మొగలాయి సామ్రాజ్యాన్ని స్థాపించడానికి కాంగ్రెస్ బాటలు వేస్తున్నట్లు కనబడుతోంది" అంటూ ఒక విద్యాధికుడు విశాఖలో వ్యాఖ్యానించాడు.

ఇటీవల గల్ఫ్ యుద్ధంలో కాంగ్రెస్ పార్టీ ఉభయ జనతాదళ్ పార్టీలూ అనుసరించిన బుహ్నాల పాత్ర చాలామందిలో వెగటు కలిగించినట్లు తెలుస్తున్నది. "అశ్వరాజ్య సమితిలోనూ, భద్రతా మండలిలోనూ సభ్యత్వం కలిగిన భారతదేశం ఇరాక్‌ని, సద్దాం హుస్సేన్‌ని సమర్థించడం బుహ్నాల పాత్రకాక మరేమనాలి" అంటూ ఇక్కడ ఒకరు వ్యాఖ్యానించారు. "ప్రపంచ సమస్యలపై రష్యా, అమెరికా ఎల్లప్పుడూ ప్రత్యేర్థులుగానే వుంటూ వచ్చినా, గల్ఫ్ యుద్ధంలో మాత్రం అమెరికాని రష్యా సమర్థించింది. అమెరికా, రష్యా భద్రతా మండలి తీర్మానాల్ని ఏకగ్రీవంగా సమర్థిస్తుంటే, భారతదేశం ఇరాక్‌ని సమర్థించడం ఏమిటి? ముస్లింల ఓట్ల సంపాదనకి ఇంత అధోగతిపాలు అవాలా?" అనే విమర్శ విశాఖలో కొందరు చేశారు.

"చాలాకాలంగా అరబ్ దేశాల అభివృద్ధి కార్యక్రమాలలో భారతదేశంలోని పబ్లిక్, ప్రైవేట్‌రంగ సంస్థలకి పెద్ద పెద్ద కాంట్రాక్టులు అభ్యంతరం అవుతూ ఉండేవి. కాని గల్ఫ్ యుద్ధంలో భారతదేశం వహించిన బుహ్నాల పాత్ర వల్ల కువయిట్ అభివృద్ధి పథకాలలో భారతీయ కాంట్రాక్టర్లని రానీయవద్దని కువాయిట్ అధికార్లు నిర్ణయించారు. ఇది భారతదేశానికి దురదృష్టకరమే కాదు. అవమానకరం కూడా. వేలాది కోట్ల రూపాయల కాంట్రాక్టులు భారతదేశం కోల్పోయింది" అని ఒకరు ఇక్కడ వ్యాఖ్యానించారు "ముస్లింల ఓట్ల కోసం భారతదేశ విదేశ విధానాన్ని ఇంత దిగజార్చాలా?" అని మరొకరు ప్రశ్నించారు.

"సుస్థిర ప్రభుత్వం కావాలంటే కాంగ్రెస్‌కే మీ ఓటు" అంటూ కాంగ్రెస్‌వారు చేస్తున్న ప్రచారం గురించి ఒకరు వ్యాఖ్యానిస్తూ "క్రితం ఎన్నికలు అయాక కాంగ్రెస్ పార్టీ సుస్థిర ప్రభుత్వం నెలకొల్పకుండా వి.పి. సింగ్ ప్రధాని అవడానికి ఎందుకు అవకాశాన్నిచ్చింది? వి.పి. సింగ్ ప్రభుత్వం పడిపోయాక, సుస్థిర ప్రభుత్వం కాంగ్రెస్ ఏర్పాటు చేయకుండా చంద్రశేఖర్‌ని ఎందుకు ప్రధాని చేసింది? చంద్రశేఖర్ తరువాత కాంగ్రెస్ సుస్థిర ప్రభుత్వం ఎందుకు? ఏర్పాటు చేయలేదు? అంటూ ఒకరు వ్యాఖ్యానించారు.

"తాము చెప్పిన కాకమ్మ కబుర్లు అన్నీ ఓటర్లు నమ్మేస్తున్నారని రాజకీయ నాయకులు భావిస్తున్నారు. క్రిందటి ఎన్నికలలో ఇదే అభిప్రాయంతో ప్రజల ముందుకి వెళ్లిన శ్రీ రాజీవ్ గాంధీ పదవి పోగొట్టుకున్నారు. ఇదే అభిప్రాయంతో ఎన్నికలలో ప్రజల ముందుకి వెళ్లిన శ్రీ ఎన్.టి.ఆర్ పదవి పోగొట్టుకున్నాడు. ప్రజలు నమ్ముతున్నారనే భావంతో రాజకీయ నాయకులు ఇంకా కాకమ్మ కబుర్లు చెబుతూనే వున్నారు" అంటూ మరొకరు ఇక్కడ వ్యాఖ్యానించారు.

రాజకీయ పార్టీల విధానాల గురించి ఇది వరకు ఎన్నడూ జరగనంత వ్యాఖ్యానాలు నేడు విశాఖలో జరుగుతున్నాయి. ఓటర్లలో వచ్చిన ఈ సృజనాత్మకమైన మార్పుల గురించి స్థానిక రాజకీయవేత్తలు గమనించినట్లు కనపడదు. వారు మాత్రం "సుస్థిర ప్రభుత్వం కావాలంటే మాకు ఓటు వేయండి" అంటూ ఒక పార్టీ, "స్వచ్ఛమైన పరిపాలన కావాలంటే మాకు ఓటు వేయండి" అంటూ ఇంకొక పార్టీ, "పనిచేసే ప్రభుత్వం కావాలంటే మాకు ఓటు వేయండి" అంటూ మరొక పార్టీ, పాత పద్ధతులలోనే ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. ఓటర్ల ఆలోచనాపరులని రాజకీయ నాయకులు అందుకోలేకపోతున్నారు. ఓటర్ల సందేహాలకి రాజకీయ నాయకుల ప్రచారంలో సమాధానాలు దొరకడంలేదు.

నాయకులలో అసంతృప్తి

సెక్కాలి, ఏప్రిల్ 3: (నవవార్త): ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దన రెడ్డి జిల్లాలో పర్యటించిన తరువాత కాంగ్రెస్ వాదులలో కొంత వికమత్యం కనబడిననూ మంత్రివర్గంలో గాని యితరత్రా పదవుల్లో గాని జిల్లాకు సరైన ప్రాతినిధ్యం కలిగించే సూచనలు కనబడనందున కాంగ్రెస్ నాయకులలో, పార్టీలో పూర్తి సంతృప్తి కనబడలేదు. ముఖ్యమంత్రి జిల్లాకు, కొన్ని రాయితీలు నిధులు మంజూరు చేసినప్పటికీ, నాయకులకు వారి అభిమానులకు సరియగు సంతృప్తి కలిగి యుండలేదు. జిల్లాలో స్వతంత్రంగా వుంటున్నాయంటూ శాసనసభ్యులు శ్రీయుతులు కె. ఏర్రన్నాయుడు, గొతు శ్యామసుందర శివాజీల్ని జనతాదళ్ ఎస్‌లో చేరవచ్చునని ఊహించబడుతుంది. దీనికి శ్రీ గొతులచ్చన్న సంధానకర్తగా ఉన్నట్లు భావించబడుతుంది.

ఎన్నికలు

1991 మే

వాయిదా వెయాలి

ఏలూరు, ఏప్రిల్ 3: : వచ్చే మేనెలలో పార్లమెంటు మధ్యంతర ఎన్నికలు జరుగుతున్న కారణంగా, ఏప్రియల్ నెలలో నిర్వహించాల్సిన సింగిల్ విండో సహకార సంఘాల ఎన్నికలను వాయిదా వేయాలని పశ్చిమ గోదావరి జిల్లా యువజన కాంగ్రెసు ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించింది.

జిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రామతిరుపతిరెడ్డి అధ్యక్షతన, జిల్లా కార్యవర్గం ఇక్కడ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశమైంది.

ఎవరిని అభ్యర్థిగా పార్టీ హైకమాండ్ నిర్ణయించినా వారికి తమ పూర్తి మద్దతునిచ్చి, పార్టీ విజయానికి కృషిచేయాలని తీర్మానించారు.

రైతులకు ఐదు హార్సు పవరు లోడు మోటారు పంపుసెట్లకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని తీర్మానించారు.

శ్రీ రామతిరుపతిరెడ్డిని ఏలూరు పార్లమెంట్‌కు కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపికచేయాలని పలువురు సభ్యులు అధిష్టానవర్గానికి విజ్ఞప్తిచేశారు. (వి)

గుజరాత్‌లో 'సమస్యల'పై కుల-మత వర్గ సమీకరణలు?

బరోడా, ఏప్రిల్ 3: ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రితో కలిసి ఇంకా కాంగ్రెస్(ఐ)తో జనతాదళ్(ఎస్) పొత్తుకోసం పట్టువదలని ప్రయత్నాలు సాగిస్తుండగానే గుజరాత్‌లో రాజకీయ శక్తుల పునస్సమీకరణల కదలికలు ఆరంభమయ్యాయి.

మొన్న శుక్రవారం జనతాదళ్ నాయకుడు, మాజీ ప్రధాని శ్రీ వి.పి. సింగ్, పాల్గొన్న సాన్నిధ్య, బరోడా ఎన్నికల సభలకు ముస్లిం, వెనుకబడిన తరగతులకు చెందిన ప్రముఖ నాయకులు హాజరయ్యారు.

అభ్యుదయ ముస్లిం నాయకుడు జె.యస్.బందూక్‌వాలా, కైరా జిల్లాలో వెనుకబడిన తరగతులకు తిరుగులేని నాయకుడుగా పరిగణించబడుతున్న శాసనసభ్యుడు ధీర్‌సింగ్ చావ్డా, పెద్ద సంఖ్యలో జిల్లా, తాలూకా స్థాయి వాయకులు ఈ సభలో పాల్గొన్నారు. ఈ కదలిక ఎవరూ ఊహించనిది. అంతే కాదు, లోక్‌సభ ఎన్నికలలో సమస్యల ప్రాతిపదికగా వివిధ వర్గాల రాజకీయ సమీకరణలకు కూడా ఇది సూచనగా భావించబడుతున్నది.

1987లో కాంగ్రెస్‌నుండి బయటకు వచ్చిన తరువాత శ్రీ వి.పి.సింగ్ తొలిసారిగా బరోడా నగరానికి వచ్చినపుడు ఆయనకు ఆర్భాటంగా స్వాగతమిచ్చి, ఆతిథ్యం నెరపిన బరోడా పోలీస్ మాజీ కమీషనర్ జస్పాల్‌సింగ్ ఈ సభలకు రాలేదు. నిజానికి ఆయన ఈ ఎన్నికలలో బరోడానుండి దళ్ టిక్కెట్టుపై లోక్‌సభకు పోటీ చేయాలని వాంఛించారు. అయితే దళ్ ఈ స్థానానికి ప్రకాశ్ కోకో బ్రహ్మ దదత్ నూతన అభ్యర్థిగా ప్రకటించింది. దీనితో శ్రీ జస్పాల్ బి.జె.పి.లో చేరి పోటీ చేయాలనుకున్నారు. అక్కడా ఆయనకు దారి అంత సుగమంగా లేదు. పార్టీని కాందన్ని 1984 ఎన్నికల్లో ఆయన ఇండిపెండెంట్‌గా పోటీచేసిఉండటం వల్ల ఆయనను బి.జె.పి.నాయకులు నమ్మదగని వ్యక్తిగా పరిగణిస్తున్నారు.

బరోడా నగరంలో గత ఏడాదిగా వరుసగా మతకలహాలు ఎడతెరిపిలేకుండా చెలరేగుతూ వచ్చాయి. ఈ పరిస్థితులలో శ్రీ సింగ్ బి.జె.పి.వేపు వెళ్ళడం మతప్రాతిపదికమీద సాగుతున్నట్లే పరిగణించబడుతున్నది.

బందూక్‌వాలా శుక్రవారం రాత్రి శ్రీ వి.పి.సింగ్‌ను కలిసి గుజరాత్‌లోని ముస్లింలు అంతా మీ వెనుకనే వున్నారు అన్న భరోసా ఇచ్చారు. ఈ బందూక్ వాలాను గత ఏడాది చిమన్‌భాయ్ ప్రభుత్వం 'నాసా'కింద అరెస్టు చేసి జైలులో పెట్టింది. ఆ అరెస్టుకు కారణం అప్పుడు చిమన్ మంత్రివర్గంలో ఆరోగ్యశాఖామంత్రిగా ఉన్న నరినిభట్ ప్రేరణే అని భావించబడింది. నరినిభట్ ఆ మంత్రివర్గంలో బి.జె.పి.కి ప్రాతినిధ్యం వహించారు.

అయోధ్య సమస్యపైన, మండల్ నివేదికపైన గత ఏడాది శ్రీ సింగ్ ప్రభుత్వం నిజాయితీగా నిలబడడం అటు ముస్లింలు, ఇటు వెనుకబడిన తరగతుల అభిమానాన్ని, విశ్వాసాన్ని చూరగొన్నది. వెనుకబడిన తరగతుల నాయకులు ధీర్‌సిమ్ చావ్డా, మంగల్‌సిమ్ గోహిల్ తమ పూర్తి శక్తితో శ్రీ సింగ్ వెనక మోహరించడానికి కృతనిశ్చయం వ్యక్తంచేస్తున్నారు

గుజరాత్ దళ్ శాసనసభ్యుల్లో టూరిజమ్ మాజీ మంత్రి ప్రవీణ్‌సిమ్ జనేతా, మాజీ పార్లమెంటరీ కార్యదర్శి భోటూభాయ్ వసావాలు సహా 6గురు శాసనసభ్యులు శ్రీ వి. పి. సింగ్, ఎస్సార్ బొమ్మైల జనతాదళ్‌లో ఉండడానికి నిర్ణయించుకున్నారు. శాసన సభ స్పీకర్ తమ జనతాదళ్ (ఎస్) సభ్యుల నికర జాబితాను అందజేయడానికి చిమన్ ప్రభుత్వం ఒక నెల గడువు పొడిగింపును కోరింది. ఈవ్యవధిలో ఎన్నికలలోగా, మరింతమంది శాసనసభ్యులమ తమ పక్షంలో నిలుపుకోగలమన్న నమ్మకం శ్రీ వి. పి. సింగ్ అనుయాయులు ప్రకటిస్తున్నారు. సమస్యల ప్రాతిపదికగానే ఈ ప్రయత్నాలు ప్రధానంగా జరుగనున్నాయి.

కాంగ్రెస్ (ఐ) జనతాదళ్ (ఎస్) పొత్తుకోసం ఢిల్లీలో చిమన్-ములాయమ్ జరిపిన ప్రయత్నాలు బెడిసికొట్టినట్లే భావించబడుతున్నాయి. ఈ రెండు పార్టీల మధ్య ఎన్నికల పొత్తుకు ఇంకా గట్టి అవకాశం లేకపోలేదు అని ములాయమ్ ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ ఆదివారం రామ్‌లీలా గ్రౌండ్‌లో జరిగిన జనతాదళ్ (ఎస్) ఎన్నికల ప్రచారం ప్రారంభ సభలో శ్రీ చంద్రశేఖర్ ప్రసంగం అందుకు తావు ఇవ్వడంలేదు."43 ఏళ్ల పాలనలో 40 వేల కోట్ల రూపాయలు అప్పుచేసి విదేశాలకు దేశ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తాకట్టుపెట్టి కుటుంబ పాలన పార్టీతో ఇక పొత్తులేదు" అని ఆయన నిష్కర్షగా ప్రకటించారు.

కావాలంటే ములాయమ్, చిమన్‌భాయ్ తమ తమ రాష్ట్రాలలో ఆ పార్టీతో ప్రత్యేకంగా పొత్తులు ఏర్పాటుచేసుకోమనండి"అని కూడా ఆయన నిరసించారు.

"ఆ

చెత్తబుట్టలో చౌతాలా ప్రభుత్వం?

అసెంబ్లీరద్దుకు గవర్నర్ సిఫార్సు?

చండీగఢ్, ఏప్రిల్ 3: హర్యానా గవర్నర్ శ్రీ జనక్‌లాల్ మండల్ రాష్ట్ర శాసనసభను రద్దుచేసి గత 12 రోజులుగా అధికారంలో వున్న ఓంప్రకాశ్ చౌతాలా మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసినట్లు తెలిసింది. రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించవలసిందిగా ఆయన కేంద్రానికి పంపిన తన నివేదికలో సిఫార్సు చేసినట్లు తెలియవచ్చింది.

రాష్ట్ర శాసనసభలో శ్రీ చౌతాలా ప్రభుత్వం మైనారిటీలో పడిపోయనందున, శాసనసభలో ఈ నెల 3వ తేదీలోగా మెజారిటీ నిరూపించుకోమని తాను ఇచ్చిన ఆదేశాన్ని పాటించేందుకు శ్రీ చౌతాలా నిరాకరించటంతో తాను ఈ విధంగా సిఫార్సు చేస్తున్నట్లుగా గవర్నర్ తన నివేదికలో పేర్కొన్నారు.

గవర్నర్ నివేదిక ఒక కాపీని రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌కు, మరొక కాపీని ప్రధానికి పంపేందుకు దేశ వ్యవహారాల శాఖకు పంపినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ నివేదికను కేంద్రమంత్రి మండలి సమీక్షించి తీసుకోవలసిన చర్య గురించి రాష్ట్రపతికి సిఫార్సు చేస్తుంది.

గవర్నర్ నివేదికకు విలువ ఇవ్వడం ఇష్టంగలదని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ గత అదివారం చండీగఢ్ వచ్చిన సందర్భంగా పేర్కొన్నారు. స్వతంత్రంగా వ్యవహరించవలసిందిగా ప్రధాని గవర్నర్‌కు సూచించినట్లు వార్తలు వచ్చాయి.

బుధవారంలోగా రాష్ట్ర శాసనసభలో బలనిరూపణ చేసుకోవలసిందిగా తాను చేసిన విజ్ఞప్తిని మన్నించరాదని ముఖ్యమంత్రి శ్రీ ఓంప్రకాష్ చౌతాలా విజ్ఞప్తి చేయడంతో రాష్ట్రంలో రాజ్యాంగ సంక్షోభం నెలకొన్న నేపథ్యంలో గవర్నర్ తన నివేదికలో పేర్కొన్నారు.

తన నివేదిక పంపారు

రాష్ట్ర శాసనసభను రద్దుచేయవలసిందిగా మంత్రిమండలి సిఫార్సు చేయటంతో ఏప్రిల్ 3వ తేదీలోగా శాసనసభలో తనకు మెజారిటీని నిరూపించుకోవలసిందిగా గవర్నర్ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ముగ్గురు అధికార జనతా దళ్ (ఎస్) శాసనసభ్యులను లనర్హులుగా స్పీకర్ ప్రకటించడంతో శ్రీ చౌతాలాకు గల మెజారిటీపై తనకు సందేహం ఏర్పడిందని గవర్నర్ ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు

ముఖ్యమంత్రి శ్రీ ఓంప్రకాష్

చౌతాలా గవర్నర్ ఆదేశాన్ని పాటించరాదని నిర్ణయించారు. అసలు తనను ఇలా కోరడంలో గవర్నర్‌కు గల రాజ్యాంగ అధికారాన్ని శ్రీ చౌతాలా ఆయనకు పంపిన సమాధానంలో ప్రశ్నించారు. రాష్ట్ర శాసనసభను రద్దుచేయవలసిందిగా మంత్రిమండలి చేసిన సిఫార్సును ఆమోదించడం గవర్నర్ విధి అని ఆయన పేర్కొన్నారు శాసనసభను రద్దుచేయాలని మంత్రిమండలి ఏకగ్రీవంగా సిఫార్సు చేసిన తరువాత విధానసభను సమావేశపరచడం రాజ్యాంగ విరుద్ధం, అక్రమం అని శ్రీ చౌతాలా వాదించారు

గవర్నర్ ఆదేశం, ముఖ్యమంత్రి నిరాకరణల ఫలితంగా రాజ్యాంగ సంక్షోభం ఏర్పడింది తన నివేదికను రూపొందించే ముందు గవర్నర్ గత మూడు రోజులుగా పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తులతోను, మాజీ న్యాయమూర్తులతోను, రాజ్యాంగ, న్యాయ నిపుణులతోను సంప్రదింపులు జరిపారు.

లోక్‌సభ ఎన్నికల ప్రకటన వెలువడిన తరువాత అధికార పార్టీలో తిరుగుబాటు తలెత్తింది. హుకుంసింగ్ మంత్రివర్గంలోని ముగ్గురు మంత్రులు తమ శాసనసభ స్థానాలకు రాజీనామా చేశారు. ఆ తరువాత పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం ముగ్గురు శాసనసభ్యులను స్పీకర్ అనర్హులుగా ప్రకటించారు.

గుంటూరు సమీపంలోని పొత్తూరు గ్రామంలో పంచాయతి కార్యాలయాన్ని, ఆడిటోరియంను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి. ఎడిటర్ శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావు, మండలాధ్యక్షులు మేదూరి వర్ధనరావు, బి. సి. కార్పొరేషన్ చైర్మన్ (ఎం.ఎల్.ఏ) జయరాంబాబు.

తుఫానుపనులకుగండం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 3: : శ్రీ రాంసాగర్, శ్రీశైలం కుడికాలువ శాఖ పనులకు ప్రపంచ బ్యాంకు సమకూర్చే నిధుల రెండర్లు ఖరారుచేసి ప్రపంచ బ్యాంకు ఆమోదంతో ఈ పనులు చేపట్టనట్లయితే ఈ ప్రాజెక్టులకు యిచ్చే నిధులతోపాటు కోస్తా జిల్లాల తుపాను పునర్నిర్మాణ పనులకు ప్రపంచ బ్యాంకు యిచ్చే నిధులుకూడా రద్దు అయ్యే ప్రమాదంవుంది.

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి వాషింగ్టన్‌లో ప్రపంచ బ్యాంకు అధికారులతో సమావేశమైనప్పుడు శ్రీరామ్‌సాగర్, శ్రీశైలం కుడి కాల్వ పనులను చేపట్టినట్లయితేనే తుపాను పునర్నిర్మాణం పనులకు నిధులనలను యిస్తామని షరతులు విధించారని ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి చెప్పారు. ప్రకాశం, గుంటూరు జిల్లాల వర్యటనను ముగించుకొని మంగళవారం సాయంత్రం నగరానికి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి పత్రికా విలేఖరులు

జనార్ధనరెడ్డి

లతో మాట్లాడుతూ, శ్రీశైలం కుడి కాల్వశాఖ, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుల పనుల రెండర్ల విషయంపై ప్రతిపక్షాలన్నీ మరొక సమావేశం ఏర్పాటు చేయమని కోరితే తమకు అభ్యంతరం లేదని చెప్పారు.

రాష్ట్రంలో సహకార సంఘాలకు ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఎన్నికలను నిర్వహిస్తారా? అని విలేఖరులు అడిగిన ప్రశ్నకు ఈ విషయాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకువచ్చామని, లోక్‌సభ ఎన్నికలు, సహకార సంఘాల ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం సాధ్యం కాదని ఎన్నికల సంఘం కూడా చెప్పిందని, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు దృష్టికి తీసుకు వచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు.ప్రకాశం, గుంటూరు జిల్లాలలో తన పర్యటనవల్ల ఒక్కరూ ఫిర్యాదులు చేయలేదని, తమ ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోని కార్యక్రమాలవల్ల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేశారని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర మంత్రివర్గ రెండవ దఫా విస్తరణ ఎప్పుడు జరుపుతారని విలేఖరులు అడిగిన ప్రశ్నకు తాను ఈ విషయంలో సమాధానం చెప్పలేనని, ఇటువంటి ప్రశ్నలు అడగవద్దని ముఖ్యమంత్రి తెలిపారు.

రాష్ట్రంలో లోక్‌సభకు జరగనున్న ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల జాబితా ఖరారు, పార్టీ ఎన్నికల కమిటీ నిర్ణయం తీసుకున్నదా అని అడిగిన ప్రశ్నకు ఈ నిర్ణయాలన్నీ ఢిల్లీలో తీసుకుంటారని ఆయన తెలిపారు

రాష్ట్ర ప్రభుత్వం ఐ. ఏ. ఎస్. అధికారుల బదిలీ విషయంలో ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కొన్ని వివరణలు అడిగిన విషయాన్ని విలేఖరులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా ఆ బదిలీలను తానే చేశానని, అయితే ఈ విషయంలో జరిగిన విషయాలన్నీ ఎన్నికల సంఘం, ప్రధాన కార్యదర్శి చూసుకుంటారని ఆయన తెలిపారు.

పల్లెలే ప్రగతికి పట్టుకొమ్మలు

గుంటూరు, ఏప్రిల్ 3: (నవవార్త) : గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలని కల్మషం లేని గ్రామీణుల పురోభివృద్ధికి తమ నిరంతరం శ్రమించగలనని ముఖ్యమంత్రి శ్రీ జనార్ధనరెడ్డి అన్నారు.

ఇక్కడికి సమీపంలోని పొత్తూరు గ్రామంలో మూడు లక్ష రూపాయలతో నిర్మించిన పంచాయతీ ఆడిటోరియం భవనాలకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. సభకు ఎం ఎల్.ఏ. శ్రీ చదలవాడ జయరాంబాబు అధ్యక్షత వహించారు. సర్పంచ్ శ్రీనుబ్బారావు స్వాగతం పలికారు.

ఆ గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ ఎడిటర్ శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావు, వేలాదిమంది గ్రామప్రజలు ముఖ్యమంత్రికి స్వాగతం పల్కారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనారు.

శ్రీ రెడ్డి ప్రసంగిస్తూ ఈ గ్రామం మంచి జర్నలిస్టును దేశానికి అందించినదన్నారు. పుట్టిన గడ్డపై వాత్సల్యం లేనివాడు మానవుడే కాదన్నారు. గ్రామీణుల పురోదయం నిష్కళంకం అన్నారు గ్రామస్థుల అభ్యర్థనలకు బదులిస్తూ వెంటనే దోబీఘాటా ఏర్పాటుచేయమని కలెక్టర్‌ను ఆదేశించారు.

కాలువల్లో పూడిక తీయిస్తామన్నారు. దీనిపై కలెక్టర్ వారం రోజుల్లో నివేదిక పంపాలన్నారు. పూరిళ్లకు బీమా పథకం అమలు చేస్తామన్నారు.

నన్నపనేనికి గ్రామాలంటే తెలుసా?

అంతకుముందు మాట్లాడిన చీఫ్ విప్ శ్రీమతి రాజకుమారి తనను గ్రామాల్లో తిరగమని సలహా ఇవ్వటం శోచనీయమని తాను గ్రామాల్లో పుట్టి పెరిగానని అనలు ఆమెకు గ్రామాలంటే తెల్సా అన్నారు. తెనాలిలో పెరిగిన ఆమె తనకు చెప్పటమా అన్నారు. నేటికీ తీరికదొరికితే తన స్వగ్రామం వెళ్లి తన భూములకు మామకొని వస్తానన్నారు. అక్కడి హరిజనులతో కల్సి తిరగటం తనకు తొలినుండి సరదా అన్నారు.

ఆంధ్రప్రభ చీఫ్ ఎడిటర్ శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అయకట్టు చివరి భూములకు నీరందించాలని కోరారు. గ్రామాభివృద్ధికి ఎం.ఎల్ ఏ శ్రీ జయరాంబాబు చేస్తున్న కృషిని ప్రశంసించారు.

ఎం ఎల్.ఏ. శ్రీ జయరాంబాబు ప్రసంగిస్తూ ముఖ్యమంత్రికి గ్రామాలపట్ల నున్న శ్రద్ధను కొనియాడారు

ఈ సందర్భంగా శ్రీ పొత్తూరి తిరిగి ముఖ్యమంత్రి సత్కరించగా ముఖ్యమంత్రిని శ్రీ పొత్తూరి సత్కరించారు. సభలో మండలాధ్యక్షులు శ్రీ మేదూరి వర్ధనరావుకూడా పాల్గొన్నారు.

వైద్యసౌకర్యాల మెరుగుకు కృషి

రాష్ట్రంలో వైద్యసౌకర్యాల మెరుగుకు ఆస్పత్రులను అధునీకరించుటకు కృషిచేయగలమని ముఖ్యమంత్రి శ్రీ జనార్ధనరెడ్డి హామీ ఇచ్చారు.

స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో క్యాన్సర్ యూనిట్‌కు ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ భవన నిర్మాణానికి శ్రీ రంగనాయకులు ఇచ్చిన చేయూత, ఆయన దాతృత్వం మరో గొప్పదన్నారు. అసలు వ్యాధులు రాకుండా యుండేందుకే చర్యలు తీసుకోవాల్సియున్నదన్నారు.

సభలో అనుపత్రి సూపరింటెండెంట్ శ్రీమతి టి సరోజిని, ఆర్.ఎం ఓ. డాక్టర్ ఎన్. వి. కృష్ణారావు, అనుపత్రుల మౌళిక సదుపాయాల ఏర్పాటు సంస్థ చైర్మన్ డాక్టర్ వెంకయ్య పాల్గొన్నారు

కోన సేవలు మరువలేనివి

స్వర్గీయ శ్రీ కోన ప్రభాకర రావు, సమరయోధునిగా, పార్టీ కార్యకర్తగా రాష్ట్రానికి అందించిన సేవలు మరువలేనివని ముఖ్యమంత్రి శ్రీ జనార్ధనరెడ్డి నేటి ఉదయం స్థానిక విజ్ఞానమందిరంలో కోన కల్చరల్ ఎడ్యుకేషనల్ సొసైటీని ప్రారంభిస్తూ ఘనంగా నివాళులర్పించారు

సభకు శ్రీ రాయపాటి సాంబశివరావు అధ్యక్షత వహించారు. సంస్థ వ్యవస్థాపకురాలు శ్రీమతి మాలతి ముఖ్యమంత్రిని సత్కరించారు

ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇలాంటి సంస్థలు బాగా పనిచేస్తే ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందన్నారు. శ్రీకోన ప్రభాకరరావు పదవిలో లేకపోయినా సూర్యలంకలో శిక్షణా శిబిరంలో విర్యహించారని గుర్తుచేశారు.

సభలో మంత్రి శ్రీ మహ్మద్ జానీ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ లింగంశెట్టి ఈశ్వరరావు, ఎస్. ఎస్ యు.ఐ. రాష్ట్ర అధ్యక్షు, కార్యదర్శులు శ్రీ మహేష్ కుమార్‌గౌడ్, శ్రీ టి. వెంకట్రావు, శ్రీ దేవిరాజు శ్రీనివాసరావు, శ్రీ కె. సుందర రామయ్య, శ్రీ వసుపులేటి గోపయ్య, శ్రీ రామచంద్రరాజు శ్రీ షేక్ సత్తార్ మొదలగువారు పాల్గొన్నారు.



గుంటూరులో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి కాన్సర్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం.

పోలీసుకాల్పులపై మేజిస్టేరియల్ విచారణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 3: సోమవారం రాత్రి పాతబస్తీలో ఇసాక్ (14) హత్యానంతరం జరిగిన పోలీసు కాల్పులపై మేజిస్టేరియల్ విచారణ జరిపించడానికి కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ రాజీవ్‌శర్మ ఆదేశించారు ఈ మేరకు ఆయన బందరులో ఒక ప్రకటన చేస్తూ మేజిస్టేరియల్ దర్యాప్తు జరిపించమని విజయవాడ సబ్‌కలెక్టర్ శ్రీ మిశ్రాకు ఆదేశాలు ఇచ్చారు.

'కరుణ' దిష్టిబొమ్మ దగ్ధానికి యత్నం

మద్రాస్, ఏప్రిల్ 3: తిరువొత్తియూర్ ప్రాంతంలో మంగళవారం రాత్రి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం కరుణానిధి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించిన 13 మంది ఎ. ఐ. ఎ డి ఎం కె. కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసారు.

7న 'దేశం' అభ్యర్థుల పేర్లుఖరారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 3: అన్ని స్థాయిలలో పార్టీలో అధికార వికేంద్రీకరణ చేసి ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించడానికే రానున్న లోక్‌సభ ఎన్నికలకు పార్టీ అభ్యర్థుల విషయంపై పార్టీలోని అన్ని వర్గాల అభిప్రాయాలని సేకరించడం జరిగిందని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి.రామారావు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం శ్రీ రామారావు పత్రికా విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఆయా నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం శాసనసభ్యులు, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు, పార్టీ నాయకుల అభిప్రాయాలని లిఖితపూర్వకంగా సేకరించడం జరిగిందని శ్రీ రామారావు తెలిపారు.

ఈనెల 7వ తేదీన కార్యవర్గ సమావేశం జరుగుతుందని, ఆరోజు అన్ని నియోజకవర్గాలకు సంబంధించి అభ్యర్థుల పేర్లు ఖరారు చేయడం జరుగుతుందని శ్రీ రామారావు వెల్లడించారు.

జిల్లాలోని కార్యకర్తలమధ్య సమైక్య సహోదర భావం నెలకొల్పడానికి కూడా ఈ సమావేశాలు తోడ్పడ్డాయని ఆయన అన్నారు. కొంతమంది పార్టీ అధ్యక్షులు తమ నిర్ణయమే శిరోధార్యమని, మీరు ఎవరిని ప్రతిపాదిస్తే వారి గెలుపుకోసం కృషిచేస్తామని తెలిపారని శ్రీ రామారావు అన్నారు.

"మీదే భారం, మీకంటే దేశానికి త్యాగం చేసినవారు ఎవరైనా వున్నారా?" అని కార్యకర్తలు అన్నారు. అయినానరే వారి నిర్ణయం, తనమీద పెట్టినవారి అభిప్రాయాలు తెలుసుకోవడం తన విధి" అని శ్రీ రామారావు అన్నారు. కొన్ని నియోజకవర్గాలకు సంబంధించిన ఏకాభిప్రాయం వ్యక్తమయిందని, కొన్ని నియోజకవర్గాలలో ఇద్దరు, ముగ్గురు పేర్లు ప్రతిపాదించారని ఆయన తెలిపారు. అయితే తమ పార్టీ ప్రజాస్వామ్యానికి, దేశానికి గౌరవం చేకూర్చే వ్యక్తులకే సీట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

మిత్రపక్షాలతో సీట్లు సర్దుబాట్లు చేసుకునే విషయమై శ్రీయుతులు చంద్రబాబు నాయుడు, మాధవరెడ్డి,

అశోకగజపతిరాజుతో ఒక కమిటీని నియమించామని, వారు సర్దుబాటు విషయమై వారితో 4వ తేదీ చర్చిస్తారని శ్రీ రామారావు తెలిపారు. కార్యవర్గం మిత్రపక్షాలతో చర్చలకు కమిటీకి అనుమతి ఇచ్చిందని, అవసరమైతే పార్టీ అధ్యక్షుడితో సంప్రదిస్తామని ఆయన పేర్కొన్నారు.

సద్భావంతో ముందుకువెళ్ళాలని, కాంగ్రెస్‌ను ఓడించాలనే లక్ష్యంతో మిత్రపక్షాలు సమన్వయం కావాలని శ్రీ రామారావు అన్నారు.

ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా నేషనల్ ఫ్రంట్ ఢిల్లీలో మేనిఫెస్టోని విడుదల చేస్తుందని శ్రీ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీలో పెద్ద ప్రదర్శన, బహిరంగసభ జరుగుతుందని ఆయన అన్నారు.

ఫ్రంట్ మేనిఫెస్టోయే తెలుగుదేశానికి కూడా వుంటుందని, అవసరమైనప్పుడు రాష్ట్రానికి సంబంధించి ఏమైనా మార్పులు-చేర్పులు చేయదలుచుకుంటే ఫ్రంట్ మేనిఫెస్టోకి అనుబంధంగా మరో మేనిఫెస్టో విడుదల చేస్తామని ఆయన తెలిపారు.

నేషనల్ ఫ్రంట్ మేనిఫెస్టో ఇప్పటికే సిద్ధమైనట్లు ఆయన తెలిపారు ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ ఇటీవల చేర్పాటు విషయమై చేసిన ప్రకటనను గురించి ఫ్రంట్ అధ్యక్షుడిని వివరణ కోరగా జాతీయ సమైక్యత, సమగ్రతలకే ఫ్రంట్ కట్టుబడి వుందని, ఇందులో మరో ఆలోచనకు తావులేదని శ్రీ రామారావు స్పష్టం చేశారు. అయితే రాష్ట్రాలకు ఎక్కువ హక్కులు ఇవ్వమనే తాము ముందునుంచి కోరుతున్నామని, అదే విషయమై సర్కారియా కమిషన్ ముందుకుకూడా తీసుకువెళ్లామని ఆయన అన్నారు అంతేకాదు- మీరు మాకు డబ్బులు చెల్లించండి, మీమీద చెత్తనం చేలాయిస్తాం అనే కేంద్రప్రభుత్వ ధోరణి ఇక చెల్లదని ఆయన అన్నారు.

విద్య ఉమ్మడి జాబితాలోని అంశంకాగా, కేంద్రం విద్యకు సంబంధించి రాష్ట్రాలకు 2, 3 శాతం మాత్రమే నిధులు చెల్లిస్తున్నదని, ఇది అన్యాయం కాదా అని అన్నారు. భాగ్యాభర్తలలో భర్త ఎక్స్- "నువ్వు ఎక్కడైనా కష్టపడి తీసుకువచ్చి వండిపెట్టు. కూడుని తింటాను" అనే దోరణి కేంద్రం అవలంబిస్తున్నట్లు శ్రీ ఎన్.టి ఆర్ పేర్కొన్నారు

"రాష్ట్రాన్ని విభిన్న ప్రత్యేకంగా వుంటామనే మాటా వుంటే రాలేదు, రాదు, రాలేదు" అని శ్రీ ఎన్.టి. ఆర్. అన్నారు. ఫ్రంట్ భాగస్వామ్యం సక్షమైన అస్సాం గణపరిషత్ నుంచి ఇలాంటి మాటలు వెలువడ్డాయనే వార్తలు వచ్చాయని, వెంటనే శ్రీ మహంత్‌ని వివరణ కోరామని శ్రీ రామారావు తెలిపారు.

దేవుడు, మతం లాంటివి ఎన్నికల ప్రచారంలో వినియోగించుకోరాదనే ఎన్నికల కమీషనర్ ప్రవర్తనా నియమావళికి శ్రీ రామారావు హర్షం వెలిబుచ్చారు. దేవుడికంటే మానవుడు మిన్నా అని, మానవతకే ప్రాముఖ్యత ఇవ్వాలని శ్రీ రామారావు అన్నారు. దేవుడిని తీసుకువచ్చి బజారులో నిలబెట్టి ఓట్లు పొందాలనే కొన్ని పక్షాలు ప్రయత్నిస్తున్నాయని శ్రీ రామారావు పరోక్షంగా బి జె.పి.ని విమర్శించారు.

శ్రీయుతులు పి.ఉపేంద్ర, చంద్రబాబునాయుడు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు

అగ్నిప్రమాదంలో మూడు ఇళ్ళు దగ్ధం

వేమూరు, ఏప్రిల్ 3: (నవవార్త) : జంపని గ్రామంలో విద్యుద్ఘాతానికి సంభవించిన అగ్నిప్రమాదంలో శ్రీ పెరుమాళ్ళ యోగి రామయ్య, శ్రీమతి నందిపాటి రత్తమ్మ, శ్రీమతి కడియాల లక్ష్మి దేవమ్మల ఇళ్ళు దగ్ధమయ్యాయి.

చిమన్‌భాయ్ సొంతపొయ్యి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3: . గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ రాష్ట్ర జనతాదల్ (ఎస్)ను ఈ వారంలో ప్రాంతీయ పార్టీగా మార్చే సూచనలు కనిపిస్తున్నాయి. కాగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్‌యాదవ్ పార్టీ ఎన్నికల వ్యూహంపై మంగళవారంనాడు ప్రధాని శ్రీ చంద్రశేఖర్‌తో చర్చించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ (ఐ)తో పొత్తు కుదుర్చుకోవడానికి వీలుగా గుజరాత్ జనతాదల్ పేరుతో కొత్త ప్రాంతీయపార్టీని బహుశా రెండు రోజుల్లో శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ ప్రకటించవచ్చునని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి శ్రీ శశికాంత్‌లఖాని గాంధీనగర్‌లో పిటిఐకి తెలిపారు.

గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లలో మైనారిటీ ప్రభుత్వాలు సాగుతున్నాయి. వీటికి కాంగ్రెస్ (ఐ) మద్దతు యిస్తోంది.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్‌యాదవ్ మంగళవారం ఉదయం ఇక్కడికి వచ్చారు. ఆయన ప్రధాని శ్రీ చంద్రశేఖర్‌తో రెండు గంటలు సమావేశమయ్యారు అనంతరం లక్నోకు తిరిగి వెళ్లారు. ఈసారి ఆయన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీని కలుసుకోవటం కుదరలేదు. శ్రీ రాజీవ్ ఎన్నికల పర్యటనలో వున్నారు.

లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ)తో పొత్తు కుదుర్చుకోవాలన్న అంశంపై శ్రీ ములాయం వేరే ఆలోచనలో పడినట్లు వార్తలు వెలువడిన సందర్భంలో ఆయన ప్రధానమంత్రిని కలుసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకున్నది. గురువారం జరిగే జనతాదల్ (ఎస్) ఎన్నికల కమిటీ సమావేశానికి తాను హాజరవుతున్నట్లు ఆయన పాత్రికేయులకు చెప్పారు.

గుజరాత్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రులు రాని కారణంగా ఈ సమావేశం ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడింది.

ఇదిలా వుండగా ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలతోసహా ఎక్కడా తమ పార్టీ జనతాదల్ (ఎస్)తో పొత్తు పెట్టుకోదని జనతాదల్ ప్రతినిధి శ్రీ జైపాల్‌రెడ్డి చెప్పారు.

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం పెట్టిన ప్రవర్తనా నియమావళి మంగళవారం నుండి అమల్లోకి వచ్చింది ప్రధానమంత్రి మినహా మరే ఇతర మంత్రి కూడా అధికార పర్యటనతో ఎన్నికల ప్రచారాన్ని ముడిపెట్టకోరాదు. ప్రభుత్వ వాహనాలను, అధికార యంత్రాంగాన్ని ఎన్నికల పనులకు ఉపయోగించుకోరాదు.

మతం పాచిక ప్రమాదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:: రానున్న సార్వత్రిక ఎన్నికలలో మతపరమైన విభేదాలను ఎన్నికల అంశంగా చేయరాదని, ప్రముఖ మత నాయకులు రాజకీయ పార్టీలకు విజ్ఞప్తిచేశారు.

జగద్గురు శంకరాచార్య స్వామి స్వరూపానందసరస్వతి, ఆచార్య సుశీల్ కుమార్, సయ్యద్ మహమ్మద్ ముసావి బుధవారం నాడు ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ పైవిధంగా విజ్ఞప్తి చేశారు. శాంతి, అహింస, మతసామరస్యతల కోసం మతపరమైన సమస్యలను మత పెద్దలకే వదిలి చేయాలని, వాటిని ఎన్నికల అంశాలుగా మలచడం భావ్యం కాదని వారు హితవుచెప్పారు.

అయోధ్య వివాదానికి చర్చల ద్వారా ఒక పరిష్కారాన్ని సాధించేందుకుగాను 101 మంది సభ్యులతో అఖిల భారత రామజన్మభూమి -బాబ్రీమసీదు పరిష్కార కమిటీని ఏర్పాటుచేస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ కమిటీ త్వరలోనే సమావేశమవగలదని వారు పేర్కొన్నారు.

రానున్న సార్వత్రిక ఎన్నికలకు రాజకీయ పార్టీల అభ్యర్థులు మతాన్ని దుర్వినియోగం చేయకుండా నిషేదించాలని కోరుతూ వారు రాష్ట్రపతికి, ప్రధానమంత్రికి, ప్రధాన ఎన్నికల అధికారికి వినతి పత్రాలు సమర్పించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలుచేయాలని, మత పరిస్థితిని సమీక్షించేందుకు అన్ని నియోజకవర్గాలలో నిఘా విభాగాలను ఏర్పాటుచేయాలని వారు కోరారు.

జాతీయ సామరస్య మండలి మంగళవారం ఇక్కడ సమావేశమై రానున్న ఎన్నికలలో మందిర్-మసీదు వివాదాన్ని ఏ రాజకీయపార్టీ ఎన్నికల నినాదంగా మార్చకుండా పూర్తి నిషేధం విధించాలని కోరినట్లు మౌలానాముసావి పేర్కొన్నారు.

మతనాయకులు దేశవ్యాప్తంగా పర్యటించి రాజకీయ పార్టీలు చేసే మతపరమైన నినాదాలకు మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేయగలరని ఆయన తెలిపారు.

బోఫోర్స్‌పై పునర్విచారణకు స్వీడన్ కోర్టు తిరస్కృతి

స్టాక్‌హోమ్, ఏప్రిల్ 3: బోఫోర్స్ తుపాకుల వ్యవహారంలో పునర్విచారణ జరిపించాలని భారత ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని స్వీడన్ జాతీయ ప్రాసిక్యూటర్ శ్రీ టారెస్టెన్ జాన్సన్ త్రోసిపుచ్చినట్లు స్వీడన్ వార్తా సంస్థ టి.టి. తెలియజేసింది.

తాము జరుపుతున్న దర్యాప్తుతో సహకరించాలని భారత ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని ఆయన త్రోసిపుచ్చినట్లు, దర్యాప్తును తిరిగి నిర్వహించేందుకు అయన నిరాకరించినట్లు ఆ వార్తా సంస్థ పేర్కొంది.

కొంత సమాచారాన్ని తెలుసుకోవడం తమ దేశరహస్యచట్టం ప్రకారం అసాధ్యమని, ఈ చట్టం క్రింద ఒక బ్యాంకర్‌ను గానీ, ఒక న్యాయవాదిని గానీ ప్రశ్నించే అధికారం తమకులేదని ఆయన చెప్పారు.తమ ప్రశ్నలకు సమాధానాలు చెప్పేందుకు ఇష్టపడని బోఫోర్స్ సంస్థ ఉద్యోగిని తాము ప్రశ్నించలేమని ఆయన తెలిపారు. ఒక్క ప్రాథమిక దర్యాప్తు సమయంలోనే వారిని ప్రశ్నించే అవకాశం ఉందని, అప్పుడు కూడా ఒక నేరానికి సంబంధించిన ఖచ్చితమైన లనుమానం ఉండవలసి ఉందని ఆయన చెప్పారు.

తిరిగి తాజాగా ప్రాథమిక దర్యాప్తు జరిపేందుకు కొత్తగా వెలుగులోకి వచ్చిన సమాచారమేదీలేదని, అందువల్ల తిరిగి ప్రాథమిక దర్యాప్తు అనవసరమని రెండు నెలలక్రితం శ్రీ రింగ్‌చెర్గ్ ప్రకటించారు

బోఫోర్స్ సంస్థ మాజీ అధ్యక్షుడు శ్రీ మార్టిన్ అర్డ్‌బోను కోర్టులో ప్రశ్నించేందుకు స్వీడన్ ప్రభుత్వం ఇంతకు ముందే నిరాకరించింది. మూడు సంవత్సరాల క్రితం శ్రీ రింగ్‌చెర్గ్ నిర్వహించిన ప్రాథమిక దర్యాప్తునకు సంబంధించిన 19 పత్రాలను సమర్పించడమే స్వీడన్ అధికారులు భారత ప్రభుత్వానికి చేయగలిగిన సహాయమని టి టి. వ్యాఖ్యానించింది. ఈ పత్రాలను అప్పగించేందుకు నేషనల్ ప్రాసిక్యూటర్ సంసిద్ధత వ్యక్తం చేసారు అయితే ద

'తెలుగుదేశం' పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పార్టీ అధినేత శ్రీ ఎన్.టి.రామారావు, శ్రీయుతులు ఉపేంద్ర, దగ్గుబాటి, మాదవరెడ్డి, అశోకగజపతిరాజు.

కాంగ్రెస్, ముస్లింలీగ్ రాజీయత్నాలు

కోజికోడ్, ఏప్రిల్ 3: కేరళలో ఇటీవల కాంగ్రెస్ (ఐ) నాయకత్వంలోని యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్‌తో సంబంధాలు తెగత్రెంపులు చేసుకున్న ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, కాంగ్రెస్ పార్టీల మధ్య తిరిగి సఖ్యత సాధించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ కృషిలో భాగంగా ఇరు పార్టీలకు చెందిన అగ్ర నాయకులు మంగళవారం నాడు తిరువనంతపురంలో సమావేశమవుతున్నారు. రానున్న లోక్‌సభ, రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ఇరు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటుకు గల అవకాశాలను వీరు పరిశీలిస్తారు.

ఈ చర్చలలో లోక్‌సభ మాజీ స్పీకర్, ఎ.ఐ.సి.సి. కార్యదర్శి శ్రీ బలరాం ఝుక్కర్ కూడా పాల్గొనగలరని భావిస్తున్నట్లు అఖిలభారత ఐ.యు.ఎం.ఎల్. ప్రధాన కార్యదర్శి శ్రీ జి. ఎం. బనత్వాలా సోమవారం ఇక్కడ విలేకరులకు చెప్పారు. ఇక ఐ.యు.ఎం.ఎల్. తరపున శ్రీ బనత్వాలాతోపాటు ఆ పార్టీ అధ్యక్షుడు శ్రీ ఇబ్రహీం సులేమాన్ సేఠ్, ఇతర రాష్ట్ర నాయకులు పాల్గొంటారు.

తమ పార్టీ తిరిగి యు.డి.ఎఫ్.లో చేరేందుకు మండల్ కమిషన్ నివేదిక అమలు, బాబ్రి మసీదు వివాదంపై గల విభేదాలు పరిష్కారం కావలసి ఉందని శ్రీ బనత్వాలా ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కాంగ్రెస్(ఐ) వైఖరి తన పార్టీకి సంతృప్తి కలిగించని పక్షంలో ఎన్నికలలో ఒంటరిగానే పోటీచేసేందుకైనా సిద్ధంగా ఉన్నామని ఆయన చెప్పారు.

మండల్ నివేదికను అమలుపరచగలమని దేవనల్ ఫ్రంట్ ఇచ్చిన హామీ తమకు సంతృప్తికరంగా లేదని ఆయన పేర్కొన్నారు. మండల్ కమిషన్ నివేదికను, మైనారిటీలకు డాక్టర్ గోపాల్ సింగ్ కమిటీ ఇచ్చిన నివేదికను కలిపి అమలు చేయడం ద్వారా మాత్రమే ముస్లింలకు రిజర్వేషన్‌ల వల్ల ప్రయోజనం కలుగుతుందని ఆయన అన్నారు.

యు.డి.ఎఫ్.తో సంబంధాలు తెగతెంపులు చేసుకున్నప్పటికీ ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ అధికార వామపక్ష ప్రజాస్వామ్య సంఘటనతో రానున్న లోక్‌సభ, శాసనసభ ఎన్నికలలో పొత్తు పెట్టుకోవడం గానీ, ఒక అవగాహనకు రావడానికి గాని, అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఆపార్టీ వర్గాలు పేర్కొన్నాయి. లీగ్‌పై సి.పి.ఎం.కు చెందిన కొందరు నాయకులు చేసిన రెచ్చగొట్టే ప్రకటనలు ఇందుకు అవకాశాలను దెబ్బతీశాయని ఆ వర్గాలు తెలిపాయి.

బి.జె.పి. కన్వీనర్‌లు నియామకం

అనంతపురం, ఏప్రిల్ 3: హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గంలో వివిధ మండలాలకు కన్వీనర్లను నియమించినట్లు నియోజకవర్గం బి.జె.పి. ఇన్‌చార్జి శ్రీ ఎ.రామచంద్రయ్య తెలియచేశారు. కన్వీనర్లు తమ మండలాలలో సభ్యత్వాలను నమోదుచేయడంతోబాటు ఎన్నికల కార్యక్రమాలను నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

కేశవరంవద్ద వంతెన

గణపవరం, ఏప్రిల్ 3: [నవవార్త] : గణపవరం మండలంలోని కేశవరం వద్ద యనమదుర్రు డ్రెయిన్‌పై గల లోబ్రిడ్జి స్థానే కొత్తబ్రిడ్జిని 65 లక్షల 70 వేలతో నిర్మించవలానికి ప్రభుత్వం ఆమోదించటమైనదని అత్తిలి శాసనసభ్యులు టి. డి. పి. లెజిస్లేచర్ పార్టి చీఫ్‌విప్ దండుశివరామరాజు గణపవరంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆర్. పి. బి.కి 1990-91, 91-92 కేటాయించిన నిధులనుండి పై వంతెన నిర్మాణం పూర్తి చేస్తారు. ఆ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు యివ్వటం జరిగిందని ఆయన తెలిపారు.

ఈ వంతెన నిర్మాణం వలన గత శతాబ్దకాలంగా యనమదుర్రు కాల్వకు వరద వచ్చినప్పుడు లోబ్రిడ్జి మునిగిపోయి, కేశవరం, జల్లికాకినాడ అప్పనేట ప్రజలు, విద్యార్థులు యిబ్బంది పడేవారని కేశవరం హైస్కూల్ కూడా మునిగిపోయేదని ఎంతోకాలంగా ఆ గ్రామస్తుల చిరకాలవాంఛ యిప్పుడు నెరవేరుతోందని ఆయన తెలిపారు. ఎన్.ఎ. రోడ్‌నుండి తాళ్ళపాలెం వరకు ఈ వంతెనకు సంబంధించిన రోడ్ యిప్పటికే 15 లక్షలతో మంజూరు అయి పనిజరుగుతోందని ఆయన అన్నారు.

అదేవిధంగా గణపవరంలో చిరకాలంగా ప్రజలు కోరుకొంటున్న బస్ స్టాండ్ నిర్మాణానికి మొదటి దశగా 12 లక్షలు ఆర్. టి. సి. మంజూరు చేసిందని త్వరలో నిర్మాణము మొదలవుతుందని ఆయన తెలిపారు.

పై రెండు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రిగారు త్వరలో శంఖుస్థానలు చేయటానికి అంగీకరించారని ఆయన తెలిపారు.

తాను కోరిన వెంటనే పై రెండు పనులను అంగీకరించి నిధుల మంజూరు చేయించినందుకు అత్తిలి నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రికి శ్రీ శివరామరాజు కృతజ్ఞతలు తెలిపారు

ఉత్తరప్రదేశ్‌లో ఇక నెత్తురు స్నానాలు?

లక్నో, ఏప్రిల్ 3: లోక్‌సభకు మధ్యంతర ఎన్నికల్లో రంపాలి ఉత్తర ప్రదేశ్ దినదినం ఎరుగని సంఘర్షణలకు హింసాకాండకు ఆలవాలం కాబోతున్నదని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల గూఢచారి వర్గాలు నివేదికలు పంపినట్లు తెలుస్తున్నది.

అసాధారణమయిన ఈ పరిస్థితిని నివారించడం ఎలాగో తెలియక రాష్ట్రంలోని పోలీసు అధికారులు కిందటి బ్యాచ్ మీదటి బ్యాచ్‌లవుతున్నారని ఉన్నత పోలీస్ వర్గాలు తెలియజేస్తున్నాయి

రాష్ట్రంలోని 85 లోక్‌సభా నియోజకవర్గాలను తీవ్ర ఉద్రిక్తత కేంద్రాలుగా వీరు గుర్తించారు. అంటే, మత సంఘర్షణలు, మతకలహాలు, ఎన్నికల ఉద్భృతిలో రాజకీయ ఉద్రిక్తతలు చెలరేగడం, పోలింగ్ బూత్‌ల స్వాధీనం వంటివి ఈ నియోజకవర్గాలలో విచ్చలవిడిగా సాగే ప్రమాదం వున్నదని వీరు పేర్కొన్నారు.

మండల్-మందిర సమస్యలు ప్రధానంగా ముందుకు రావడం, ఎన్నికల అనంతరం ఏ పార్టీకీ స్థిరమయిన మెజారిటీ వచ్చే అవకాశం లేకపోవడం, గెలిచిన పార్టీలలో- ఇతర అంశాలు కలిసి వస్తే మైనారిటీ సంఖ్యగల పార్టీ అయినా ప్రభుత్వం ఏర్పాటుచేసే సంప్రదాయం ఏర్పడి ఉండడం- ఇవన్నీ కారణాలుగా ఇక్కడ ప్రతి ఒక్క సీటునూ ఏదో విధాన గెలుచుకునే తీరాలని అన్ని ప్రధాన పార్టీలూ కృతనిశ్చయమయి తెగింపుతో ఎన్నికల పోరాటం జరపడానికి సిద్ధపడుతున్నాయి. ఎన్నికల అనంతరం ప్రధాన మంత్రులుగా ఆయా పార్టీలు ప్రతిష్టాత్మకంగా చెప్పుకునే నలుగురు నాయకులు- రాజీవ్‌గాంధీ, వి.పి.సింగ్, చంద్రశేఖర్, అటల్ బిహారీ వాజపాయి- వీరంతా ఈ రాష్ట్రానికే చెంది ఉండడం కూడా ఈ ఎన్నికల భారతానికి ఉత్తరప్రదేశ్‌ను మరుక్షేత్రంగా మార్చనున్నాయి

ఉత్తరప్రదేశ్ విస్తీర్ణంతో పోల్చితే ఇక్కడ తగినంత పోలీస్ బలగం లేకపోవడం అధికారులకు ఆందోళన కలిగిస్తున్నది. రాష్ట్రంలోగల 84,939 లోక్‌సభా పోలింగ్ బూత్‌లలోనూ ఒక్కో బూత్ వద్ద నియోగించడానికి ఉద్దేశించిన పోలీసులు మాత్రమే ఉన్నారు అలాటప్పుడు, అరికేలిన సాయుధ నేరస్థ మూకలతో దాడులు జరిపే ఆయా అభ్యర్థులు, పార్టీలను అదుపు చేయడం ఎలా అన్న ప్రశ్న వీరికి భయం గొల్పుతున్నది.

కిందటి ఎన్నికలలో కేంద్రం ఈ రాష్ట్రానికి 160 కంపెనీల పారా మిలిటరీ సైనికులను పంపింది ఈసారి కనీసం 200 కంపెనీల సైనికులు కావాలని రాష్ట్రం కేంద్రాన్ని కోరింది. అయితే ఆ కోరిక నెరవేరుతుందన్న నమ్మకం ఎవరికీ లేదు

రాజకీయ, అధికార క్షోభ్యం మరొక సమస్య. ఇది మామూలుగా ఉండేదే అయినప్పటికీ ఈసారి ఈ క్షోభ్యానికి అన్ని పక్షాలు తెగబడి ప్రయత్నిస్తాయి. ఎందుకంటే నాలుగు ప్రధాన పక్షాలు ఈసారి కేంద్రంలో అధికారం కోసం పోరాడుతున్నవే

ఉదాహరణకు మార్చినెల చివరి రెండు రోజులలోను రాష్ట్రంలోని 50 మంది ఐ.పి. ఎస్. ఆఫీసర్లు బదిలీలకు గురి అయ్యారు. ఇందులో ఒక్క ఆఫీసరు బదిలీ విషయం కూడా సీనియర్ ఆఫీసర్స్‌తో సంప్రదించి జరుపలేదు. అన్నీ మూకుమ్మడిగా ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్ ఆయన హంగుదారుల నిర్ణయం మేరకే జరిగిపోయాయి. అంటే... రెండు రోజుల పాటు గంటకు ఒక ఐ.పి ఎస్. అధికారి కేవలం ముఖ్యమంత్రి, ఆయన అనుచరగణం అవసరాలకోసం బదిలీపాలయిపోయారు.

నంఘ వ్యతిరేకశక్తులనుంచి స్వాధీనం చేసుకున్న మారణాయుధాలతో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ యం.వి. భాస్కరరావు.

"నక్సలైట్ల ఉద్యమం కేవలం రాజకీయపరమైనది"

విశాఖపట్నం, ఏప్రిల్ 3 [నవవార్త] : "గిరిజన ప్రాంతాలలో గిరిజన సంక్షేమ పథకాలు పెంచడం వలన నక్సలైట్ ఉద్యమం తగ్గడానికి అవకాశం వుందా?" అనే ప్రశ్నకి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సమాధానం ఇస్తూ, "నక్సలైట్ల ఉద్యమం కేవలం రాజకీయపరమైనవి. గిరిజన ప్రాంతాలలో సంక్షేమ కార్యక్రమాలు పెంచినంత మాత్రాన నక్సలైట్ల ఉద్యమాలు తగ్గుతాయి అనుకోను" అని అన్నారు.

డి.జి.పి. వివరణ

విశాఖపట్నంలో పత్రికా విలేఖర్ల సమావేశంలో శ్రీ ప్రభాకరరావు ప్రసంగిస్తూ- "గిరిజన ప్రాంతాలలో సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం ద్వారానూ, శాంతిభద్రతల కార్యక్రమం పోలీస్‌వారి ద్వారానూ, ద్విముఖంగా సాగాలి" అని కూడా ఆయన అన్నారు

"నక్సలైట్లకి చాలా ఆధునికమైన ఆయుధాలు లభ్యం అవుతున్నాయి. అవి అందకుండా వుండేచర్య లేమయినా పోలీస్‌వారు చేస్తున్నారా?" అని ప్రశ్నించగా- "పోలీస్ వారు ఈ విషయంలో జాగ్రత్తపడుతూనే వుంటారు. అయినా మన దేశంలో జనానికి స్వేచ్ఛ ఎక్కువగా వుంటుంది. కొన్ని దేశాలలో వలె ప్రజలందరికీ గుర్తింపు కార్డులు వుండవు. కనుక అనుమానితుల్ని అరికట్టడంలో పోలీస్‌వారి పని కొంత కష్టసాధ్యం అవుతూ వుంటుంది." అని శ్రీ ప్రభాకరరావు అన్నారు. రాష్ట్రంలో పోలీస్‌శాఖని పటిష్టం చేయడానికి, వాహనాలు కొనడానికి రు 5 కోట్ల 50 లక్షల గ్రాంటు మంజూరయిందని ఆయన తెలియచేశారు

రానున్న ఎన్నికలకు పోలీస్ బందోబస్తు గురించి ప్రశ్నించగా, "క్రిందటి ఎన్నికల కన్నా రానున్న ఎన్నికలలో వర్గ కలహాలు (కమ్యూనల్) ఎక్కువగా వుండవచ్చని ఆయన అంచనా వేశారు. ఇతర విషయాలలో లోగడ ఎన్నికలకన్నా వచ్చే ఎన్నికలలో కొట్లాటలు తక్కువగా వుండవచ్చని" శ్రీ ప్రభాకరరావు అన్నారు పత్రికా విలేఖర్ల సమావేశానికి పోర్టు ట్రస్టు చైర్మన్ శ్రీ పి.వి.ఆర్.కె. ప్రసాద్ కూడా హాజరయ్యారు.

నీటిపారుదలపనితీరులో అవకతవకలు

టెక్కలి, ఏప్రిల్ 3 [నవవార్త] శ్రీకాకుళం జిల్లాలో మేజరు, మైనర్ యిరిగేషన్ నీటిపారుదల పనితీరులో అవకతవకలు, అవినీతి తాండవించుచున్నదని మాజీ కాంగ్రెస్ శాసనసభ్యుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాన్, నాన్‌ప్లానుల క్రింద శ్రీకాకుళం జిల్లాలో చెరువులు, వాగులు మరమ్మత్తులకు అధిక నిదులు మంజూరు లగుచున్నా ఉపయోగపడకపోవడం శోచనీయమని ఆయన అన్నారు యీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రికి యిటీవల పర్యటనలో ఒక విజ్ఞాపన పత్రం స్వయంగా అందజేశారు. టెక్కలి డివిజన్‌లోని చెరువులు, అంచనాల్ని లెవల్సు తీయకనే స్థానికపరం కాకుండా అధికారులు యిష్టానుసారం యింటి వద్ద కూర్చొని ఒక్కొక్క చెరువుకు రెండు లేక మూడు అంచనాలు తయారుచేసి దొంగ కథనాలతో కుమ్మక్కయి మొత్తం నిధులు దుర్వినియోగం అగుచున్నవని ఆయన పేర్కొన్నారు. దేశం పరిపాలన సూత్రీకరణ కొనసాగుచున్న ఈ అవినీతి ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో కూడా ఎక్కువగా వడం శోచనీయమని ఆయన అన్నారు. అవినీతికి పాల్పడుచున్న జిల్లా యంత్రాంగంపై దర్యాప్తు జరిపితే ఆధారాలతో సహా బుజువు చేయగలనని ఆయన ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంకు స్వచ్ఛంద సంస్థల ద్వారా లక్షలాది రూపాయల నిధులు విడుదల చేసిననూ మంచినీటి సమస్య తీరలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అవినీతికి పాల్పడుచున్న యంత్రాంగంపై దర్యాప్తు జరిపించాలని ఆయన కోరారు.

బదిలీల భాగోతం!

టెక్కలి, ఏప్రిల్ 3: ప్రభుత్వ యంత్రాంగం కొన్ని పనులు చేయుటలో ప్రజల దృష్టిలో చులకనభావం కలుగకమానదు. ఆ పనులు చేయుటలో గ్రుడ్డిగా చేయుచున్నారని పలు విమర్శలకు గురికాబడుతుంటారు. ఇటీవల నర్సన్నపేట ఎక్సైంజి ఆటో ఎక్సైంజిగా మారడంతో జిల్లాలో 34 మంది ఆపరేటర్లను మూకుమ్మడిగా బదిలీ చేయవలసి వచ్చింది. టెక్కలి డివిజనులో అవసరానికి మించిన సిబ్బంది ఉన్నారన్న ఉద్దేశంతో పలువురు ఆపరేటర్లను యితర డివిజన్లకు బదిలీ చేశారు. అవి ఒక పద్ధతి తిలేకుండా బదిలీలు జరగడమే కాకుండా అనేక పొరపాట్లకు తావు చేసుకొన్నారని మూడేళ్ళ క్రితం మరణించిన ఆర్.టి.ఆర్.కె. ఆచార్యుల్ని పలాసా నుండి హోడవరానికి బదిలీ చేస్తే ఒలికిన ఉత్తరువులు పేసారు. దీనివల్ల ప్రజలకు అధికార్ల అలసత్వం బాగా బోధపడింది.

అక్రమాలు సాగిస్తే ఏరాష్ట్రంలో అయినా ఎన్నికలు రద్దు

కలకత్తా, ఏప్రిల్ 3 : దేశంలో ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా జరగటం రూడి చేయటానికి తాము అత్యంత నిష్పాక్షికంగా పటిష్టంగా కర్కశంగా కూడా అన్ని సాధనాలూ, మార్గాలలో సాయశక్తులూ ప్రయత్నిస్తామని, ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ టి.ఎన్.శేషన్ మంగళవారం స్పష్టీకరించారు.

ఆయన క్రిక్కిరిసిన విలేఖర్ల గోష్ఠిలో మాట్లాడారు ఏ నియోజకవర్గంలో నయినా సరే నిష్పాక్షికంగా న్యాయంగా ఎన్నిక జరిపించటానికి సాధ్యంకాని పరిస్థితికి దారితీసే కారణాలు వున్నట్లుగా ఎన్నికలు కమిషన్ గ్రహించే పక్షంలో పటిష్టసమ్మతంగా వుంటే ఉచితమైన చర్య దానికి తగినట్లుగా తీసుకొనుట జరుగగలదని శ్రీ శేషన్ వివరించారు. అవసరం అయితే, ఏ రాష్ట్రంలోనయినా మొత్తం ఆ రాష్ట్రం అంతటా, మొత్తం ఎన్నికలను రద్దు చేసుపారేస్తామని కూడా శ్రీ శేషన్ హెచ్చరికగా అన్నారు.

"దేన్నీ స్పష్టంగా ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు వుంటే సాగనీయము అన్ని నియోజక వర్గాలూ సున్నితమైనవిగానే పరిగణిస్తాము, తద నుగుణంగా రాష్ట్ర ప్రభుత్వాలను అని తీసుకొనతగిన సముచిత చర్యలన్నీ తీసుకోవలసిందిగా వాటన్నిటికీ విజ్ఞప్తి చేయటం జరిగిం"దని, శ్రీ శేషన్ చెప్పడించారు శ్రీ శేషన్, వ. బెంగాల్ రాష్ట్రంలో ఒక్కరోజు పర్యటనకు వచ్చి, ఉన్న తరుణంలో రాజ్‌భవన్‌లో ఈ విలేకరుల గోష్ఠి జరిగింది.

ఒక ప్రశ్నకు ఆయన జవాబు చెబుతూ గత లోక్‌సభ ఎన్నికలలో ఒకే రోజులో పోలింగ్ కార్యక్రమం పూర్తి అయిన రాష్ట్రాలకు మళ్లీ ఇప్పుడు అదే రకమైన ఏర్పాటు చేయబడుతుంది అని ఆయన విశదపరిచారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఓటర్లను ఆకట్టుకోడానికిగాను, ఓట్లకోసం విజ్ఞప్తి చేయడంలో మత భావాలను ఉపయోగించబూనిన పక్షంలో భారత శిక్షాస్మృతి క్రింద క్రిమినల్ చర్యలు తీసుకోటం జరుగుతుందని, శ్రీ శేషన్ హెచ్చరించారు.

ఏ పార్టీ అయినా ఎన్నికల ప్రచారంలో శిక్షాస్మృతిని ఉల్లంఘిస్తే ఎన్నికల కమీషన్ ఏం చర్య తీసుకుంటుందని ప్రశ్నించగా శ్రీ శేషన్, "ఆ వ్యవహారంపై తప్పకుండా కోర్టుకు వెళ్లటం జరుగుతుంది" అని అన్నారు

సవరించబడిన ఎన్నికల కమిషన్ నిబంధనలు లోగడ వర్తింపచేయబడనివి, ఈసారి అవసరమైతే వర్తింపజేయటం జరుగుతుందని కూడా ఆయన వివరించారు.

ఎన్నికలు జరగబోతున్న సందర్భంగా దేశములోను విస్తృత ప్రాంతాలలో పర్యటిస్తూవున్న శ్రీ శేషన్ ప్రతిచోటా పరిస్థితి "చాలా సంతృప్తికరంగా" ఉంది అని తెలిపారు. ఈ సార్వత్రిక ఎన్నిక ప్రశాంతంగా సాగిపోతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు

ప బెంగాల్‌లో అధికార వామపక్ష ఫ్రంట్, ఎన్నికలలో "శాస్త్రీయమైన రీతిలో రిగ్గింగ్" సాగిస్తున్నట్లు పదే పదే డబ్ల్యు.బి.సి.సి.సి.(ఐ) చేసే ఆరోపణలు ప్రస్తావించి రిగ్గింగ్ అనేది ప.బెంగాల్‌కు పరిమితం అయింది కాదని అయిన ఈ విషయంలో తగు చర్యలు మేము తీసుకుంటున్నాం అని తెలియజేశారు

ఎన్నికల ముందు ఆఫీసర్ల బదిలీల గురించి తమకు అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందాయని వివరమైన నివేదికలకోసం ఆ రాష్ట్రాలకు తాము రాశామని ఆరోపణలు సరైన ఆధారముతో కూడినవి స్వచ్ఛమైనవని తెలిసిన సందర్భాలలో తగిన చర్య తీసుకోబడుతుందని ఆయన హెచ్చరించారు. అధికారులు వారి పరిధులు, పరిమితులలో అతిక్రమిస్తే వారిపై న్యాయపట్టర్యాచర్య ప్రారంభించగలమని దేశం అంతటికీ తెలియచేస్తున్నామని శ్రీ శేషన్ స్పష్టీకరించారు.

శేషన్ తీవ్ర హెచ్చరిక

క్రొత్త లూబ్రికేటెడ్ నిరోధ్
నమ్మదగిన మిత్రుడు
NIRODH
davp 90/638

దినఫలం

గురువారం
4-4-1991
గంటల పంచాంగము

శ్రీ ప్రజాపతినామ సం. చైత్ర మాసం, బ. పంచమి : గురువారం

1991వ సంవత్సరము, ఏప్రిల్ 4, గురువారం, గురు: బ పంచమి సా. 5-54, అనూరాధ : ప 10-13, వర్జ్యం : సా. 4-30 మొదలు 6-18 వరకు

1991వ సంవత్సరము, ఏప్రిల్ 5, శుక్రవారం, శుక్ర: బ. షష్ఠి: రా 8-23, జ్యేష్ఠ : వ. 1-07, వర్జ్యం : రా. 10-9 మొదలు 11-57 వరకు

మేషం : మీరు పుస్తక చిత్రేతల్లో మేలే. వ్యాపారం సాగించండి. ప్రభుత్వోద్యోగులకు కొంత అనుకూలతయున్నది. సంపిణీదారులకు మేలు.

వృషభం : ప్రయాణం చెప్పవచ్చు అది లాభప్రదమని కూడా గ్రహించగలరు. వృత్తియందు ప్రకాశమున్నది. ధనలోపం రాదు. విద్యార్థులకు మేలు.

మిధునం : చాలాకాలంగా యిల్లు వదలిన మిత్రులు హటాత్తుగా రానున్నారు. శుభదాయక దినంగాన, అన్ని విధాలా మేలున్నది. కుటుంబానందమున్నది. కళారంగాన అనుకూలత.

కర్కాటకం: ఉద్యోగరీత్యా చేసిన యత్నం అనుకూలం. ప్రభుత్వపరంగా చేరవలసిన పైకం అందుతుంది. ఇష్టబంధువులతో గోష్ఠి. మీమాటకు విలువ ఉన్నది. కార్యసిద్ధి. సభామర్యాదయున్నది. రాజకీయవాదులకు మేలే.

కన్య : కుటుంబంలో ఆరోగ్య యిబ్బందులుంటే శ్రద్ధ తీసికోండి. కాలయాపన చేయకండి. ఉద్యోగ వృత్తులు సుకరంగా జరుగుతాయి.

తుల : ఇబ్బందులు వచ్చాయని బెంగపడకండి. అందుమూలాన ప్రయోజనం నున్న. కృషిలోపం చేయకండి వృత్తి గూండు పెంపుచేకూరుతుంది.

వృశ్చికం : సభా గౌరవమున్నది. ఏదిమందిలో ప్రతిష్ఠ రానున్నది. మాటకు గౌరవం. అప్పులుంటే వసూలు యిత్యాది మేళ్లున్నవి నూతన వృత్తి చేపట్టుట కొందర విషయంలో చెప్పవచ్చు.

ధనుస్సు : రాజకీయంగా మేలున్నది. ప్రయత్నలోపం చేయకండి. ఆదాయవృద్ధి యున్నది. కళాసాహితీరంగాన ప్రసిద్ధి గలవారికి మేలు.

మకరం : శుభదాయకం వృత్తియందు పెంపు. చెప్పదగిన సమర్థం. రాజకీయంగా మేలున్నది. పుంజుకొంటారు.

కుంభం : సభా మర్యాదయున్నది. మీ ఆలోచన ప్రకారం కార్యానుకూలతయున్నది. రాజకీయవాగులకు మేలున్నది.

మీనం : కార్యరంగాన మిశ్రమకు తగిన పారితోషికం లభ్యం కాగలదు. రచయితలకు అనుకూలం. చలనచిత్రరంగాన ప్రసిద్ధి. గ్రహించండి.

ఒకే పరీక్ష రెండు మార్లు
'గ్రూపు'లుగా చీలిన అభ్యర్థులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 3: గొంగట్లో భోంచేస్తూ వెంట్రుకలేరుకోవడమేమిటని ఎవరైనా విజ్ఞులు అక్షేపిస్తే సమాధానం చెప్పలేనాని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 పోకడలు ఎరుగుతున్న అభ్యర్థులపాలిట ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయి. పదరు కమిషన్ పెద్దల ఏదూషక నిరంకుశ నిర్ణయాలు అభ్యర్థ అభాగ్యులకు దుస్సహంగా-దుర్భరంగా తయారయ్యాయి.

ఏంజరిగింది?!

ఏళ్లకమున్నారో ఏమోగాని ఎ.పి.పి.యస్.సి వారు చాలాకాలం తరువాత ఎరుద్యోగులమీద దయదలిచి 1990 జూలై నెలలో గ్రూప్-1 పోస్టుల (అడ్మిన్, డీసీపీ, సీటీవో, అర్టీవో ఎక్సైజ్) రిక్రూట్ మెంటుకై నోటిఫికేషన్ జారీచేశారు. అయితే ఈ ప్రకటనలో అభ్యర్థుల వయోపరిమితిని 34 సంవత్సరాల నుంచి తగ్గించివేసి 32గా నిర్ణయించారు. ఈ తగ్గింపుకు కారణమేమిటో అంతుపట్టదు. రెండేళ్ళుగా గ్రూప్ 1 నోటిఫికేషన్ కోసం ఎదురు చెన్నులు చూస్తున్న అభ్యర్థులు మారిపోయిన ఈ వయోపరిమితిని చూసి దిగ్భ్రాంతులయ్యారు. వయసు మించిపోయిన అభ్యర్థులు పీయస్సీవారి ఈ చర్యతో నిరాశాపాతులయ్యారు. వయోపరిమితిని గతంలో ఉండిన రీతినానే 34 సంవత్సరాలునానే ఉంచాలని అభ్యర్థులు పీయస్సీ అధికారులకు మనవిజర్లు సమర్పించుకున్నారు. ప్రయోజనం శూన్యం! గత్యంతరం లేక పీయస్సీ చర్యతో అవకాశాలు కోల్పోయిన అభ్యర్థుల్లో కొందరు తమకు న్యాయం చేయమని కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ వ్యవహారమంతా ఒకవైపు జరుగుతూండగానే మరోపక్క జనవరి 27వ తేదీన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకూడా జరిగిపోయింది. పరీక్షైతే జరిగిందికానీ మరో విపత్తువచ్చిపడింది.

--వయోపరిమితిని 34 సంవత్సరాలుగా నిర్ణయించాలంటూ కోర్టుతెల్పిన అభ్యర్థుల పక్షాన ట్రిబ్యునల్ తీర్పునిస్తూ వారందరికీ అవకాశాలు కల్పించాలని 'పీయస్సీని' ఆదేశించింది. ప్రభుత్వమూ దిగివచ్చి 34 సంవత్సరాలున్న అభ్యర్థులకుకూడా పరీక్ష నిర్వహిస్తామని హామీ యిచ్చింది. ఇంతేం కథమళ్ళీ మొదటికొచ్చింది.!

రెడ్డొచ్చె.....

అనవసరంగా అర్థరహితంగా అనాలోచితంగా మొదట వుండిన వయోపరిమితిని తగ్గిస్తూ కందిరీగ తుట్టెను కదిలించినందుకు పీయస్సీ పరితాపం అనుభవించాల్సివచ్చింది. ఇప్పుడు తిరిగి 32 నుంచి 34 సంవత్సరాల వరుసగల అభ్యర్థులందరికీ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించి-ఫి. పిరికేత పి.ఎస్.సి. పెద్దలు ఈ బాధితవారందరికీ ఏప్రిల్ 14వ తేదీన పరీక్ష నిర్వహించాలని నిర్ణయించారు.

'ధర్మసందేహాలు లేదా షరా మామూలే'

32 నుంచి 34 సంవత్సరాల మధ్యనున్న వారందరికీ పరీక్ష నిర్వహించడంతో సమస్య తీరిపోదు. గతంలో పరీక్ష వ్రాసినవారికే ఇప్పుడు వ్రాస్తున్నవారికీ మధ్య సమన్యాయం ఎలా సాధిస్తారు!? మార్కుల శాతానికి సంబంధించి యే ప్రాతిపదికను అనుసరిస్తారు!? ఒక వేళ ఇప్పుడిచ్చే పరీక్షామాత్రం సులభంగా ఉంటే అదిగతంలో పరీక్షరాసిన అభ్యర్థులకు అన్యాయం చేసినట్లుకాదా!? లేదా ఇప్పుడిచ్చే పేపరే క్లిష్టంగా వుంటే అదీ అవకాశాలను దెబ్బతీయదా!?

ఇత్యాది ప్రశ్నలేన్నో చెడ్డపుట్టలు మళ్లీ ఉరివేస్తాయి. నిజానికి పీటితెవరూ సంతృప్తికరమైన సమాధానాలు చెప్పలేరు! ఎ.పి.పి.యస్.సి. పెద్దల తప్పులకు అభ్యర్థులు ఎందుకు బలికావలసివచ్చిందో!?

అయోమయం గందరగోళం

ఈ మధ్య పీయస్సీ వారు నిర్వహించే అన్ని పరీక్షల్లోనూ పెద్దమొత్తున కాపీయింగ్ జరుగుతున్నట్లు విమర్శలు వచ్చాయి. పరీక్షల నిర్వహణ-పరీక్షా కేంద్రాల ఏర్పాట్లు లోపభూయిష్టంగా వుండడంతో సందట్లో సడేమియాగాళ్ళు చెలరేగి ఎక్కువైంది. ఇప్పుడు గ్రూప్ 1 పరీక్ష విషయంలో కూడా ఇదే జరిగింది.

మహబూబ్‌నగర్, తిరుపతి సెంటర్లలో పెద్ద మొత్తున మాస్ కాపీయింగ్ జరిగినట్లు విమర్శలు వస్తున్నాయి. అనేక మంది అభ్యర్థులు దీన్ని ధృవీకరించారు. 150 మార్కులకు 150 మార్కులు వస్తాయని కాలర్లు ఎగరేస్తూ కొందరు అభ్యర్థులు తమ మనత చాటుకుంటున్నారుకూడా! ఈ పరిస్థితుల్లో మెరిట్‌ను నిర్ణయించడమెట్లాగ అనేది పెద్ద సమస్య!

ఇదిలా వుండగా పదరు పీయస్సీవారు ప్రిలిమ్స్‌తై ఇచ్చిన ప్రశ్నాపత్రంలో కూడా పొరపాట్లు దొర్లాయని కొన్ని ప్రశ్నల విషయంలో తెలుగువర్షన్‌కూ ఇంగ్లీష్ వర్షన్‌కూ పొంతనలేకుండా వున్నదని అభ్యర్థులు వాపోతున్నారు.

నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత మూడుసార్లు పరీక్ష తేదీని మార్చి ఎట్టకేలకు నిర్వహించిన ఉన్నత స్థాయి పరీక్ష పత్రం ఆశించిన స్థాయిలోలేకపోవడంతో అభ్యర్థులు పాతాళంలోయ్యారు. దానికి తోడు వయోపరిమితి అయోమయంకూడా చోటుచేసుకోవడంతో చాలామంది చురుకైన అభ్యర్థులు గ్రూప్ 1 ఉద్యోగాలకు నీళ్ళొదులుకున్నారుకూడా!

ఇప్పుడిక ఏప్రిల్ 14వ తేదీన 32-34 సంవత్సరాల నడుమ వున్న అభ్యర్థులకు పరీక్ష నిర్వహించి ఆ తరువాత అందరినీ పేపర్లూ మోడ్రేషన్ చేయించి అటుపిమ్మట ఆ పలితాలను